ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 301 పేజీలు: 12 వెల: 6.50



# తొలిరోజే రగడ..రగడ

'సర్'పై చర్చకు విపక్షాలు పట్టు, ఉభయ సభలు పలుమార్లు వాయిదా

గందరగోళం మధ్యే బిల్లులు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి

మణిపూర్ జిఎస్‌టి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే ఉభయ సభల్లో రభస చోటు చేసుకుంది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. లఘు చర్చకు అవకాశమిస్తామని ప్రభుత్వం హామీఇచ్చినా ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయ సభలు పలు మార్లు వాయిదా పడ్డాయి.లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలో >>2

## సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు >>2



సోమవారం దిత్వా ప్రభావంతో నెల్లూరులో నీట మునిగిన ఇళ్లు

# బలహీనపడిన 'దిత్వా'

## కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడు,పుదుచ్చేరి తీరం వెంట ఉత్తరం దిశగా కదులుగూ రెండు రోజులుగా తీరప్రాంత జిల్లాల ప్రజల్ని వణికిస్తున్న దిత్వా తుఫానున ఆదివారం సాయంత్రం తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంపై వర్షాల ప్రభావమూ తగ్గనుంది. తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురిశాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట గంటకు 45 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని,సముద్రం అలజడిగా ఉంటుందని,విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ >>2

# విజన్‌తోనే అభివృద్ధి

కోకాపేట భూముల ధరలే ఉదాహరణ

పుష్కరాలకు ముందే 'పోలవరం' పూర్తి

కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి

పెన్షన్ల కోసం 18నెలల్లో రూ.50,763 కోట్లు ఖర్చుచేశాం

తలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు అందిస్తాం

ఉంగుటూరులో 'ఎన్టీఆర్ భరోసా' లో సిఎం చంద్రబాబు



సోమవారం ఉంగుటూరులో ప్రజావేదిక సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు జిల్లా, డిసెంబరు 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన >>2

## వల్లభనేని అనుచరులు కోర్టులో లొంగుబాటు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎంఎల్ఏ వంశీతో పాటు ఆయన అనుచరులు నిందితులుగా ఉన్నారు.వారంతా విజయవాడ కోర్టులో సోమవారం లొంగిపోయారు. వారంతా కొంత కాలం నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. >>2

## జోగి బ్రదర్స్ నెల్లూరు తరలింపు

ముగిసిన కస్టడీ

**విజయవాడ, డిసెంబరు1, ప్రభాత వార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితునిగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్,అతని సోదరుడు రాము మరో పర్యాయం పోలీసు కస్టడీకి అడిగేందుకు ఎక్సైజ్ పోలీసులు కోర్టును ఆశ్రయించనున్నారు.ఇప్పటికే నాలుగురోజులు వారిని కస్టడీలోకి తీసుకుని ఎక్సైజ్ పోలీసులు విచారణ జరిపారు. నిన్నటితో ఈ విచారణ ముగిసింది.ఈ విచారణలో కీలక ఆధారాలను ముందుంచి ప్రశ్నించినా ఏమాత్రం నోరు విప్పలేదు. నోరు తెరిచినా 'మాకు తెలీదు. సంబంధం లేదు. గుర్తు లేదు'అని మొక్కుబడి సమాధానాలతోనే జోగి సోదరులు సరిపుచ్చారు. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18),అతని సోదరుడు రాము(ఏ19) కస్టడీలో విచారణకు సహకరించలేదని తెలిసింది. నాలుగు రోజుల పాటు నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు వీరిని కస్టడీకి తీసుకున్నారు. ప్రశ్నించేందుకు మొదటి రోజు 30 నిముషాలే దొరికింది. ఇంకోరోజు కస్టడీ కావాలని కోర్టులో వేసిన పిటీషన్‌కు అనుమతి లభించడంతో ఆదివారం కూడా విచారించారు. ఐదు రోజుల విచారణ అనంతరం సాయంత్రం వైద్య పరీక్షలు చేయించి ఎక్సైజ్ కోర్టులో >>2

## అనిల్ చోక్రాకు 3 రోజుల కస్టడీ

ఎపి లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో అనిల్ చోక్రాను 3 రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఏ49 నిందితుడిగా ఉండి విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా అనిల్ చోక్రా ఉన్నాడు. అతడిని పోలీసులు గత నెలల్లో ముంబాయిలో అరెస్ట్ >>2

# కలవర పెడుతున్న కొత్త జ్వరాలు!

రాష్ట్రంలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు

కీటకం కుట్టడంతో అనారోగ్యానికి గురై విజయనగరం ప్రాంతం మహిళ మృతి

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వింత జ్వరం ప్రజలను వణికిస్తుంది.కొత్త మట్టిపురుగు స్క్రబ్ టైఫస్ ద్వారా వ్యాపిస్తున్న ఈ జ్వరంతో ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న రాజేశ్వరి(36) అనే మహిళ, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, స్క్రబ్ టైఫస్ సోకిందని నిర్ధారించిన వైద్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి రాష్ట్రంలో అన్ని జిల్లాలో వ్యాపిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు చిత్తూరులో 379, కాకినాడలో 141, విశాఖపట్నంలో 123, వైఎస్సార్ కడపలో 94, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో 86, అనంతపురంలో 68, తిరుపతిలో 64, విజయనగరంలో 59, కర్నూలులో 42, అనకాపల్లిలో 41, శ్రీకాకుళంలో 34, అన్నమయ్యలో 32, గుంటూరులో 31, నంద్యాలలో 30 కేసులు నమోదైనట్లు తెలిపిన వైద్య శాఖ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్ తో ఈ వ్యాధి నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన స్క్రబ్ టైఫస్ అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫివర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్‌లో ఎండీగా పని చేస్తున్న డ్రా. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంత వరకూ కనిపించలేదని ఆయన అన్నారు .మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు.

ఎక్కువ కాలం జ్వరం ఉండటం,విపరీతమైన ఒంటి నొప్పులు, తలనొప్పి, కొన్ని సార్లు తలనొప్పి,ప్లేట్ లెట్స్ పడిపోవడం, క్రియాటిన్ పెరగడం సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిరక్ష్యం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ అయన అన్నారు.

# ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

## రాజీనామాలు ఆమోదించాలని కౌన్సిల్ చైర్మన్‌కు వినతి

**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** శాసన మండల సభ్యులుగా వైకాపాకు రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు మా రాజీనామాలు ఆమోదించాల్సిందిగా శాసనమండలి చైర్మన్ మోషన్ రాజుకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.గతంలోనే రాజీనామా చెసినప్పటికీ ఆమోదించకపోవడంతో ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టు ను ఆశ్రయించారు.ఈ విషయంపై న్యాయస్థానం ఎమ్మెల్సీల రాజీనామాలపై విచారణ చేయాల్సిందిగా న్యాయస్థానం ఉత్తరువుల్లో సూచించింది.ఈ కారణంగా కర్రి పద్మశ్రీ పోతుల సునీత,బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్రి రాజశేఖర్,జయ మంగళ వెంకటరమణ ఐదుగురు ఎమ్మెల్సీలను శాసనమండలి వద్ద రాజీనామాలు గల కారణాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.పార్టీలు మారినందున వైకాపా ఎమ్మెల్సీలుగా కొనసాగలేమని చైర్మన్‌కు వివరించారు.సభ్యుల నుంచి కారణాలు తెలుసుకోకుండా రాజీనామాలు ఆమోదించక పోవడం జరిగిందని తెలిపారు.అందువలన వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకునేందుకు పిలిపించి విచారించామని దీనిపై పరిశీలించి త్వరలో రాజీనామా విషయాలపై స్పందిస్తానని మండల చైర్మన్ వివరించారు.పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీగా కొనసాగలేమని రాజీనామాలు దయతో ఆమోదించాలని మర్రి రాజశేఖర్ చైర్మన్ కోరినట్లు విలేకరులకు తెలిపారు.సోమవారం చైర్మన్ విచారణ అనంతరం శాసనమండలి బయట లేఖలతో మాట్లాడుతూ గతంలోనే టిడిపిలో చేరినందున ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.వైకాపాలో గౌరవం లేనందునే అవమానాలు భరించలేక టిడిపిలో చేరినట్లు వివరించారు.ఆ పార్టీలో వ్యక్తిగతంగా ఒక కులాన్ని టార్గెట్‌గా చేసి అవమానిస్తున్నారని వివరించారు.పార్టీకి 10సంవత్సరాలు సేవ చేసినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని చివరి సంవత్సరం ఎమ్మెల్సీగా ఇచ్చి అవమానించారని తెలిపారు. అందువలన గౌరవం లేని పార్టీలో ఇమడలేక టిడిపిలో గౌరవంతో కొనసాగాలని పార్టీ మారినట్లు అభిప్రాయాన్ని తెలిపారు. **అధికార పార్టీలో చేరి ప్రతిపక్ష ఎమ్మెల్సీగా కొనసాగనున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ:** ఎన్నికల అనంతరం టిడిపికి ప్రజల పట్టకం కట్టడంతో ఎమ్మెల్సీగా ఉన్న నేను ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ అధికారపక్షంలో చేరినట్లు వైకాపా ఎమ్మెల్సీ తెలిపారు. >>2

# సిఐడి నివేదికే కీలకం



35మందికిపైగా విచారణ,150 పేజీలు పైగా సమాచారం సేకరణ

పరకామణి చోరీ కేసులో హైకోర్టు తీర్పు కోసం నిరీక్షణ

నిందితుడిని కాపాడిన సూత్రధారుల అరెస్ట్ తప్పదా!?

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి అధికారులు పూర్తినివేదికలను ఈరోజు (మంగళవారం) హైకోర్టుకు సమర్పించనున్నారు. ఈనేపథ్యంలో గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వరకుదాదాపు 26రోజులు వరుసగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్, ఆయన నేతృత్వంలోని అధికారుల బృందం హైకోర్టు ఆదేశాలతో సమగ్రంగా దర్యాప్తు చేసింది. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి సిడి రికార్డులు, ఎఫ్ఐఆర్‌ను, సిసిటివి ఫుటేజీలను కూడా స్వాధీనం చేసు కున్నారు. స్వయంగా సిఐడి డిజి పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా పరిశీలించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రనుండి కూడా వివరాలు రాబట్టారు. కొన్ని సిసిఫుటేజీలు >>2

# ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం



మిరపకాయలు లేకుండానే కారం తయారు చేస్తున్న కేటుగాళ్లు?

ప్రజల ఆరోగ్యంతో మిల్లర్ల యజమానులు, ఏజెంట్ల చెలగాటం

రూ.కోట్లకు పడగలెత్తిన బడాబాబులు

మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం

**గుంటూరు మిర్చి యార్డు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డును అడ్డాగా చేసుకొని చుట్టుపక్కల కొంతమంది మిల్లుల యజమానులు, ఏజెంట్లు కేంద్రాలను ఏర్పాటు చేసి కల్తీ కారంను అడ్డగోలుగా సరఫరా చేస్తున్నారు... గుంటూరు మిర్చి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇంత పెద్దస్థాయిలో గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డు చుట్టుపక్కల కొన్ని మిల్లులను ఏర్పాటు చేసి నాణ్యమైన కారం అంటూ ప్రజలు గుర్తించలేని విధంగా కొంతమంది కారం విక్రయ ఏజెంట్లు మిల్లుల యజమానులు కలిసి కల్తీ కారాన్ని తయారుచేసి వారి కళ్ళల్లో కొడుతున్నారు. వాస్తవానికి మంచి నాణ్యమైన మిరపకాయలను కొనుగోలు చేసి కారం తయారు చేసుకునేందుకు ప్రతి ఇంట్లో గృహిణిలు ఇష్టపడతారు. అయితే గుంటూరు కేంద్రంగా ఇక్కడ తయారుచేస్తున్న కల్తీ కారంలో అసలు మిరపకాయలే లేకుండా తయారు చేస్తున్నారంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యానికి గురికాక తప్పని పరిస్థితి దాపురించింది. మిరపకాయల నుంచి తీసి పడేసిన కేవలం తొడిమెలతో కారం తయారు చేయడం ఒక పదధ్ధతైతే, గర్భాలు పోయిన కాయలను, ఫంగస్ వచ్చి చెడిపోయిన కాయలతో పూర్తిగా పాడైపోయిన తాలుకాయలు సేకరించి కల్తీ కారం తయారు చేసి మార్కెటింగ్ చేయటంలో సిద్ధహస్తులుగా మారారు. ఇలా తయారుచేసిన పొడిలో పామాయిల్‌ని మిక్స్ చేసి, రంగులు కలిపి నాణ్యమైన కారంగా తక్కువ ధరకే అమ్ముతున్నాం అంటూ మార్కెటింగ్ వ్యాపారం చేసే కల్తీ కేటుగాళ్లు కోట్ల సంపాదనకు పడగలెత్తారు. ఇటువంటి కారాన్ని ఏపీలోని అన్ని జిల్లాలతో పాటు ఇతరరాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తున్నారంటే ఈ కల్తీకారం వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో జరుగుతుందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది కల్తీ కారం అని తెలియక తినటం వల్ల అనేకమంది పెద్దల నుంచి చిన్నపిల్లల వరకు అనారోగ్యాలకు గురవుతున్నారు. దీనివల్ల అనారోగ్యాలకు గురై ఆసుపత్రిచుట్టూ తిరుగుతూ >>2

2-12pg2exHNWMJQE 2_2-12pg2exHNWMJQE.qxd 02/Dec/25 12:19 AM Page 1



# విజన్‌తోనే అభివృద్ధి

>> వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందు కుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533మందికి రూ.3కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన



సోమవారం గోపీనాథపట్నంలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి కుటుంబంతో సిఎం చంద్రబాబు

చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగి స్తోంది. దీపం2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం.

పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం

>> తమ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అసలు ఎందువల్ల ఇటువంటి కొత్త రోగాలు వస్తున్నాయి అని గుర్తించలేని స్థితిలో వైద్య అధికారులు అప్పటికప్పుడు వాళ్లకు తోచిన వైద్యం అందించటం జరుగుతుంది. ప్రజలు ప్రాణభయంతో వైద్యులు అడిగినంత కట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. చివరకు ఇటువంటి కల్తీల వల్ల అనారోగ్యాలకుగురవుతున్నామని అనేకమంది గుర్తించలేకపోవడం హాస్యాస్పదం. ఈ కల్తీ కారం గుట్టు గమనించి అనేకమంది నివ్వెర పోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు కేంద్రంగా జరుగుతున్న ఈ కల్తీ కారం దందా, యదేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ అధికార యంత్రాంగం మొ ద్దు నిద్ర వీడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ స్థాయిలో రంగులు కలిపిన కల్తీ కారం వ్యాపారం జరుగుతున్న ఎటువంటి దాడులు జరగకపోవడమే ఇందుకు నిదర్శనం అనే అనుమానాలు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ నాయకుల పలుకుబడి కలిగిన వ్యక్తులు కావడం వల్లే అధికారులకు తెలిసి కూడా ఇదంతా జరుగుతుందా అని కూడా అనేకమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జేబులు నింపటం వల్లే రంగు కలిపిన కల్తీ కారం తయారుచేసే ఏజెంట్లు, మిల్లుల యజమానుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని స్థానికంగా గుంటూరు మిర్చి యార్డులో, ఆ చుట్టు పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది వ్యాపారులు ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. ఇక్కడ ఇంత ఘోరం జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ ఆఫీసర్లు, విజిలెన్స్ విభాగం అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

>> లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది. ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

# బలహీనపడిన 'దిత్వా'

>> నుంచి అతి భారీ వర్షాలు అంబేద్కర్ కోనసీమ,పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు, బాపట్ల,పల్నాడు,ప్రకాశం,వైఎస్సార్ కడప,అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ,తూర్పుగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.దిత్వా తుఫాను దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతు న్నారు. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ నేలపాలవు తుందనే భయం వారిని వెంటాడుతోంది. దాంతో వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాకపోయినా ముందస్తుగానే కోసేస్తున్నారు. ఒక్కసారిగా అన్నదాతలు పంట కోత పనులు చేపట్టడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. గతంలో యంత్రంతో ఎకరా పంట కోయడానికి రూ.2500 ఉండగా, ప్రస్తుతం రూ.4 వేలకు పైనే తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. యంత్రాలు,కూలీల కొరత ఉండడంతో కృష్ణాజిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కొలు గుమట్టి నాగేశ్వరరావు రాత్రివేళ హార్వెస్టర్‌తో పంటను కోయించారు. తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని హోంమంత్రి అనిత ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి సమీక్షించారు. తదనుగుణంగా అధికారు లకు ఆమె ఆదేశాలు జారీ చేసారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని అప్రమత్తం చేయాలని,ప్రాణనష్టంలేకుండా చూడాలని చెప్పారు. దిత్వా తుఫాను దృష్ట్యా దక్షిణ కోస్తా,రాయలసీమ, జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుఫాను సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన సమీక్షించారు.

# దిత్వా ప్రభావంతో నీట మునిగిన ఇళ్లు

## భారీ వర్షాల సమయంలో వరద నీటిలోనే ఇరగాళమ్మ సంఘం

**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ఎన్ని మారినా అభివృద్ధి పథకాలు పేదల దరి చేరకపోవడంతో వారి బ్రతుకుల్లో మార్పు రాని దయనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి. నెల్లూరులోని ఇరుగాళమ్మ సంఘం ఇందుకు ఓ ఉదాహరణ. అక్కడ నివసించే వారంతా రెక్కాడితే గాని డొక్కాడని ప్రజానీకమే. తుఫాన్లు, భారీ వర్షాలు, వరదలు సంభవించిన సమయాల్లో వీరి ఇళ్లు నీట మునిగి, వీరంతా దయనీయ పరిస్థితుల్లో బతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా వీరి ధరిచేరేది ఏ కొన్ని మాత్రమే. భారీ వర్షాల సమయాల్లో ఇరుగాలమ్మ సంఘం ఒడ్డు మార్జిన్ పక్కన నివాసం ఉంటున్న పేదల ఇళ్లన్నీ వరద నీటిలోనే ఉంటున్నాయి. ఇది పాలకులకు తెలిసి గత కొన్నేళ్లుగా జరుగుతున్నదే. ఇటీవల ఈ ఇళ్లన్నీ వరద ముంపుకు గురికాగా ప్రభుత్వం ఆక్రమణలను తొలగించి యంత్రాల సాయంతో ఓ సైడ్ కాలువను తవ్వింది. తాత్కాలికంగా చేపట్టే ఇలాంటి పనుల వల్ల వరద నీరు ఏ మాత్రం తగ్గకపోగా మరో మారు వీరి ఇళ్లన్నీ వర్షపు నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పాలకులు పునరా లోచించి ఈ ప్రాంతంలో ఇళ్లు వరద ముంపుకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుతున్నారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపీక్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మేరకు సోమవారం అధికారికంగా సంబంధిత యంత్రాంగం ద్వారా ఒకఉత్తర్వును అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ పాలసీ 2025-30 మధ్య అయిదేళ్ళ పాటు అమలులో ఉంటుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఏర్పాటు చేసే సంస్థలకు మాత్రమే ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సంస్థలకు చెల్లించే ప్రోత్సాహకాలు సంస్థను గుర్తించేందుకు అనుసరించే నిబంధనలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో కీలకంగా ప్రస్తావించింది. అందుకు అనుగుణంగా టైలర్ మేడ్ విధానంలో ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించనుంది.

# ఢిల్లీ భూగర్భ జలాల్లో యురేనియం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగిస్తోంది. కేంద్ర భూగర్భ జల మండలి 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.



సోమవారం ఢిల్లీ చేరుకున్న మంత్రులకు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు

# ఢిల్లీలో మంత్రులు లోకేష్, అనిత

## కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో నేడు భేటీ

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీకి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత సోమవారం హస్తినకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, లావు కృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పార్థసారథి, అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, అంబికా లక్ష్మీ మ్నారాయణ ఉన్నారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ కూడా మంత్రులకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు లోకేశ్, అనిత మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో వేర్వేరుగా భేటీ కానున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ఖిమొంథాఖి తుఫాను వల్ల జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులకు అందించి, సహాయం కోరనున్నారు. తుపాను ప్రభావం, పంట నష్టం, పునరావాస చర్యలకు అవసరమైన నిధులపై వారు చర్చించనున్నారు.

# తొలిరోజే రగడ..రగడ

>> విపక్ష సభ్యులు ఓట్ చోర్, గద్ది చోర్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబూని వెల్‌లోకి దూసుకెళ్లి సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. విపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. "ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది.. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదు. ప్రశ్నోత్తరాలకు విపక్షాలు సహకరించాలి" అని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. ఈ మేరకు సభను 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం 12గంటలకు సభ ప్రారంభం కాగానే, విపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్యే కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, పంకజ్ చౌదరి, కీర్తివర్ధన్ సఇంగ్ తమతమ మంత్రిత్వ శాఖల తరఫున పత్రాలు సమర్పించారు. అలాగే, రసాయనాలు, ఎరువులపై స్టాండింగ్ కమిటీ రెండు నివేదికలను లోక్‌సభకు సమర్పించింది. కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బెంగళూరు ఐఐఎస్‌సికు ఇద్దరు లోక్‌సభ సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, దివాలా మరియు దివాలా కోడ్ (సవరణ) బిల్లు, జాన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలకు గడువు పొడిగించాలని మరో తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఇదే సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, మణిపూర్‌కు చెందిన జీఎస్టీ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. హెల్త్ సెక్యూర్టీ, నేషనల్ సెక్యూర్టీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. సభ్యుల గందరగోళం మధ్యే ఆయా బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా ప్రకటించారు. మరో వైపు సిర్‌పై చర్చ చేపట్టా లని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభమైనప్పటికి విపక్షాల ఆందోళనతో మంగళవారానికి ఉభయ సభలు వాయిదాపడ్డాయి. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రాధాకృష్ణన్ రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభినందించారు. అదే సమయంలో మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా తర్వాత ఆయనకు వీడ్కోలు పలకలేకపోవడం పట్ల ప్రతిపక్షాల నిరాశను వ్యక్తం చేశారు.

# ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

>>సోమవారం శాసనమండలి చైర్మన్ వద్ద విచారణకు హాజరైన అనంతరం బయట విలేకరులతో మాట్లాడారు.నా వ్యాపారాలు రాజకీయ భవిష్యత్తు స్థానిక ప్రజల ఇబ్బందులు అవసరాలను తీర్చేందుకే పార్టీ మారినట్లు తెలిపారు.అందువలన నా రాజీనామా ఆమోదించాల్సిందిగా చైర్మన్‌కు వివరించినట్లు తెలిపారు.ప్రజల్లో విశ్వాసంలేని పార్టీలో కొనసాగలేనందున వైకాపాకురాజీనామా చేసినట్లు వివరించారు.

# నిన్న సిఎం ఇంటికి డికే.. నేడు డికే ఇంటికి సిఎం

**బెంగళూరు, డిసెంబరు 1:** కర్నాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు వర్గాలు విడిపోయారు. అయితే, నేతలను మళ్లీ ఒకేతాటిపైకి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇటీవల డీకే శివకుమార్ సీఎం నివాసానికి అల్పాహారం కోసం వెళ్లి ఈ అంశంపై చర్చించారు. తాజాగా డీకే ఇంటికి సీఎం సిద్ధరామయ్య నివాసానికి వెళ్లబోతున్నారు. మంగళవారం శివకుమార్ ఇంటికి వెళ్లనున్నారు. అయితే, తనకు ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదని సీఎం తెలిపారు. శనివారం అల్పాహారం సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి పార్టీ శ్రేణులకు ఐక్యతా సందేశం ఇచ్చారు. పార్టీ హైకమాండ్ నిర్ణయమే శిరోధ్యామని స్పష్టం చేశారు. సమాచారం మేరకు పార్టీ హైకమాండ్ సిద్ధరామయ్యను ప్రస్తుతానికి రాబోయే అసెంబ్లీ సమావేశాల వరకు సీఎంగా కొనసాగాలని సూచించింది. ఈ క్రమంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ డీకే శివకుమార్ తనను మంగళవారం అల్పాహారానికి తన ఇంటికి రావాలని కోరారని ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదన్నారు. ఆహ్వానిస్తే తాను ఖచ్చితంగా వెళ్తానని ఆయన నుంచి ఆహ్వానం వస్తుందని అనుకుంటున్నానన్నారు. సీఎం వ్యాఖ్యలపై డీకే శివకుమార్ స్పందిస్తూ ఇది తనకు సీఎంకు మధ్య ఉన్న విషయమని తాము అన్నదమ్ముల్లా కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎంకు తన ఇంటికి అల్పాహారానికి ఆహ్వానించారు. వాస్తవానికి కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తుంది. ఇద్దరు నేతలు చెరో రెండున్నరేళ్లు సీఎంగా పని చేసేందుకు ఒప్పందం జరిగిందని ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు అవుతున్న సందర్భంలో నాయకత్వ మార్పు తథ్యమని ప్రచారం జరుగుతున్నది. ఇద్దరు నేతల భేటీ మధ్య సయోధ్య కుదిరిందని వివాదానికి తెర పడినట్లేనని భావిస్తున్నారు.

# సిఐడి నివేదికే కీలకం

>> స్వాధీనం చేసుకున్నారు. 35మందివరకు సాక్షులను, నిందితుడ్ని, కీలక అధికారులను విచారణ చేసి 150పేజీలుపైగా సమాచారం సేకరించి రికార్డుచేశారు. నిందితుడు సివి రవికుమార్ ఆయన సతీమణి రమ్యను విచారణ చేసి పలు ఆధారాలు రాబట్టారు.ఇంకా ఈ కేసులో వైసిపి ప్రభుత్వ హయాంలోని టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్లు వైవిసుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్ఒ పద్మనాభంను, అప్పటి తిరుమల సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను అప్పటి పరకామణి విధుల్లో ఉన్న టిటిడి అధికారులను వరుసగా 35మందిని విచారణ చేశారు. నిందితుడు రవికుమార్ భక్తులు సమర్పించిన కానుకల్లో అమెరికన్‌డాలర్లు 920 డాలర్లు విలువైనవి చోరీ చేస్తూ 2023 ఏప్రిల్‌లో పట్టుబడిన విషయం విదితమే. తదుపరి అతనిపై పోలీసు కేసు నమోదు చేయడం, పోలీసులు చట్టప్రకారం వ్యవహరించకుండా లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీకుదుర్చుకోవడం చేశారు.అదే సంవత్సరంమేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అంతేగాక ఈ చోరీకేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది.దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్దిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిగింది. నిందితుడుకు సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది. మరో కీలకంగా తిరుపతిలో రెండో అదనపు న్యాయస్థానం సిబ్బందిని సిఐడి అధికారులు ప్రశ్నించి కొంత కీలక విషయాలను సేకరించారు. సమగ్ర సమాచారంతో పరకామణిలో చోరీ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం నేడు హైకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తికి సమర్పించనున్నారు. తదనంతరం న్యాయస్థానం ఎలాంటితీర్పు వెలువడిస్తుందనేది మాత్రం రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠ కలిగిస్తోంది.

# జోనల్ వ్యవస్థ ఏర్పాటు, అధికారుల నియామకం

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను విశాఖ,అమరావతి,రాయలసీమ పేరిట మూడు జోన్‌లుగా విభజించాలని నిర్ణయించిన విశాఖ జోన్‌లో 9,అమరావతి జోన్‌లో 8,రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉండగా, ఈ ప్రణాళికలను నీతి ఆయోగ్,సింగపూర్ సంస్థల సూచనల ఆధారంగా రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్టీరింగ్ కమిటీ వ్యవహారాలను పర్యవేక్షించనుంది. ప్రతి జోన్‌కు సీనియర్ ఐఎఎస్ అధికారిని సీఈవోగా నియమించగా,విశాఖ జోన్‌కు యువరాజ్,అమరావతి జోన్‌కు ముఖేష కుమార్ మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు నియమితులయ్యారు. ఈ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో వెలువడనున్నాయి.

# నెల్లూరు తరలింపు

>> న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. కస్టడీలో అడిగిన ప్రశ్నలు,నిందితుల సమాధానాలను పోలీసులు కోర్టులో సమర్పించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించాలని న్యాయాధికారి లెనిన్‌బాబు ఆదేశించారు. దీంతో వీరిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. కస్టడీలో పోలీసులు జనార్ధనరావు, జగన్మోహనరావులతో ఆర్థిక,వ్యాపార,వ్యక్తిగత సంబంధాలపై ప్రశ్నలు అడిగారు. గతంలో వీరు కలిసున్న ఫొటోలను చూపించి వివరాలడిగినా జనార్ధన్‌రావు ఎవరో తెలియదని సమాధానమిచ్చారు. జోగి రాము,జనార్ధన్‌రావు మధ్య 18 కాల్స్ ఉన్నాయి. వీటి గురించి అడిగినా సరైన సమాధానం చెప్పలేదు. 2020లో జరిగిన యూపిఐ లావాదేవీలపై ప్రశ్నించినా తనకు గుర్తులేదని రాము జవాబిచ్చినట్లు సమాచారం. జోగి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను వారి ముందు ఉంచి పెద్ద మొత్తంలో నగదు ఎవరు, ఎందుకు జమ చేశారని ప్రశ్నించినా తెలియదనే చెప్పారు. మీకు ఎందుకు ఇందత ఆదాయం వచ్చిందని అడిగినా సమాధానం లేదు.

**విజయవాడ జైలుకు మార్చండి: జోగి రమేష్ వినతి**

నెల్లూరునుంచి విజయవాడ జిల్లా జైలుకు మార్చాలని న్యాయాధికారిని జోగి రమేష్ కోరారు. స్టడీ అనంతరం న్యాయాధికారి ఎదుట హాజరుపర్చినప్పుడు జైలు మార్పు గురించి అడిగారు. దూరమైనందున బెజవాడకు మార్చాలని కోరారు. ఇక్కడ ఖాళీలు లేవని చెప్పి,నెల్లూరు కారాగారానికి తరలించాలని జడ్జి ఆదేశించారు.

# 3 రోజుల కస్టడీ

>> చేసి విజయవాడ తీసుకుని వచ్చారు. విజయవాడ కోర్టు అతని పక్షం రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించింది. ఈ కేసులో అతడిని పోలీసులు కస్టడీకి కోరారగా విజయవాడ కోర్టు అనుమతిని ఇచ్చింది.

# కోర్టులో లొంగుబాటు

>> న్యాయస్థానాల ద్వారా బెయిల్ ప్రయత్నించారు.ఆ దిశలో ఫలితం దక్కకపోవడంతో చివరకు కోర్టుకు లొంగిపోయారు.ఈ కేసులో కొంతకాలం వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగాఉన్నారు.ఆయన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనుచరులు కోర్టులో లొంగిపోయారు.

## వారం - వర్జ్యం

**02-12-2025,** మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.3.53
అశ్వని రా.8.47, అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.15-6.40
దు.ఉ.8.36-9.21,
2) రా.10.30-10.46
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.అరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం:** స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. ఉద్యోగులకు బదిలీలు. బంధువుల కలయిక.

**కర్కాటకం :** వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడతారు. నూతన పరిచయాలు కల్గుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు. అనుకున్న మొండి పనులలో చలనం ఏర్పడుతుంది.

**తుల:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి. విలువైన వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాహ యత్నాలు ముమ్మారం చేస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**కుంభం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్థులకు అనుకూలంగా వుంటుంది.ధనలాభం కల్గుతుంది.

**మీనం:** మీ ఆత్మగౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-12Pg3exHMNWJQE 3_2-12Pg3exHMNWJQE.qxd 01/Dec/25 11:01 PM Page 1



## విధుల్లోకి ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాశం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతి నిధి:** గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌ను ప్రభుత్వం తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో రాష్ట్ర పోలీసులకు రావాల్సిన బకాయిలపై ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ ధర్నా చేసారు. దీంతో ఆయన క్రమశిఓణను ఉల్లంఘించారనే అభియోగంపై ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలిగించింది. ఆయన సంజాయిషీని సైతం అప్పటి ప్రభుత్వం స్పందించలేదనే అభియోగాలున్నాయి,. ఈ క్రమంలో తనకు తిరిగి విధుల్లో చేరేందుకు వీలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్థిం చారు. దాంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు డీజీపీ విచారణ జరిపి, ఆయనకు ఉద్యోగ విధుల్లో చేరాలని ఆదేశించింది. తనకు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డీజీపీలకు ప్రకాశ్ ధన్యవాదాలు తెలిపారు.




## తిరుపతిలో హోటల్‌కు మళ్లీ బాంబు బెదరింపు

**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి కపిలతీర్థం కూడలికి సమీపంలోని ఓ హోటల్‌కు ఆర్‌డిఎక్స్‌తో పేల్చేస్తామంటూ బాంబుబెదిరింపు ఈ మెయిల్ రావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు హోటల్‌రాజ్‌పార్క్‌లో బాంబు పెట్టామనే బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి ఆదేశాలతో సిఐ, ఎస్ఐలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఆ హోటల్‌ను నిశితంగా తనిఖీ చేశారు. బాంబుస్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేసి ఉత్తుత్తేగా తేల్చారు. తిరుపతిలో పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్త మయ్యారు.

## క్వాంటమ్ విప్లవంలో రాష్ట్రంలో 50 వేల మందికి అద్భుత అవకాశం!

**విజయవాడ,డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని క్వాంటమ్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా 50వేల మందికి కంప్యూటింగ్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది. 'అమరావతి క్వాంటమ్ మిషన్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం డిసెంబరు 8న ప్రారంభం కానుంది. ఈ శిక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమెరికాకు చెందిన వైజర్ మరియు హైదరాబాద్ లోని కూ ్యబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కోర్సులు రాబోయే నాలుగేళ్ళపాటు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు, డిగ్రీలో గణితం, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ చదువుతున్నారు. అలాగే ఉద్యోగులు అథ్యాపకులను లక్ష్యంగా చేసుకుంది. కోర్సు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు ప్రధాన దశల్లో (ఫేజ్-1, ఫేజ్-2) నిర్వహించబడు తుంది. 'ఫేజ్-1(ఫౌండేషన్ కోర్సు) ఇది నాలుగు వారాల ప్రాథమిక శిక్షణ, ఏపీ విద్యార్థులకు ఫీజు కేవలంరూ.500 మాత్రమే. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగులకు వేర్వేరు ఫీజులు నిర్ణయించారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలు, వివిధ రంగాలలో దాని అను వర్తనాలపై అవగాహన కల్పిస్తారు. 'ఫేజ్-2(అడ్వాన్స్‌డ్ కోర్సు) ఫేజ్-1లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 3,000 మందికి ఈ ఆరు వారాల అడ్వాన్స్‌డ్ కోర్సులో పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ దశలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ రూపొందిచడంపై దృష్టి సారిస్తారు.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా




### వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యారోగ్య శాఖ

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలు కుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని ళిజూళీ ద్వారా పరీక్షించగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపి వేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, ళీని (ళిజూళీ) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ దీలీబీవీ, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలన్నారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్

### ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు .వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండిదేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసాఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్

### రూ. 39 లక్షలు, 25 ఎటిఎం కార్డులు స్వాధీనం

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.** మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ హర్షద్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం రాయచోటిలో మీడియాకు వెల్లడించారు. పి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లెకు చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష ్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ, ఈడీ అధికారుల మంటూ బెదిరించారు, మీ మీద కేసు ఉంది అంటూ బెంజిమెన్‌ను ఫోన్ ద్వారా భయపెట్టారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్‌లో ఉంచి మీ పాన్ కార్డు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసిన ఓ ముఠా 48 లక్షల రూపాయలు మోసం చేశారని దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ బెదిరించారు. వెంటనే అమౌంటు పంపకపోతే పక్కనే ఉన్న మా పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారంటూ భయపెట్టి రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న బెంజిమెన్ మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తులో భాగంగా రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రజలకు ఎస్పీ హెచ్చరిడిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఇక్కడ లేదని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయటం, ఆన్‌లైన్‌లో డబ్బులు అడగటం ఉండదన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు.



## కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం

### భారత్‌లో అతిపెద్ద క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జి

**విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవా వార్త:** వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి సందర్శకులు రాక మరింత పెరగడంతో సరికొత్త హంగులతో నగర స్వాగతం పలుకుతుంది. దీనిలో భాగంగా కైలాసగిరి కొండపై నూతనంగా ఏర్పాటు చేసిన 50 మీటర్ల పొడవు కలిగిన క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జ్ ను వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తదితరుల చేతుల మీదుగా సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందమైన విశాఖలో కైలాసగిరి ప్రాంతం సందర్శకులకు ఎంతో కనువిందు చేసే ముఖ్యమైన ప్రదేశమని, ఈ కైలాసగిరి అందాలను రెట్టింపు చేసేలా సుమారు ఏడు కోట్ల రూపాయలతో సముద్రమట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించడం జరిగిందన్నారు. గాలిలో తేలియాడే అనుభూతినిచ్చే ఈ గ్లాస్ బ్రిడ్జి నుంచి చూస్తే విశాఖ సాగర తీర అందాలు అందరినీ మైమరిపిస్తాయని వ్యాఖ్యానించారు.

# ఆంధ్రలో ప్రపంచంలోనే మెరుగైన పెన్షన్ పథకం

### - తిరుపతిలో పింఛన్‌ల పంపిణీలో మంత్రి అనగాని



**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలురకాలుగా లబ్ధిదారులకు అమలుచేస్తున్న ఫెన్షన్ పథకం ప్రపంచంలోనే మెరుగైన సంక్షేమంగా రాష్ట్రరెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల, తిరుపతి జిల్లా ఇన్‌చార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి పేదకుటుంబానికి నేరుగా వారి ఇంటికివెళ్ళి స్వయంగా ఫెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌అని ,దేశంలోనే ఆదర్శప్రాయమైన పథకంగా కూటమిప్రభుత్వం నిలిచిందన్నారు. మొదటితేదీన సోమవారం తిరుపతిలో పలురకాల లబ్ధిదారులకు ఫెన్షన్‌లను అందించేందుకు తిరుపతికి వచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు, నగరపాలక కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్‌రఘువాన్షీ, టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతియాదవ్, కూటమిపార్టీల నేతలతోకలసి కార్పొరేషన్ పరిధిలోని 48,49వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు నిబద్ధతతో ఫెన్షన్ అందించడం పనితీరుకు నిదర్శనమన్నారు. దివ్యాంగులకు ఆరువేలరూపాయలు, డలయాసిస్ రోగులకు 10వేల రూపాయలు , పూర్తిగా మంచానికి పరిమితమైనవారికి 15వేల రూపాయలు ఫెన్షన్ అందించడం ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తిరుపతిజిల్లాలో ఒకనెలకు 2.62లక్షలమంది లబ్ధిదారులకు 113 కోట్ల రూపాయలు ఫెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.

## టిటిడిలో సర్వర్లు డౌన్! పనిచేయని ఆన్‌లైన్ టిక్కెట్ల లావాదేవీల కౌంటర్లు

**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో ఒక్కసారిగా సర్వర్లు డౌన్ కావడంతో సేవాటిక్కెట్లు జారీ కౌంటర్ల వద్ద సేవలూ ఆగిపోయాయి. దీంతో తిరుమలలోనిఎంబిసి ప్రాంతంలోని కౌంటర్‌ల వద్ద భక్తులుబారులుతీరారు. సోమవారం సాయంత్రం నుండి ఈ సమస్య తలెత్తింది, సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవల టిక్కెట్లను

**- ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీ**

ఎంబిసి ప్రాంతంలోని కౌంటర్ల వద్దనుండి భక్తులు పొందాల్సి ఉంటుంది. ఇక్కడ ఆన్‌లైన్‌లో లావాదేవీలు భక్తులు చేసి టిక్కెట్లు అందుకోవాలి. అయితే సోమవారం రాత్రి సర్వర్లు మొరాయించడంతో సేవాటిక్కెట్లకు లావాదేవీలు చేయడానికి ఆటంకం కలిగింది, రాత్రి 10గంటల వరకు సమస్య అలాగే ఎదురైంది. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఎంబిసి సిబ్బంది ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాల్సి వచ్చింది. దీంతో కొంతసమయం భక్తులు అసహనానికి గురయ్యారు.

# తిరుమల సమాచారం

## శ్రీరంగనాథస్వామికి టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు లోని ప్రముఖ వైష్ణవక్షేత్రం శ్రీరంగం రంగనాథస్వామికి సోమవారం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం ముందుకు ఆలయం వద్దకు చేరుకున్న ఛైర్మన్ నాయుడు దంపతులకు శ్రీరంగం ఆలయ సంయుక్త కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకుడు సుందరభట్టర్ సంప్రదాయంగా స్వాగతం పలికారు. స్వామివారి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్ళి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. 2006వ సంవత్సరం నుండి శ్రీరంగం ఆలయానికి కైశిక ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి పట్టువస్త్రాలు స మర్పిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్, తిరుమల ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి పి.మహేందర్‌రెడ్డి, సినీ హాస్యనటుడు గౌతంరాజు, సినీనటుడు కౌశల్‌మండా కుటుంబంతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎడతెరిపిలేని జడివాన..



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ ప్రభావంతో కలియుగ వైకుంఠం తిరుమలలో సోమవారం వేకువజామున నుండి జడివాన బలంగా కురుస్తోంది. వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా బలమైన తుంపరజల్లులతో పలకరిస్తున్నాడు. ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది. కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వస్తోంది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. భక్తులు ఉదయం నుండేగదుల నుండి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది. కురుస్తున్న వర్షాలకుతిరుమలలోని ఐదు జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. వర్షపునీటితో మరో ఏడాదివరకు తాగునీటి సమస్య లేదని టిటిడి అధికారులు సమాచారం.

## టిటిడి పరిధిలోని ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానం

### - పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేయాలి : టిటిడి ఇఒ ఎకెసింఘాల్



**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌ఓపి)రూపొందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. వచ్చే సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. టిటిడిలోని పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేసేందుకు వీలుగా తగినంతమంది సిబ్బందితో కార్యాచరణ సిద్ధంచేయాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. అమరావతి వెంకటపాళెంలోని టిటిడి శ్రీవారి ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయంతోబాటు ఇకపై నిర్మించనున్న కల్యాణకట్ట, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ సింఘాల్ సమీక్షించారు. తిరుమల తరహాలో టిటిడిలోని అన్ని ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచిగా నాణ్యతతో అందించాలని ఇఒ ఆదేశించారు. అన్ని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకీ, అన్నప్రసాదాల తయారీకి పోటు సిబ్బందికి శిక్షణనివ్వాలన్నారు. ఈ విధానం పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. టిటిడిలో ఇంకా అన్యమతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్యకు నివేదిక తయారుచేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు, ఇతర ఆలయాలకు ఏఏ ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంతమంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. పోటువర్కర్ల స్థానంలో ముఖ్యపాచిక, పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయించిన మేరకు దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటువర్కర్ల పేర్లు మార్చే ప్రక్రియను పూర్తి చేయాలని ఇఒ సింఘాల్ స్పష్టం చేశారు. శ్రీనివాసకల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణం సమాచారం అందడం వల్ల ఎక్కువమంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారని ఇఒ చెప్పారు.

## నాదనీరాజనంపై 700శ్లోకాలు గీతా పారాయణం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గీతా జయంతిసందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా సోమవారం గీతా పారాయణం చేశారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ఆధ్వర్యంలో 50మంది వేదపండితులు భగవద్గీతలోని 18 అధ్యాయాలలో 700శ్లోకాలను పారా యణం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని ఆధ్వర్యంలో జరిగింది.

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Rayapudi(V), Thullur (M), Amaravati - 522237, Andhra Pradesh

**E-Procurement Tender Notice**

APCRDA invites tenders for the following works.

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 40/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for DAIKIN VRV Air Conditioners installed in Buildings: 1, 3, 4 & 5 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.1,20,00,000/- |
| 2 | 41/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for the VOLTAS VRF Air Conditioners installed in Buildings: 2 & 6 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.50,00,000/- |

The bids can be downloaded on AP e-procurement portal from 03.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 18.12.2025 up to 15.00 Hrs. Technical bid opening 18.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

**E-Procurement Short Tender Notice**

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 3 | MAU61-USIOHB (OTH)/13/2025-HB Dt:01.12.2025. | "APCRDA-Replacement of the existing street light poles with decorative poles and smart LED luminaire with independent control system along Karakatta road from Kondaveeti vaagu to honble CM Residence and then along the road leading to Seed access road (E3 road). Providing new octagonal poles in the extent portion of seed access road and replacement of existing Luminaire with smart Luminaire upto E3-N9 junction"Estimate amount: Rs.5,32,00,000/- |

The bid can be downloaded on AP e-procurement portal from 02.12.2025 to 09.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 09.12.2025 up to 15.00 Hrs. Technical bid opening 09.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA

వార్త

మంచిగా ఉండాలనుకొని చెడును సమర్థించేకన్నా దాన్ని ఎదిరించి చెడ్డ కావడమే మేలు.

-టంగ్‌స్టన్

# ఊబకాయానికి ఉలుకెక్కువ!

దేశంలో ఊబకాయుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగిపోతోంది. ఏదో కనపడిందల్లా ఆబగా తినడం వల్ల, ఆకలికి ఓర్చుకోలేకుండా పరిమిత భోజనానికి అలవాటుపడకపోవడమూ, వారి జీవన శైలి ఇందుకు కారణాలన్న విషయం తెలిసిందే. ఈమధ్యనే ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఉబకాయంపై ప్రస్తావించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. భారతదేశంలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, 10 శాతం నూనె వాడకాన్ని తగ్గించాలని ప్రధాని సందేశం చర్చనీయాంశంగా మారింది. ఊబకాయ వ్యతిరేకోద్యమాన్ని ఆయనే సూచించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, ప్రధాని మోదీ 10 మంది ప్రముఖులను నామినేట్ చేసి వారు మరో 10 మందిని సూచిస్తే మంచిదని సూచించారు. ఈవిధంగా ప్రతి పదిమంది మరో పది మందిని, అలానే వారు మరో పది మందిని, నామినేట్ చేస్తూ ఊబకాయం ఎంత అనర్థమో అవగాహన కల్పించే ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఒక్క అడుగు ముందుకు కదిలిన దాఖలాలు లేవు. అధిక క్యాలరీలతో కూడిన ప్రాసెస్ చేయబడిన ఆహారం, చాక్లెట్, పాస్ట్‌ఫుడ్ తదితరాలు ఊబకాయానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. మానవ శరీరాన్ని సరైన పద్ధతిలో క్రియాశీలకంగా ఉంచుకోలేకపోవడమూ ఇందుకు కారణమే! బ్లూటూత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, టీవీలను తదేక దీక్షగా,క్షణం విరామం ఇవ్వకుండా నిరంతరం వినియోగిస్తుండడం వలన పరిస్థితి శారీరక శ్రమను తగ్గిస్తుంది.మూలకశక్తిని తక్కువగా శరీర బరువునుపెంచుతుంది. అలా వచ్చిన ఒళ్ళును తగ్గించుకోవాలన్నా కఠోర శ్రమ, పరిమిత ఆహారం, నియమానుసారం ఆహార స్వీకరణ చాలాముఖ్యం. కొంతమంది వ్యక్తులలో వంశపారంపర్యంగా లేదా హార్మోన్లలో మార్పులు, మానసిక ఒత్తిడి లేదా ఆందోళన అనేది ఎక్కువ ఆహారం తినడానికి కారణమవుతుంది. మధుమేహమేకాదు, గుండె జబ్బులు,క్యాన్సర్‌లతో పాటు ఊబకాయం కూడా భారతీయులకు పెనుముప్పుగా పరిణమిస్తోంది. స్థూలకాయులకు ముందుగా చర్చించుకున్న మూడు జబ్బులతో పాటు హృద్రోగంకూడా కలవరపెడుతోంది. ఒక్కొక్కప్పుడు వైద్యానికి కాలాతీతమై కాయం కడతేరుతుంది. భారతదేశంలోనూ స్థూలకాయుల సంఖ్య తక్కువేం కాదని ఎన్నో సర్వేలు చెప్పచూశాయి. దేశంలో ఊబకాయం వలన రోగాలబారిన పడుతున్న 54శాతం మందిలో ఆహారపుటలవాట్లే వాళ్ళను పొట్టనబెట్టుకున్నాయని వైద్యులు తేల్చిపారేశారు. అయినా ఆదిలో కొందరు భయపడకపోయినా ఇప్పుడెందరో లావు తగ్గించుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు.దేశంలో టైప్ 2మధుమేహం, గర్భాశయ,కాలేయ, వక్షోజ క్యాన్సర్లు, గుండెజబ్బుల పీడితులే అధికంగా ఉన్నారు. ప్రముఖ వైద్య విజ్ఞాన పత్రిక 'లాన్సెట్ గత ఏడాది ప్రచురించిన 2022 నాటి సర్వేవిశేషాలు పరిశీలిస్తే ఐదు నుంచి 19 ఏళ్లలోపువారు 12మిలియన్ల మంది ఊబకాయంతో బాధ పడుతున్నారని అంచనా వేసింది. స్థూలకాయానికి తారతమ్యాలు, వయోభేదం వంటి మొహమాటాలు ఏమీ ఉండవు. అన్ని వయసులవారినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. గంటల కొద్దీ కూర్చుని పనిచేసే ఉద్యోగులు ఊబకాయం బారిన పడతారని వింటున్నాం. వారి జీవనశైలి గురించి కూడా చెప్పుకుంటున్నాం. ఎక్కువగా ఐటి ఉద్యోగులు ఒబేసిటీకి లోనవుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు. శరీరంలోకి చేరుతున్న క్యాలరీలకు, ఖర్చయ్యే క్యాలరీలకుమధ్య సమతుల్యత లేకపోవడం వల్లనే కొవ్వుశరీరంలో పేరుకుపోయి స్థూలకాయానికి దారితీస్తోందని శాస్త్రజ్ఞులు ఏనాడో చెప్పినా జనం పెడచెవిన పెట్టారు.ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కేవలం ఆహారపుటలవాట్లే కాదు. ఒత్తిడి, నిద్రలేమి, ఆందోళన, హార్మోన్ల అసమతుల్యత కూడా స్థూలకాయానికి హేతువులే! ప్రత్యేక విషయమేమిటంటే ఊబకాయులు సాధారణంగా ఆత్మన్యూనతకు, కుంగుబాటుకూలోనై బాహ్య ప్రపంచంలోకి రావడానికి సిగ్గరులుగా మారుతుంటారు. కొంతమంది ఇంతకు ముందు ఉన్న ఆరోగ్య కరమైన జీవనశైలిని విస్మరించి పీకల మీదకు తెచ్చుకుంటున్నారు. శరీరంలో ఒకసారి పేరుకుపోయిన కొవ్వు కరగడమంటే మాటలు కాదు. వ్యాయామంపైదృష్టి పెట్టడం ద్వారా కొంత బరువును తగ్గించుకోవచ్చు. ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు సన్నబడి ఊబకాయానికి సవాళ్లు విసిరారు. అదే మంచిదే. కానీ వారు అవలంబించిన వ్యాయామమేదో, వారు అంత సన్నగా ఎలా మారారో వారే స్వయంగా చెబితే వినాలని ఉంది.మనం అప్రయత్నంగా స్వీకరించే అధికక్యాలరీలతో కూడిన ఆహారం, ప్రాసెస్ చేయబడిన ఫుడ్,నూనె, చక్కెరలను ఆహార మెనూ నుండి దూరంపెట్టాలి. నూనెవాడకాన్ని తగ్గించేందుకు ప్రధాని మానవాళిని ప్రేరేపిస్తున్నారంటే దాని వల్ల ఉభయ తారకంగా ఉండే ప్రయోజనాలున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, తక్కువ నూనె వాడేఆహారాలు తినడంవల్ల ఊబకాయాన్ని నివారించవచ్చని ఆయనసూచిస్తున్నారు.ప్రజారోగ్యం గురించి చర్చ లేవదీయడం ఆహ్వానించదగినదే. కొందరైనా అప్రమత్తమోతారు.లేకుంటేఏవో ఖరీదైన మందులకు భ్రమపడి ఏనుగులా ఉన్నవాడు,పీనుగులా తయారౌతాదండి కొన్నిఅనుభవాలుచెబుతున్నాయి. బేరియాట్రిక్ సర్జరీల సంగతి తెలిసిందే. ఈ రీత్యాఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడంద్వారా ఊబకాయాన్ని నియంత్రించడం సాధ్యమేనన్న ఉద్దేశ్యం హ్వానించదగినదే!

# కులగణనపై ఇంత దుష్ప్రచారమెందుకు!

***బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహర ణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్స రంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది.***



అన్నవరపు బ్రహ్మయ్య

కులగణనకు ఆమోదం తెలిపిన కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల కొంతమంది వ్యక్తులు కులగణన వలన కులతత్వతం పెరుగుతుందనే వాదనలను ముందుకు తీసుకువస్తున్నారు. కులగణన కోరుకుంటున్న వారెవ్వరూ కులపునాదులపై జాతిని నిర్మించాలని కోరుకోవడం లేదు. 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న రెండు మూడు కులాల పాలనా ఆధిపత్యాన్ని నివారించి, సమాజంలో అన్ని వర్గాలకు పాలనతోపాటు ప్రకృతివనరుల పంపిణీలో భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటున్నారు. నిజానికి స్వాతంత్ర్యం లభించిన వాటి నుంచి నేటి వరకు అగ్రవర్ణ పునాదులపైనే భారతదేశ పాలన కొనసాగుతోంది. దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా మూడు నాలుగు కులాలే అధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ గుర్తుకురాని కులతత్వం కేవలం కులగణన చేయడంవల్ల ప్రజలలో కులతత్వం పెరుగుతుందని ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కులగణన చేయడం వల్ల 'ప్రజాస్వామ్యం పలుచన' అవుతుందని కొంతమంది మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. దేశ జనాభాలో కనీసం 10 శాతం కూడా లేని మూడు నాలుగు కులాలకు చెందినవారు, 90 శాతం ప్రజలకు అధికారం, వనరులు అందకుండా చేయడం 'చిక్కనైన ప్రజాస్వామ్యం' ఎలా అవుతుందో అర్థం కావడం లేదు. లెజిస్లేచర్ (చట్ట సభలు), కార్యనిర్వాహణ (ఎగ్జిక్యూటీవ్), న్యాయ (జుడిష్యరీ) వ్యవస్థలతో కూడినదే ప్రజాస్వామ్యం మొత్తం 543 లోక్‌సభ స్థానాలలో బీసీ వర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యుల సంఖ్య 26శాతం దాటలేదు. 18వ లోక్‌సభ(ప్రస్తుత)లో ఓబీసీల సంఖ్య 140 నుంచి 145 మంది మాత్రమే ఇక సివిల్ సర్వీసులలో, వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేసే ఉన్నత ఉద్యోగాలలో సమాజంలో 52 శాతం (మండల కమిషన్ నివేదిక ప్రకారం) కలిగిన బీసీ కులాల వాటా 20 శాతం మించలేదు. న్యాయవ్యవస్థకు వస్తే భారత దేశంలో వున్న మొత్తం 25 రాష్ట్ర హైకోర్టులలో 2018, జులైనాటికి మొత్తం జడ్జీల సంఖ్య 1125, వీరిలో ఓబీసీల సంఖ్య కేవలం 93మంది, ఎస్సీలు 25, ఎసిటి 17 మంది మాత్రమే. ఇక సుప్రీం కోర్టులో పనిచేస్తోన్న మొత్తం జడ్జీల సంఖ్య34, వీరిలో ఓబీసీ సామాజికవర్గానికి చెందినవారు కేవలంఒకరు మాత్రమే. ఈ విషయాలను ఇటీవల రాజ్యసభలో సిపిఎం సభ్యులు జాన్ బిటాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ ప్రకటించింది. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటీవ్, జుడిష్యరీలను మూడు స్తంభాలుగా, మీడియాను నాలుగో స్తంభంగా పేర్కొంటారు. ఇక మీడియా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో బడుగుల వాటా ఎంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కులగణన వల్ల ప్రజలలో కులాల దృష్టి పెరుగుతుందని వ్యాసంలో ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు కులమే ప్రధాన పాత్ర వహించడం జగమెరిగిన సత్యం. వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో కులం తొలి ప్రాధాన్యత. ఆ తర్వాత ప్రాధాన్యం ఆర్థిక వనరులు. వీటికి ఆయా పార్టీలు పెట్టిన ముద్దుపేరుగెలుపు గుర్రాలు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 4 శాతం జనాభా కలిగిన కమ్మ సామాజిక వర్గం నుంచి 36 మంది శాసన సభ్యులు, 5 శాతం వున్న రెడ్డి సామాజిక వర్గం



నుంచి 32 మంది, 10 శాతం జనాభా కలిగిన కాపుల నుంచి 18 మంది శాసన సభ్యులు, 0.6 శాతం జనాభా కలిగిన క్షత్రియ సామాజిక వర్గంనుంచి ఏడుగురు,4 శాతం జనాభా కలిగిన వైశ్య, బ్రాహ్మణ వంటి ఇతర ఒసి కులాల నుంచి 4శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఎస్సి, ఎస్టీలకు రాజ్యాంగ రక్షణ వుండటం వల్ల వారి జనాభా నిష్పత్తి ప్రకారం 29మంది ఎస్సీలు, ఎడుగురు ఎస్టీ శాసన సభ్యులు వున్నారు. ఇక 52 శాతం జనాభా కలిగిన బీసీ కులాలకు సంబంధించి కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యమైన రాజకీయ పార్టీలకు తమని లౌకిక పార్టీలని,బీసీల పార్టీలని చెప్పుకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ తరపున కమ్మేతరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ తరపు రెడ్డేతరులు, ఒకవేళ జనసేన అధికారంలోకి వస్తే కాపేతర సామాజిక వర్గాలను ముఖ్యమంత్రులు కాగలరా? పాము ఎన్ని మెలికలు తిరిగినా పుట్టలోకి వెళ్లే సమయంలో సాఫీగానే వెళ్లినట్టుగా రాజకీయపార్టీ నేతల ఎన్నికలకు ముందు బీసీలకు అత్యంత ప్రాధాన్యత, బీసీలకు ప్రత్యేక బడ్జెట్టు అంటూ కబుర్లు చెప్పినా చివరకు వచ్చే సరికి మొత్తం జనాభాలో 10 శాతం కూడా లేని అధిపత్యాల కులాలదే ఆధిపత్యం అవుతుంది. అందువల్ల కులగణన వల్ల కొత్తగా ప్రజలలో కులాలపై దృష్టిపెరగడం అంటూ ఏమీవుండదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్న దశాబ్దాలు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో కుమ్మరి, కమ్మరి, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, గంగిరెద్దుల వంటి అత్యంత వెనుకబడిన కులాలు ఇప్పటి వరకు చట్టసభల మెట్టుఎక్కలేదు. బండ, మొండి, కాటిపాల, పెరిక ముక్కుల, దాసరి, బుడబుక్కల, పిచ్చికుంట్ల, పాముల, దమ్మలి, ఉప్పర, గౌడజెట్టి, కాకిపడగల, అద్దపు సింగులు, గౌడజెట్టీలు వంటి దాదాపు 96కులాలకు అధికారం అంటే, ఏమిటో కూడా తెలియదు. ఊరిలో జీవించే ఈకులాల సంగతి ఎలావున్నప్పటికీ సంచారజీవనం,యాచన వృత్తి కలిగిన వారికి ఆధార కార్డులు,బియ్యం కార్డులు కూడ లేకుండా ఊరిబయట గుడిసెలలో జీవిస్తున్నారు. ఇటువంటి వారిని కనీసం పౌరులుగా గుర్తించాలన్న కులగణన చేయడం అనివార్యం.ఒబిసి కులాల కేటగిరీల డివిజన్కు సంబంధించి కేంద్రప్రభుత్వం నియమించిన జస్టిస్ రోహిణి కమీషన్ ఇటువంటి సంచార, విముక్తి కులాల గురించే ప్రధానం నివేదికలో ప్రస్తావించారు. కులగణనతోపాటు ఈ నివేదికను కూడా బహిర్గత పర్చాల్సిన అవసరం వుంది. కులగణన చేపడితే ఒక ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే ఏవో ఘోరాలు జరిగిపోతాయనే భావనకూడా వ్యక్తంచేశారు. ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే తమ జనాభా నిష్పత్తి కంటే అత్యధికంగా అధికారం అనుభవిస్తున్న వర్గాల నుంచి అధికారం చేజారిపోవడం మినహా ఏమీ జరగదు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు ప్రతి 10ఏళ్లకు జనాభాగణనతో పాటు షెడ్యూల్‌కులాల,షెడ్యూల్ తెగల జనాభా గణన జరుగుతూనే వుంది. వారికి కేటాయించిన సీట్లు వారు పొందడం మినహా అదనంగా ఒక్క స్థానం కూడా పొందడం లేదు. అయినా బడుగువర్గాలకు చెందిన వారు అన్ని సీట్లు మాకే కావాలని కోరడం లేదు, "మేకెంతో మా కంత" అనే నినాదంతో తమ జనాభా నిష్పత్తి ప్రకారం తమకు చట్టసభలలో స్థానాలు కావాలని మాత్రమే కోరుతున్నారు. సంక్షేమం పేరిట బడుగులకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్లరూపాయలు వృధాచేస్తోందనే భావనలో అధిపత్య కులాలకు చెందినవారు వుంటారు.బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహరణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్సరంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది. •

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న బాల కార్మిక వ్యవస్థలు

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టి పీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్లు బలవంతపు శ్రమ, 22మిలియన్లు బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒకవ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం2025 ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏటా 02 డిసెంబర్ రోజు'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)' పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి. దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లానుకొని ఉన్నది. భారత్‌లో 3కోట్లబానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వతగుర్తులు కూడా వేసే విషసంస్కృతి అమలైంది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది.రుణబంధన వ్యవస్థ, వెట్టిచాకిరి, శ్రమ దోపిడీ,బలవంతపు పెళ్లిళ్ల ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం,సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బట్టీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది. బానిసత్వ దురాచారం నేర సమానం,ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒకవైపు, ఆకలికేకలు మరోవైపు వినిపిస్తూనే ఉన్నాయి.బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే,బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొందపెట్టని ప్రగతి నిరర్థకం.బానిసత్వాన్ని పోషిస్తున్న పౌరసమాజం మానవ విలువలను మంటగలుపుతున్నాయి. •

"చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం."



స్వామి వివేకానంద

"సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు."



సిసి కాల్టన్

# ప్రజావాక్కు



## మూఢ నమ్మకాలు నశించాలి

ఈమధ్య ఒగృహానికి శంకుస్థాపనకువిచ్చేసిన ఓ సామాన్య గృహస్తుడు తన తల్లితోరాగా దానిని తనసమక్షంలో నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు గారు విచ్చేసారు. ప్రారంభోత్సవానికి కొబ్బరికాయ కొట్టడానికి ఆ సామాన్యుని భార్యను ఆదేశించగా ఆమె నిండు గర్భవతి కావడంవలన రాలేకపోయిందని చెప్పగా అక్కడే ఉన్నఅతని తల్లిని ఆపూజా కార్యక్రమానికి పిలువగా ఆమె తాను వితంతువని నిరాకరించింది. అప్పుడు మంత్రి వరేర్యులుకల్పించుకుని ఆమె చేతే కార్యక్రమం నిర్వహింపజేసారు.వితంతువులను అపశకునంగా ఏ సందర్భంలోనూ చూడకూడదని వారిని అందరిలాగే గౌరవంగా చూడాలని మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలని మంత్రి గారు తెలియజేసారు. మూఢ నమ్మకాలు నశించాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## వణికిస్తున్న టీబీ

ప్రపంచాన్ని ఇప్పటికీ వణికిస్తున్న ప్రాణాంతక అంటువ్యాధుల్లో క్షయ(టీబీ) ఒకటి. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా విడుదల చేసినగ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ రిపోర్ట్ 2025 ప్రకారం,2024లో ప్రపంచవ్యాప్తంగా1.07కోట్ల కేసులు, 12లక్షలకుపైగా మరణాలు నమోదయ్యాయి. ప్రపంచంలోని మొత్తం టీబీ కేసుల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండటం అత్యంత ఆందోళనకరం. 2025నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చాలన్న లక్ష్యం ఎందుకు ఇంకా దూరంలోనే ఉందనే ప్రశ్నసహజం.భారత్‌లో టీబీ నిర్మూలనకు ప్రధానఆటంకం వ్యాధి నిర్ధారణలో జాప్యం. లక్షణాలున్నా పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల అనేక కేసులు బయటపడకపోవడం, అంతరంగా వ్యాప్తి చెందుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మూడో ప్రపంచ యుద్ధం!

2030లోగారష్యా, నాటోకూటమితో యుద్ధానికి సన్నద్ధం కావాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టో హెచ్చరిక జారీచేశాడు.ఇరాన్,పాకిస్థాన్, స్వీడన్, ఐర్లాండ్ దేశాలను శతృదేశాలుగా గుర్తిస్తున్నామని ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు. రష్యా నాటో మీద, ఇజ్రాయిల్ ఇరాన్ మీద, చైనా తైవాన్ మీద దాడి చేస్తేమూడో ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం ఉంది.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ఫ్యాషన్ ప్రపంచానికి జిల్లాల వెలుగు

తెలంగాణలోని చందూరు ప్రాంతం చారిత్రకమైన చేతి నేస్తాల్లో ప్రసిద్ధిపొందిన ప్రాంతం.అక్కడి వీవర్లు తరతరాలుగా వస్త్రోత్పత్తిని తమ వృత్తిగా కొనసాగిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించడమే కాకుండా కొత్త ధోరణులను స్వీకరించే సామర్థ్యాన్ని ప్రతిస్ఫూరింపజేస్తున్నారు. తాజాగా చందూరు వీవర్లు రూపొందించిన వినూత్న డిజైన్లు, ఆధునిక రంగుల సమన్వయం, ప్రత్యేకమైన మగ్గనిర్మాణం దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో ప్రజలు చేతి నేస్తాలపై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని చందూరు వీవర్లు సద్వినియోగం చేసుకుంటూ సంప్రదాయ పట్టు, కాటన్ చీరలకు ఆధునిక శైలి జోడించారు. ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా లైట్‌వెయిట్ ఫ్యాబ్రిక్స్, జ్యామితీయ నమూనాలు,సాఫ్ట్‌కలర్ కాంబినేషన్లు వినియోగించి ప్రత్యేకమైన వస్త్రాలు తయారు చేస్తున్నారు. వీరి చేతిపనిలో కనిపించే నైపుణ్యం, నూలుజాడల మధ్య ఉండే కచ్చితత్వం, రంగుల సమతుల్యత - ఇవన్నీ ప్రపంచ స్థాయి డిజైనర్లను కూడా ఆకర్షిస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఖంగు తింటున్న సర్పంచ్ అభ్యర్థులు

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్న పాలకులను ప్రజలు ఎన్నుకుంటున్న ప్రజా సమస్యలు మాత్రం మారడం లేదు. ప్రతిఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఆ గ్రామంలో ప్రజలకుమౌలిక సదుపాయాలు కల్పనలో సర్పంచులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలకుప్రభుత్వం సిగ్నల్ఇవ్వడంతో పోటీ చేసే అభ్యర్థులపై ఆయా గ్రామంలో ప్రజలు ఖంగు తింటున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు,చట్టాలు, చట్టసభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలుఅప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి. అప్పుడే శాంతియుత స్వతంత్ర దేశంగా ఉంటుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

# చర్చించి పరిష్కరించడమే ప్రజాస్వామ్య సూత్రం



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యంలో చర్చలు అత్యం త ప్రాధాన్యతను సంతరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులే కాదు ఇంగితజ్ఞానం ఉన్న ప్రతి వ్యక్తీ నమ్ముతాడు. దురదృష్ట వశాత్తు ప్రస్తుతం డిబేట్లు అంటే చర్చలు అటు చట్టసభలలోనూ ఇటు టీవీల్లాంటి దృశ్యసాధనాల్లోనూ నిరర్థకంగా తయారవుతున్నాయి. అర్థవంతమైన పరిష్కారాలు ప్రతిపాదించి వీక్షకులకు రోజువారీ సమస్యల పైనా, ప్రభుత్వాలూ, ప్రతిపక్షాలూ వ్యవహరించే తీరుపైనా నిర్ణ యాల ప్రభావాలపైనా సమసగ్రమైన విషయాలు అందించడానికి బదులు, గొడవలూ కొండొకచో పోట్లాటలుగంపగుత్తుగా ఇచ్చే వ్యవస్థలుగా మారాయి. సోషల్ మీడియా సరేసరి! వాళ్లు సబ్జెక్టుకు పెట్టే హెడ్డింగ్ కూడా చూపించే కార్యక్రమానికీ పొంతనలేకపోగా, అసలు లింక్ అనేదే లేకపోవటం హాస్యాస్పదంగా మారుతున్నది. కామెడీ కోసమే ఇలాంటివి చూసే పరిస్థితులు క్రమేపీ హద్దులు దాటుతున్నాయి. డైలాగ్, డిబేట్, డిస్కషన్ అన్నీ చర్చల్లో పాల్గొనేవారి చేతుల్లో చావుదెబ్బలు తింటున్నాయి. వాయిలెంట్ సినిమాల కంటే ఛానెళ్లు,గొప్పగొప్ప వ్యవస్థ ఛానెళ్లు కూడా తలా తోకా లేని, అర్థంపర్థం లేని, అవసరం లేని, కార్యక్రమాలు ప్రసారం చేస్తూ (సరదాగా చెప్పుకోవాలంటే) వీక్షకులకు మానసిక వ్యధను కలిగిస్తున్నారు.చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన స్థితిని ఎవరన్నా చెప్పినా, హాస్యోక్తిగా కొట్టి పారేయటం తగదు. ప్రభుత్వాలు తప్పకచర్యలు తీసుకోక తప్పదు. శ్రుతి మించిన రాగం,అపస్వరాల విజృంభణతో నానాయాగీ చేస్తున్న మాటనిజం! ఈ మధ్య ఎవరైనా హేతుబద్ధంగా చర్చల్లో పాల్గొనటానికి ప్రయత్నిస్తే హాహాకారాలు చేసే ఎదుటి డిబేటర్ పరిహాసపూర్వకంగా నవ్వటమే కాదు, కాసేపటికి బాల్లే ఆపు!పిచ్చిమాటలు కొనసాగిస్తే. తిట్ల దండకంప్రారంభిస్తాడు. బుద్ధిమంతుడు నివ్వెరపోయి, తలతిరిగి మరోమాటలేకుండా తలొంచుకొని డిబేట్ అయ్యేంతవరకూ నోరువిప్పడు.యాంకర్ కూడా అతన్ని మురికికూపంలోకి లాగేప్రయత్నంచేయడు, యాంకర్ అప్పటికే అందులో నిండా మునిగి ఉన్నాడు కనుక. ఆ వ్యకినతరువాత ఏ ఛానెల్‌లోనూ డిబేట్లలోనూ కనపడలేదు! బుద్ధిజీవులు హమ్మయ్య ఊ అని ఊపిరిపీల్చుకున్నారు!అతని నిష్క్రమణ అతనికే మేలు చేస్తుంది కాబట్టి! అవసరాన్ని మించిన హైరానా ఎందుకోసం ఈ డిబేటర్లకూ, డిస్కషన్ దారులకు అని సామాన్యుడు తలపోస్తాడు కానీ తలపండిన వారికే తెలియదు అందులోని మర్మం! తెలిసిన ఒక డిబేటర్‌ను అసలు రహస్యమేమిటో తెలుసుకుందామని అడిగినప్పుడు నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా? అని పాత సినిమా పాతాళాభైరవిలో కథానాయకుడిలా అడిగాడు, అడిగినవాడు మాట్లాడలేదు. ఎందుకైనా అతగాడి విరుపులకు, మెరుపులకూ వింత వింత శబ్దాలకు భయపడి నిశ్శబ్దాన్ని ఆశ్రయించి మౌనవ్రతాన్ని సాగించాడు. మౌనవ్రతాన్ని గర్వంగా స్వీకరించిన డిబేటర్ గొంతు సవరించుకొని ఆయన డిబేట్‌లో ధరించే వీరావతార రహస్యాన్ని సెలవిచ్చాడు. అఫెన్స్ బెస్ట్ డిఫెన్స్ ఎదుటి వాడు నా ప్రతిపక్ష పార్టీ వాడు, మొదట్లోనే మాటల్లో ఫెడీల్ మని మనం చరవకపోతే మనల్ని మరుక్షణమే చానబాదుతాడు. పాత రోజుల్లో డిబేట్లు ఊరేసిన మగాయాల్లాంటివి. ఎప్పుడో గాని మాగి రుచికెక్కవు! ఇప్పటి డిబేట్లు గుంటూరు మిరపకాయల్లాంటివి. నాలుక కొరకగానే రాలిపడిపోవాలి.మాటరాకుండా ప్రత్యర్థి గుడ్లు తేలేయ్యాలి. ఘాటు డిబేట్ రహస్యం అదే. హైపిచ్‌లో సందేశాన్ని ఇచ్చాడు. సీరియస్‌గా విషయం విశ్లేషణకు వస్తే సమాజాన్ని రెండుగా చీల్చేందుకు అన్ని వ్యవస్థలూ పని చేస్తున్నాయా అన్న సందేహం కలగక మానదు. మార్పు సహజం అని మంచి చెడులు ఆలోచించే వ్యక్తులు ఇంతకు మునుపు అనుకొనేవారు కానీ ప్రస్తుతం మార్పు స్వార్థంతో కూడుకున్నదిగా కనిపిస్తున్నది. వ్యక్తి స్వార్థం తాను పనిచేసే పార్టీ స్వార్థం ( రాజకీయాల్లో ఉంటే) ఉద్యోగంలో ఉంటే ఆ వ్యవస్థ స్వార్థంగా ప్రస్తుత మార్పు సూత్రాన్ని అన్వయించుకోక తప్పదు. అందుకనే ఇవ్వాళ చర్చల్లో పాల్గొనేవారు ఒకే రకమైన కోపాన్ని అసహనాన్ని తాను వ్యతిరేకించే పార్టీ మీదనో, వ్యక్తి మీదనో ప్రదర్శించినా, తాను పార్టీ మారితే అదే రకమైన వ్యతిరేకతను, అసహనాన్ని అదే మోతాదులో తన పాతపార్టీపైన కూడా ప్రదర్శించే నేర్పు ఉండాలి అని అతనూ అనుకుంటాడు. అతన్నికొత్తగా చేరుకున్న పార్టీ అనుకుంటున్నది. సీసాలు మారినా, సీసాల రంగు మారినా పాత రసాన్ని నింపటమే చేయాల్సిన కర్తవ్యం. ప్రస్తుత సమాజంలో నీవు అటో ఇటో ఉండక తప్పటం లేదు. మరోవిధంగా ఆలోచించే వారికి మరోమార్గంలేక మౌనంగా ఉండక తప్పటం లేదు. న్యూట్రల్‌గా ఉంటూ న్యూటాలిటీని సమర్థించ ప్రయత్నించటం అసాధారణ చర్యగా, ధైర్యంతో కూడుకున్నపనిగా శ్లాఘించకతప్పదు. అలాంటి వారికి సహకారం,సహాయం, దాదాపు దుర్లభం. కులం, మతం, ప్రాంతం, పార్టీ, సమర్థించుకోవటంవిధిగాపెట్టుకున్న ఈనవ సమాజంలో మంచి చెడుల బేరీజుకు విలువలేనట్లు కనిపిస్తున్నది. విలువల కంటే చర్చల్లో విరుపులు మెరుపులకే విలువనిస్తున్నారు. వాదనలు సమాజాన్ని చీల్చటానికే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చెన్నై హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న జస్టిస్ ఆనంద్ వేంకటేష్ ఒక పేపర్‌లో సమాజంలో పడిపోతున్న గౌరవాన్ని ఓపెన్ డైలాగ్‌ను తిరిగి తెచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలని రాయటం, అదీ ఉద్యోగంలో ఉంటే ఆ విలువైనమాటలు చెప్పటం చాలాసంతోషంతో పాటు, బాధ్యతను గుర్తుకు తెచ్చింది. వారే జే గార్ ఫీల్డ్ అనే ఫిలాసఫర్ హ్యారికను కూడా ఆవ్యాసంలో ప్రస్తావించారు. ఈ విధంగా సమాజం రెండుగా చీల్చటం మంచిది కాదని, అట్లాంటి చీలిక అన్నివైపులా ఆలోచనను పెంపొందించే ప్రక్రియను పూర్తిగా నాశనం చేసి, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆహెచ్చరికను ఉటంకించారు. అలాంటి అరమరికల్లేని, వినయంతో కూడిన మాటలతో ప్రత్యర్థులను సమానస్థాయిలో తోటిమానవులుగా శత్రువులుగా కాకుండా చర్చల ద్వారా సంభాషణల ద్వారా సంబంధం ఏర్పరుచుకోగలుగుతే ఆ చీలికను పోగొట్టి సమాజాన్ని ఒకటిగా చేయొచ్చు అని జేగార్ ఫీల్డ్ అభిప్రాయపడ్డారు. వాదనల ద్వారా, ఆవేశకావేషాల ద్వారా సమాజానికి మేలు జరగదు.ప్రజాస్వామ్యంలో చర్చలూ, వాదనలు అవసరమే కానీ ఆవాదనలూ, ఆవేశాలూ,సమాజాన్ని నిలువునా చీల్చడానికి కానేకాదు. ఆ ఎరుక ప్రతివారికీ ముఖ్యంగా ప్రజాప్రతినిధులకూ,రాజకీయ నాయకులకూ ఉండకతప్పదు. 'నేను గౌరవ ప్రదంగా నా అంగీకారాన్ని తెల్పుతున్నాను' నేను నీతో విబేధించినా,నీ అభిప్రాయాన్ని గౌరవిస్తాను అన్న ఏకైక సిద్ధాంతం మీద ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్య మనుగడనే దెబ్బతీసే వాదనలూ,చర్యలూ ఎందుకు? వ్యక్తి, వ్యవస్థల, పార్టీల స్వార్థానికా? కానేకాదు.ప్రజాప్రయోజనానికి అందరి అభిప్రాయాలవసరం.అభిప్రాయాలు వ్యక్తపర్చటానికే చర్చలూ!వాదనలూఅవసరం.బంధాలు తెంపుకోటానికి కాదు. •

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

5_5.qxd 12/2/2025 12:58 AM Page 1



ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఎయిడ్స్ పట్ల అవగాహన

**ఒంగోలు, ప్రభాతవార్త**







ఎయిడ్స్ పట్ల అవగాహనతోనే ఈ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించగలమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రితో పాటు ఎంపీ మాగుంటశ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి.రాజా బాబు, స్థానికఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.సుమారు 700 మందితో ప్రకాశం భవనం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని అతిధులు జెండా ఊపి,గాలిలోకిబెలూన్లు వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నివారణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల గణనీయంగా కేసులు తగ్గాయి అన్నారు. సమాజం నుంచి ఈ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి సంక్రమణ, వ్యాప్తిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్జీవో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షరీఫ్, ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.

## మార్కాపురం జిల్లా ప్రకృతి, చారిత్రక సౌందర్యాల సమ్మేళనం

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కు పెరగనున్న సందర్భంలో ప్రకాశం జిల్లా నుంచివిభజించిఏర్పాటు చేస్తున్న మార్కాపురం జిల్లా ఒక ప్రత్యేక భౌగోళిక సాంస్కృతిక గుర్తింపును పొంద నుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదించిన ఈ కొత్త జిల్లాయర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు రెవెన్యూ డివిజన్లను కలుపుతూ 11లక్షల72వేల జనాభాతో ఏర్పడుతుంది. మొత్తం21 మండలాలు అంటే యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల, హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెద్దచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మార్కాపురం జిల్లాలో చేరనున్నాయి. ఈ ఏర్పాటు కేవలం పరిపాలన సౌలభ్యం కాకుండా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు ఇస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే భౌగోళిక వైవిధ్యం అడవి ప్రాంతాలు, చారిత్రక ఆలయాలు, వ్యవసాయ ప్రత్యేకతలు ఇవి మార్కాపురం జిల్లాను ఒక ప్రత్యేక గుర్తింపుదగినవిగా చెప్పవచ్చు. ప్రకాశం జిల్లా మొత్తం 14,322 చ కిమీ విస్తీర్ణంలో 13.86శాతం సుమారు 4.42లక్షల హెక్టార్లు అడవి ప్రాంతం కలిగి ఉంది. కొత్త మార్కాపురం జిల్లా ఈ విస్తృత నల్లమల అడవుల మధ్య భాగాన్ని కలిగి ఉంటుంది. యర్రగొండపాలెం, గిద్దలూరు, అర్ధవీడు, కంభం, దోర్నాల, పుల్లలచెరువు మండలాల్లో నల్లమల శ్రేణులు విస్తరించిఉన్నాయి. ఈ అడవులు జిల్లా విస్తీర్ణంలో 40-50 శాతం సుమారు(2-2.5 లక్షల హెక్టార్లను కలిగి ఉండవచ్చని అంచనా) ఈ ప్రాంతం ఎత్తైన కొండలు,రాతి మట్టితో కూడిన మైదానాలు, తక్కువ గుండ్రు చెట్లతో కూడిన జంగిల్‌తో కూడినది. నందికనుమ, మంబల కనుమ, వంటి ద్వారాలు ఈ ప్రాంతాన్ని కర్నూలు, బలారి జిల్లాలతో ముడిపెడతాయి. ఈ జిల్లాఏర్పాటు తగిన సౌకర్యం, భౌగోళిక సమీపత పరిపాలన సులభత కోసమే. మార్కాపురం జిల్లా మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్‌లు కలిపి ఏర్పడుతుంది. ఈ జిల్లాలో యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటాయి. జనాభా సుమారు 11 లక్షల 42 వేలు, మార్కాపురం జిల్లా ప్రకాశం జిల్లా పశ్చిమ, ఉత్తమ - పశ్చిమ ప్రాంతాల్లో విస్తరిస్తుంది. పునర్వ్యవస్థీకరించబడిన ప్రకాశం జిల్లా(ఒంగోలు) (తూర్పు), పశ్చిమం నంద్యాల జిల్లా, కర్నూలు ప్రాంతం, ఉత్తరం పల్నాడు జిల్లా గుంటూరు ప్రాంతం, దక్షిణం నెల్లూరు జిల్లా(కందుకూరు ప్రాంతం కానీ కందుకూరు మండలం ప్రకాశంలో చేర్చబడింది) మొత్తం విస్తీర్ణం సుమారు 5 వేల నుంచి 6 వేల చ.కి.మీ లు.

### ప్రకృతి భూభాగం :

జిల్లా పశ్చిమ భాగాల్లో నల్లమల హైల్యాండ్స్‌తో కూడిన అడవులు ఉన్నాయి. ఇవి గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో విస్తరించాయి. మొత్తం అడవి ప్రాంతం 30శాతం పైగా ఉంటుంది. ఎర్రరంగు మట్టి(రెడ్ సాయిల్) కంటిరా భూములు, అల్లగింపు మైదానాలు ఉన్నాయి. కృష్ణానది ఉత్తర భాగంలో ప్రభావం. స్థానిక చెరువులు ముఖ్యంగా యర్రగొండపాలెం ప్రాంతంలో. వర్షాకాలంలో వరదలు, వేసవిలో కరువు సమస్యలు. నల్లమల కొండల్లో చెంచు గిరిజనుల ఆవాస ప్రాంతాలు,నల్లమల ఈ గిరిజనులు దశాబ్దాలుగా నివసిస్తున్నారు. జిల్లాలోని దోర్నాల,అర్ధవీడు, గిద్దలూరు, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో వారి సంస్కృతి జీవన విధానం ప్రత్యేక ఆకర్షణ. ఈ ప్రాంత విస్తీర్ణం సుమారు 1లక్ష 15వేల హెక్టార్లు. గిరిజన అభివృద్ధికి కొత్త జిల్లా ఏర్పాటు ఒక అవకాశంగా మారవచ్చు. కృష్ణానది తలపై ప్రవహిస్తున్నట్లు అనేది ఒక భాష. అలంకారం ప్రకృతి అలసినట్టు కాని ఈ ప్రాంతంలో కృష్ణ ప్రధానంగా ప్రవహించదు. అడవుల పైభాగం నుంచి నాగార్జున సాగర్ కృష్ణానదికి చేరుతుంది. రాష్ట్ర ఏర్పాటు నుంచి ఈ ప్రాంతం మెట్ట ప్రాంతంగానే మిగిలిపోయింది. వర్షా కాలంలో మంచి వర్షాలు ఉండవు. వేసవిలో ఎండలు మండుతాయి. భూగర్భ జలం పూర్తిగా అడుగంటుతుంది. మార్కాపురం మండలంలో నీటి స్థాయి 67మీటర్లకు పడిపోయింది. ఇది జలసంక్షోభానికి దారి తీస్తుంది. పట్టణాలు, పల్లెలు తాగునీటి కోసం తాగునీటి కోసం ఆధార పడడం పెరిగింది. మార్కాపురం జిల్లా చారిత్రాతక ఆలయాల్లో కూడింది. యర్రగొండపాలెం నుండి వేణుగోపాలస్వామి ఆలయం, విజయనగర కాలం 16వ శతాబ్దంలో నిర్మితమైంది. కృష్ణుడి వేణుగోపాల రూపాన్ని ప్రదర్శిస్తుంది. ఎర్ర నేలలు ఈ ప్రాంతానికి ప్రత్యేకత. మార్కాపురం, పొదిలి, యర్రగొండపాలెం, కొనకనమిట్ల, కనిగిరి మండలాల్లో మామిడి, అరటి, బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, ఉల్లి తోటలు, ప్రసిద్ధి. ఈ నేలల పండ్లు, కూరగాయలకు అనుకూలం. జిల్లా వ్యవసాయ ఆదాయంలో 60శాతం ఇవే. మార్కాపురం జిల్లా ఏర్పాటు పరిపాలన సౌలభ్యం మాత్రమే కాకుండా ఏకో టూరిజం హెరిటేజ్ టూరిజం వ్యవసాయ రంగానికి కొత్త రంగాన్ని తెరుస్తుంది. నల్లమల అడవులు చారిత్రక ఆలయాలు, ఎర్రనేల పండ్ల తోటలు, ఇవి ప్రజలకు ఆర్థిక బలోపేతాన్ని ఇస్తాయి.కానీ జలసంక్షోభం,అడవి సంరక్షణ,రోడ్ల అభివృద్ధి వంటి సవాల్‌ను అధిగమించాలి. ఈ జిల్లా ఏర్పాటు ప్రజల మధ్య అయితే ఇది రాష్ట్ర అభివృద్ధికి మరో మైలు రాయిగా మారుతుంది. ప్రభుత్వం ప్రత్యేకతను రచించుకుంటూ ప్రజలకు అవకాశాలు సృష్టిస్తే మార్కాపురం ఒక మోడల్ జిల్లాగా మారవచ్చు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

**- మంత్రి స్వామి, మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ సత్య, ఎమ్మెల్యే జనార్ధన్**

**- అట్టహాసంగా వల్లూరమ్మ ఆలయ ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**టంగుటూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**





జిల్లాలోని ప్రముఖ ఆలయమైన మండలంలోని వల్లూరులో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో నూతనంగా వల్లూరమ్మ ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారందరిని వారు అభినందించారు.తొలుత వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి రమేష్‌బాబు, ఆలయ సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఉడా చైర్మన్, జనసేన నాయకులు షేక్ రియాజ్, టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ పారిశ్రామిక వేత్త బెల్లం జయంతిబాబు, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ శ్రేణులు భారీగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతిలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, డిసెంబర్ 1 ,ప్రభాతవార్త**



ఒంగోలులోని పీవీఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శిటీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొన్నారు. మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అభివృద్ధిలో ఆయన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, నాయకులు ఉన్నారు.

# చిరస్మరణీయులు మజీ ఎంపి సుబ్బరామరెడ్డి

**- ఒంగోలులో ఘనంగా మాజీ ఎంపి మాగుంట సుబ్బరామిరెడ్డి 30 వ వర్ధంతి వేడుకలు**

**- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్ ,డోలా స్వామి ,కలెక్టర్ ,ఎస్పీ ,ఎమ్మెల్యే దామచర్ల ,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు**







**ఒంగలు - ప్రభాతవార్త**

దాతృత్వ గుణం, అభివృద్ధి,సంక్షేమంతో స్వర్గీయ మాగుంట సుబ్బరామ రెడ్డి ప్రకాశం జిల్లాకు విశేష సేవలు అందించారు అని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,గొట్టిపాటి రవికుమార్ అన్నారు.దివంగత పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామ రెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒంగోలు పీవీఆర్ బాలుర గ్రౌండ్ వేదికగా జరిగిన సంస్మరణ,అన్న సంతర్పణ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకుఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,వారి తనయులు మాగుంట రాఘవ రెడ్డి నికిల్ రెడ్డి స్వాగతం పలికారు.అనంతరం సుబ్బరామ రెడ్డి,పార్వతమ్మ,రత్నం చిత్ర పటాలకు పూలమాలలు వేసి అతిథులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు అధ్యక్షత వహించారు.మాగుంట కుటుంబంతో దామచర్ల కుటుంబానికి మంచి సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు.సుబ్బరామ రెడ్డి మరణఅనంతరం నేటికి 30 ఏళ్లు గడుస్తున్న ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాగుంట శ్రీనివాసులురెడ్డి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు.30ఏళ్లగా జిల్లాలో సేవలు అందిస్తున్న మాగుంట కుటుంబం రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు.కందుకూరు ప్రాంతంలో ఉన్న త్రాగునీటి ఇబ్బందిని తీర్చిన మహోన్నత వ్యక్తి సుబ్బరామ రెడ్డి అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వర రావు అన్నారు. పెరల్ డిస్టలరీ ఏర్పాటు చేసిన కందుకూరు ప్రాంత ప్రజలకు ఉపాధిని కల్పించారు అని తెలిపారు.కనిగిరి ప్రాంతానికి రైలు మార్గం అవసరం గుర్తించి అప్పట్లోనే మాగుంట సుబ్బరామ రెడ్డి అందుకు రూపకర్త చేశారు అని గుర్తు చేశారు.ఆయన ముందు చూపు వలనే నేడు కనిగిరికి రైలు మార్గం వచ్చిందని అన్నారు.రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవలో ఉన్న వ్యక్తి సుబ్బరామన్న అని ఎర్రగొండ పాలెం సమన్వయకర్త ఎరిక్షన్ బాబు తెలిపారు.ప్రజాసేవ పరమవదనంగా పని చేసిన మహనీయులు సుబ్బరామరెడ్డి అని కొనియాడారు.ప్రజా సేవలో ఉన్న మాగుంట కుటుంబం నుంచి ఎంత చెప్పిన తక్కువే అని ఉడా చైర్మన్ షేక్ రియాజ్ అన్నారు.జిల్లా ప్రజల మన్నలను పొందిన ఏకైక కుటుంబం మాగుంట కుటుంబం అని జిల్లా ప్రజలు అందరూ వారికి తోడ్పాటుగా ఉండాలని కోరారు.విద్య, వైద్యం తోపాటు అభివృద్ధి నీ కోరుకునే కుటుంబం మాగుంట కుటుంబం అని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.రాజకీయంతో పాటు ప్రజా క్షేత్రంలో ఎంతోమందికి సుబ్బరామ రెడ్డి ఆదర్శంగా నిలిచారు అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.ప్రజా సేవలో ఉన్న మాగుంట కుటుంబాన్ని ప్రజలందరూ ఆదరించాలి అని పిడిసిసిబ్యాంక్‌చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య అన్నారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ గారు, కనిగిరి శాసనసభ్యులు శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు, గిద్దలూరుశాసనసభ్యులు శ్రీముత్తుములఅశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ శ్రీ గూడూరు ఎరిక్షన్‌బాబు ,కందుకూరు శాసన సభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పర్చూరు శాసనసభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు , దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మీ ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య ఆంధ్ర రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూకసాని బాలాజీ కార్యకర్తలు,మాగుంట అభిమానులుపాల్గొన్నారు.మేయర్ గంగాడ సుజాత,ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు,కందుల రామిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్,మంత్రి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సేగ్గేం శ్రీనివాసరావు, టివి. శ్రీరామ మూర్తి, తాతాప్రసాద్, అయినబత్తిన ఘనశ్యామ్,కుప్ప రంగసాయి,బెల్లం సత్యం,ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూచిపూడి శరత్‌బాబు,కృష్ణారెడ్డి,నగర డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సరస్వతి కళాశాల చైర్మన్ రమణరెడ్డి,టిడిపినగర అధ్యక్షులు బండారు మదన్‌తోపాటు కూటమి నాయకులు మాగుంట అభిమానులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట

**- పింఛన్‌ల అమలులో దేశంలోనే ఎపిది అగ్రస్థానం**

**- మంత్రి గొట్టిపాటి**







**అద్దంకి , డిసెంబరు 1, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మైలవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఏలేశ్వరవారిపాలెంలో ఎన్‌టిఆర్ బరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఇంటింట పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలను ప్రభుత్వ పథకాలన్నీసకాలంలోఅందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష ఎనిమిదివేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.సంక్షేమ పథకాలఅమలులో కేరాఫ్‌గా సిఎం చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎపిలో 65 లక్షల మందికి ఎన్‌టిఆర్ బరోసా పెన్షన్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం గ్రామంలో సబ్సిడీపై రైతుకు ట్రాక్టర్‌ను అందజేశారు. 90శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను కూడ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎస్.సి.,ఎస్‌టి, రైతులకు 100శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లును అందిస్తున్నట్లు వివరించారు.

### విద్యను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం :

కూటమి ప్రభుత్వంలో విద్యామంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో విద్యను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ప్రవేటు విద్యకు ధీటుగా డిఎస్‌సి ద్వారా 16300మంది వెల్ క్వాలిఫై టీచర్లను నియమించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా విద్యకు విద్యార్థులు దూరం కాకుండా సుదూరప్రాంతాలనుండి పాఠశాలలకు వచ్చేందుకు, రాకపోకలలో తల్లిదండ్రులపై ఆధార పడకుండా, అటు బాలికలు, ఇటు బాలురను కూడ విద్యలో ప్రోత్సహించేందుకుపలువురు దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో 5300మందికి ఉచిత సైకిళ్ళును అందించినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 162 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళును మంత్రి అందజేశారు. మధ్యాహ్నం భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. సైకిళ్ళు ఉచితంగా సమకూరుస్తున్న ఎన్‌ఆర్‌ఇడిసిఎపి, అసిస్ట్ సంస్థలను మంత్రి ఈ సమావేశంలో ప్రత్యేకంగా అభినందించారు. ఆయా కార్యక్రమాలలో పలువురు అధికారులు,కూటమినేతలు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేకంగా విద్యార్థినీ తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి,డ్రగ్స్ అరికట్టాలి

**- డ్రగ్స్ ముఠా వాళ్ళను వెంటనే అరెస్టు చేయాలి**

**- పెంచలయ్య కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలి - డీవైఎఫ్ఐ డిమాండ్**

**దర్శి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**




నెల్లూరు డీవైఎఫ్ఐ నగర్ యువ నాయకులు పెంచలయ్య ను హతమార్చిన గంజాయి ముఠా వాళ్ళను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి పెంచలయ్య కుటుంమానికి రూ.50లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దర్శి గడియారస్తంభం సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీడీవైఎఫ్ఐ నాయకులు సందు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంజాయి మాఫియా చేతిలో హత్య గావించబడిన యువజన ప్రజా కళాకారుడు పెంచయ్యల మృతికి కారకులైన వారిని అరెస్టు చేయాలని అన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లా డీవైఎఫ్ఐ నాయకుడిని హతమార్చిన గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. పెంచలయ్య కుటుంబానికి రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయు మండల అధ్యక్షులు షేక్ కాలేభాష మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు తాండవ రంగారావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్ జెసిపాల్, ప్రజా సంఘాల నాయకులు చిట్ల ఆదినారాయణ, మారంరెడ్డి, యలమందరెడ్డి, గర్నెపూడి జాన్, డీవైఎఫ్ఐ నాయకులు షేక్ నాయబ్ రసూల్, ఏడుకొండలు, కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జబ్బును అసహ్యించుకోండి జబ్బు పడ్డ వ్యక్తిని కాదు

**వేటపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీ కార్యాలయం నందు మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షవర్ధన్ ఆదిత్య ముఖ్య అతిధిగా విచ్చేసి ఎయిడ్స్‌కు సరైన మందులు వాడితే జీవితకాలాన్ని ఎలా పెంచుకోవచ్చునో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ రిటైనర్ అడ్వకేట్ ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ బాధితులను సామాజికంగా బహిష్కరించడం సామాజిక నేరమనిజబ్బును అసహ్యించుకోవాలిగాని జబ్బు పడ్డ మనిషిని కాదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే.రాణి, పీఎల్‌వీ ఎస్‌డీ మతీన్, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాన సంఘంకు బియ్యం బస్తా అందజేసిన హరిశెట్టి

**చీరాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్‌నందు వాకింగ్ సభ్యుడు మురహరిశెట్టి శివ అచ్యుతరావు పెళ్లి రోజు సందర్భంగా చీరాల, పేరల దీన జన సేవా అన్నదాన సంఘంనకు ఒక బస్తా బియ్యం, శ్రీకృష్ణ గోశాల వారికి గోవుల పోషణ నిమిత్తం రూ.2వేలు నగదు అందజేశారు. సభ్యులకు డ్రైఫ్రూట్స్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, రామకృష్ణ, శేషసాయి,మధు,పుల్లయ్యనాయుడు,రమేష్, రామబ్రహ్మం సాంబశివరావు,శ్రీనివారావు, లింగేశ్వరరావు, శ్రీకృష్ణ ప్రసాద్, జీవై ప్రసాద్, చలపతి వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# మాగుంటకు కరణం ఘన నివాళి



**బల్లికురవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సోమవారం వారి నివాసానికి వెళ్లి మాగుంట చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాగుంట ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చేసిన సేవలను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఆయన వెంట ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల సత్య



**జరుగుమల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని స్వయానా తమ చేతుల మీదుగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలియజేశారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రం సంవత్సరానికి 35 వేల కోట్ల రూపాయల పింఛన్లకి ఖర్చు పెడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపరిశీలకులు అడక స్వాములు, మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు పోటు పెద్దబాబు, ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, పూర్ణ, మాల్యాద్రి, కొండలరావు, దావీదు, స్థానిక మండల, గ్రామ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**మార్టూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
గీతా జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రాజుపాలెం గ్రామంలోని పేదలకు జాష్టి సాంబశివరావు ఆర్థిక సహకారంతో 100కు పైగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్టార్‌ని కట్టేక్రమంలో కరెంటు షాక్‌కు గురై

## ఇద్దరు వ్యక్తులు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



**త్రిపురాంతకం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని కొత్త అన్నసముద్రం గ్రామంలో ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పర్వదినంలో భాగంగా నవంబర్ 25నుండే ప్రతి గ్రామంలో స్టార్‌ని రంగు రంగుల అలంకరణతో, విద్యుత్ లైట్లు పొదిగించి ఎంతో సుందరంగా తయారు చేసి కూడలిలో ఎత్తుగా నిర్మించుకొని ముందుగానే సెమీ క్రిస్మస్ చేసుకోవడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే కొత్త అన్నసముద్రం గ్రామంలో గ్రామస్థులు కలసి స్టార్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదవుశాత్తు విద్యుత్ షాక్ గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. చనిపోయిన వారు పచ్చిగోళ్ళ విజయ్ కుమార్(35)కు ఇద్దరు పిల్లలు,ఈర్నపాటి దేవయ్య(40)కు ఒక పాప. ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలైనారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ శివ బసవ రాజ్ తన సిబ్బందితో వెళ్లి విచారణ చేసి కేసు నమోదుచేసి, గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు.

## విశ్వ హిందూ పరిషత్ త్రిపురాంతకం వారి ఆధ్వర్యంలో భగవత్ గీతపై అవగాహనా ర్యాలీ



**త్రిపురాంతకం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
గీతా జయంతి సందర్భంగా మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషద్ వారు భగవత్ గీతపై అవగాహన ర్యాలీ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ముని మల్లిఖార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీని ఆంజనేయస్వామి దేవస్థానం నుండి బ్రహ్మం గారి గుడి వరకు నిర్వహించారు. ఈ క్రమంలో అక్కడక్కడా జనసందోహం మధ్య గీత యొక్క సారాంశం వారికి వివరిస్తూ, భగవత్ గీతాను చదవాలి, గీతాను సారంగా నడవాలి అనే నినాదలు చేసుకుంటా ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రాఘవులు, గురుస్వామి, సునీల్, రవణారెడ్డి, హనుమంతరావు, శివప్రసాద్, రమేష్, సుబ్రహ్మణ్యం, పెద్దపూర్ణయ్య, శ్రీను, మహిళామణులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**మార్కాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించే లక్ష్యంతో డాక్టర్ అలీబెగ్ స్థాపించిన విద్యాసంస్థలు విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నాయి. అలాగే ఆయన స్థాపించిన మీర్జా షంషీర్ అలీబెగ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణను సంపాదిస్తున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మార్కాపురం టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రఫీ, టౌన్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ అయూబ్ అలీలు డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జోనల్ ఇంచార్జి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**గిద్దలూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ జోనల్ ఇంచార్జి ప్రకాశము జిల్లా పర్యటన సందర్భంగా ఒంగోలు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయములో జరిగిన ఆత్మీయ సమావేశంలో గిద్దలూరు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీకి తిరుపాలు రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ సెగ్గం శ్రీనివాసులు,మాజీ జిల్లా అధ్యక్షులు పి వి శివారెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు శిరసన గండ్ల శ్రీనివాసులు ,జిల్లా కార్య వర్గ సభ్యులు,అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## రాచర్ల డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఓవికె శ్రీనివాస్ కుమార్

**రాచర్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త**
రాచర్ల డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఓవికె శ్రీనివాస్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా ఆయన పదోన్నతి పొందారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి బొకే అందజేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు కార్యాలయ సిబ్బంది, తదితరులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ వెంకటేష్ జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్, స్థానిక కార్యదర్శి ఎంవి నాయక్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రకటనతో చిగురించిన ఆశలు

### - 18 ఏళ్లుగా అర్ధంతరంగా నిలిచిన 2వేల ఇళ్ల కల

### - మౌళిక వసతుల లేమితో నిలిచిపోయిన ఇందిరమ్మ పేజ్-1, 2 గృహాల భవితవ్యం



**మార్కాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణ శివారులోని చెన్నరాయనిపల్లి సమీపంలో 2007లో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ పేజ్-1, పేజ్-2 గృహ నిర్మాణ పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. సుమారు 2వేల నిరుపేద కుటుంబాలకు రెండు సెంట్లకుపైగా స్థలాలు కేటాయించినా, కాలనీలో ప్రధాన రహదారి, తాగునీరు, డ్రైనేజ్, సంపూర్ణ విద్యుత్ వంటి కనీస మోళిక సదుపాయాలు లేకపోవడంతో నిర్మాణాలు 18ఏళ్లుగా అర్థాంతరంగా నిలిచిపోయాయి. కొన్ని కుటుంబాలు మాత్రమే ఇళ్లు పాక్షికంగా నిర్మించి నివశిస్తున్నారు. సొంతింటి కల, మొండి గోడలు, బురద రోడ్ల మధ్య వేలాది కుటుంబాల పోరాటం, గృహనిర్మాణ శాఖ మొదట్లో లబ్ధిదారులను నిర్మాణాలు ప్రారంభించమని ప్రోత్సహించినా, కాలనీలో సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలామంది పనులు ఆపేశారు. 2019లో కొత్త ఇళ్ల మంజూరుతో కొంతమేర నీటి పైపులైన్, విద్యుత్ లైన్ వేసినా, రోడ్లు మాత్రం ఇంకా కలగానే మిగిలిపోయాయి. వర్షం వస్తే కాలనీ మొత్తం బురద గుంటలు, జారుడు మార్గాలతో నరకయాతనగా మారుతుంది. స్థలాలు ఇచ్చారు కానీ రోడ్డు లేదు, నీళ్లు లేవు, ఇళ్లు ఎలా కట్టుకుంటామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కందుల వద్దకు పలుమార్లు విజ్ఞప్తులు, నివేదికలు వెళ్లినా రోడ్డు పనులు మొదలు కాలేదు. కాలనీ వాసులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డికి సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే కాలనీని పర్యటించి, సంబంధిత శాఖలకు సమగ్ర నివేదిక పంపించినట్లు ప్రజలకు భరోసా ఇచ్చారు. అయినప్పటికీ కాలనీకి అత్యవసరమైన ప్రధాన రహదారి నిర్మాణం మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. రెండు బోర్లు, ఒక ప్రధాన రహదారి ఉంటే వేలాది మంది వెంటనే ఇళ్లు కట్టుకుంటారని లబ్ధిదారులు చెబుతున్నారు. 1కి.మీ ప్రధాన రహదారివేస్తే 2వేలు ఇళ్లు క్షణాల్లో రూపుదిద్దుకునే అవకాశం. మార్కాపురం జిల్లా ప్రకటనతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. చెన్నరాయనిపల్లి నుంచీ కాలనీ వరకు కేవలం 1కి.మీ ప్రధాన రహదారి నిర్మిస్తే, అక్కడ 2వేల ఇళ్ల కాలనీ క్షణాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. మార్కాపురం పట్టణంలో భూమి ధరలు అత్యంత ఎక్కువగా ఉండటంతో సాధారణ ప్రజలు ఇల్లు కట్టుకోవడం అసాధ్యమని అలాంటి పరిస్థితుల్లో పేదలకు ఇచ్చిన ఈ భారీ లే అవుట్ అభివృద్ధి అయితే, జిల్లా కేంద్రంలోనే అతి పెద్ద కాలనీల్లో ఒకటిగా ఎదిగే అవకాశం ఉంది.ప్రభుత్వాలు ఇళ్లు మంజూరు చేయడం మాత్రమే కాదు, ముందుగానే మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలు ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రభుత్వ ధ్యేయం నెరవేరాలి అంటే ముందుగా సదుపాయాలు, తర్వాత ఇళ్లు అన్నది పాటించాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. జిల్లా ప్రకటన తరువాత అయిన కాలనీ రూపురేఖలు మారతాయేమో చూడాలి. కాలమే సమాధానం చెప్పాలి.

## కొమరోలులో పెన్షన్ పంపిణీ చేసిన ఎం సంజీవరెడ్డి



**కొమరోలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం కొమరోలు సొసైటీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, టిడిపి నాయకులు వీరంరెడ్డి శంకర్ రెడ్డిలు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి ఆదేశాల మేరకు కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వెంట పీడీఓ జనార్దనరెడ్డి, ఏపీ ఎన్జీవో గిద్దలూరు తాలూకా ఉపాధ్యకులు ఆకుల శ్రీను, నీటి సంఘం అధ్యక్షులు వీరంరెడ్డి శివరాంరెడ్డి, పి లక్ష్మీనరసయ్య, మాజీ సర్పంచి తిరుమలరెడ్డి,పూలకుర్తి సుబ్బారాయుడు, ఏం రమణారెడ్డి, పోలేబోయేన సునీల్, మాదాల పుల్లయ్యపాల్గొన్నారు.

# ర్యాలీని జయప్రదం చేయాలి

**కొమరోలు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9గంటలకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.కొమరోలు మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రతిఒక్కరూ ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గోనాలని బోనేని వెంకటేశ్వర్లు తెలిపారు.

# కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - గిద్దలూరు కాపు సంఘ అధ్యక్షుడిగా కమతం శ్రీనివాసులు

**గిద్దలూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త**
గిద్దలూరు మండల కాపు సంఘం అధ్యక్షుడిగా కమతం శ్రీనివాసులు నియమితులయ్యారు. పట్టణంలోని కాపు సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘ సభ్యులు సంఘ అధ్యక్షునిగా కమతం శ్రీనివాసులుని, కార్యదర్శిగా గుడుగుంట్ల నరసింహారావుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కమతం శ్రీనివాసులు మాట్లాడుతూ కాపు కులస్తుల ఆర్థిక, సామాజిక, ఎదుగుదలకు, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. దీంతోపాటు కాపు సంఘం బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరంకాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కమతం శ్రీనివాసులును పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**రాచర్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
మండలంలోని రాచర్ల, జేపీ చెరువు, గుడిమెట్ట, ఎడవల్లి, సత్యవోలు, ఒద్దుల వాగుపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూతులను సోమవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి పరిశీలించారు. బూత్‌లకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులు అడిగి తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కె యోగానంద్, రామాపురం సొసైటీ చైర్మన్ భవనం పుల్లారెడ్డి, గుడిమెట్ట సర్పంచ్ రెడ్డి కాశిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, నాయకులు ముత్తుముల రాజశేఖర్ రెడ్డి, దూదేకుల సయ్యద్ మియా, అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇరగన బోయిన గోపి, ఎలకపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ద్విత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొమరోలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ద్విత్వా తుఫాను పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాని కొమ్ము సత్యం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తుఫాన్ ప్రభావంపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అందుబాటులో ఉండాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో జెసి చెన్నారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫానుతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్



**కంభం, డిసెంబరు 1 ప్రభాతవార్త**
దిత్వా తుఫాను పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తుఫాను ప్రభావం మన ప్రాంతంలో మరో నాలుగు రోజుల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నందున రైతులెవరు వరి పంటను కోయవద్దని మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన కంభం మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో వరి పొలాలను పరిశీలించారు. తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు తొందరపడి ఎవరు పంటను కోయవద్దని తుఫాను తగ్గిన తర్వాతనే పంట కోతలు చేపట్టాలని తెలియజేశారు. బాలాజి నాయక్ వెంట మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి

### - ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేశ్వరరావు



**మార్కాపురం, డిసెంబరు 1, ప్రభాత్వవార్త**
రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు సూచించారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో ఆయన శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో చిన్నపాటి లోపాలు కూడా పెద్ద సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి లైన్‌మన్, ప్రతి విభాగం అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు కూడా చేపట్టాలని సూచించారు.డిప్యూటీ ఇంజనీర్ శీయా నాయక్ మాట్లాడుతూ ప్రజలతో స్నేహభావం పెంపొందించుకోవడం, సమస్యలపై వారికి ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అన్నారు. విధుల్లో బాధ్యత, క్రమశిక్షణ పాటిస్తూ విభాగానికి మంచి పేరు తేవాలని సిబ్బందిని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.సియా నాయక్, మార్కాపురం టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ యశోద, మార్కాపురం రూరల్ ఏఈ వై నాగేంద్ర, తర్లపాడు మండల ఏఈ ఎన్ హనుమ నాయక్, దోర్నాల మండల ఏఈ బోడ భీమ నాయక్, విద్యుత్ సిబ్బంది, లైన్ స్టాఫ్, టెక్నీషియన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**మార్కాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని శివాజీ నగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జక్కి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు విజయరావు నరసింహారావు, పిచ్చయ్య, శ్రీను, ఎలిశెట్టి భరత్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ

### - మార్కాపురంలో భారీ స్పందన




**మార్కాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త**
వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి నిరసనగావైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటిసంతకాల సేకరణ కార్యక్రమంకు మార్కాపురం నియోజకవర్గంలో విశేషస్పందన లభించింది.17వ బ్లాక్ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు 1000 సంతకాలు సేకరించి, వాటిని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ సలీంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 17వ బ్లాక్ ఇంచార్జ్ షేక్ కరీముల్లా, వార్డు అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, పటాన్ సల్మాన్ ఖాన్, సోషల్ మీడియా ఇంచార్జ్ షేక్ కరీముల్లా, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన భవనం పుల్లారెడ్డి



**రాచర్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లను రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ భవనం పుల్లారెడ్డి సోమవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులి దాడిలో గేదె దూడ మృతి



**రాచర్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
చిరుతపులి దాడిలో గేదె దూడ మృతి చెందిన సంఘటనమండలంలోని అనుములపల్లి గ్రామ సమీపంలో లింగమయ్య కొండ వద్ద జరిగింది. అనుములపల్లి గ్రామానికి చెందిన గేదెలను మేపుకునేందుకు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు (వంతుల వారీగా) గ్రామ సమీపంలోని లింగమయ్య కొండ ప్రాంతం రంగస్వామి దేవుడి భూముల్లోనికి వెళ్లారు. అక్కడ గేదెలు మేపుతుండగా చెట్ల పొదల్లో దాగివున్న చిరుతపులి గేదెలపై దాడి చేయడంతో గ్రామానికి చెందిన యామ భాస్కర్ కు చెందిన గేదె అక్కడికక్కడే మృతిచెందగా ఉదయగిరి వీరయ్యకు చెందిన గేదె గాయపడింది. ఈ సంఘటన సోమవారం ఉదయం 11గంటల ప్రాంతంలో జరిగింది. గేదెల కాపరులు జరిగిన విషయాన్ని గ్రామంలో తెలియజేయడంతో గ్రామ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి



**రాచర్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని దానిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకట రామిరెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా అనుమలవీడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ భాను కుమార్ రెడ్డి వారి సిబ్బంది రాచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అపోహలు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వై రంగనాయకులు, ఎం ప్రసాద్ వీర కుమారి, లక్ష్మి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, డిసెంబరు 1 ,ప్రభాతవార్త**
ఒంగోలులోని కలెక్టర్ భవన్‌లో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజాబాబును గిద్దలూరు శాసనసభ్యుల ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన గిద్దలూరు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల గురించి కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన వెంట యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# నేడు నాగిరెడ్డి పల్లెలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల, నాగిరెడ్డి పల్లె ఫీడర్లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 9గంటల నుండి, సాయంత్రం 6గంటల వరకు ఆర్డీఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుందని కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం

## - మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి



**హనుమంతునిపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు వరమని మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సూచనల మేరకు సోమవారం మండలంలోని వాలిచర్ల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆల బసవయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి ప్రజల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు అదే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయించి ఆదర్శంగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య



**హనుమంతునిపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సూచనల మేరకు సోమవారం మండలంలోని నల్లగండ్ల గ్రామ పంచాయతీలో గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్యాదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు యేంద్లూరి అశోక్, పెన్షన్ దారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్



**హనుమంతునిపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్వా రంగ సాయి యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం సోమవారం మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య, బూత్ కన్వీనర్ యలనాటి బలరాం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పండుగలా పింఛన్ల పంపిణీ

## - ప్రజా సంక్షేమమే దిశగా ముఖ్యమంత్రి కృషి

## - లబ్దిదారులకు పింఛన్ల పంపిణీలో పోట్ల గోవిందు



**పుల్లలచెరువు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలా కొనసాగింది. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని సిద్దన్నపాలెంలోని సద్దెనపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ పోట్ల గోవిందు హాజరై ప్రతి ఒక్క లబ్దిదారులకు పింఛన్ తమ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తారీకున అర్హులైన లబ్దిదారునికి పింఛన్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రజలకు ఏదీ అవసరమో ఎలాంటి అవసరమో అని గుర్తించి వారికి నేరుగా లబ్ది చేకూర్చటమే మన ముఖ్యమంత్రి పాలనా విధానమన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రజా సంక్షేమ పాలన అందించే దిశగా ముఖ్యమంత్రి పట్టుదల కృషి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో మరియదాసు, టీడీపీ నాయకులు సోమేపల్లి సుబ్బారావు, మేకల సుబ్బయ్య, మేకల మన్నెయ్య, మేకల కృష్ణయ్య, మాగులూరి వెంకటేశ్వర్లు, గుంజే అంజిబాబు, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బసాపురంలో ఇరువురికి డెంగ్యూ

## - ప్రబలుతున్న జ్వరాలు

**కొనకనమిట్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని బసాపురంలో వారం రోజుల నుంచి జ్వరాలు ప్రబలి పలువురు అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు. గురక వెంకట సాయి తేజ, జమ్మలమూడి సంతోష్‌లకు డెంగ్యూ జ్వరాలు సోకి ఒంగోలు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. టుప్పటి లోకేష్, ఎంఎ అనిల్ అనే బాలురతో పాటు పలువురికి జ్వరాలు సోకి మంచం పట్టారని సాధారణ జ్వరాలు సోకిన వారు సైతం డెంగ్యూ లక్షణాలు ఏమైనా ఉన్నాయోమని భయాందోళనకు గురవుతున్నారు. వైద్యశాఖ అధికారులు స్పందించి జ్వరాల నియంత్రణకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు అభ్యర్థిస్తున్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలి

## - వినియోగదారులతో మమేకం కావాలి

## - దర్శి విద్యుత్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసరావు



**కొనకనమిట్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
గ్రామాలలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించటంతో పాటు విద్యుత్ సిబ్బంది వినియోగదారులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించాలని దర్శి విద్యుత్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ లైన్‌మెన్, జేఎల్ఎంలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తుఫాన్, భారీ వర్షాల సమయాలలో వినియోగదారులకు తగు జాగ్రత్తలు తీసుకునే సూచనలు చేయాలన్నారు. నూరుశాతం విద్యుత్ బకాయిలు వసూళ్ల చేయాలని, పీఎం సూర్యఘర్ పథకం కింద రూ.78వేల సబ్సిడీ వర్తిస్తుందని గ్రామాలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ డివిజన్ పరిధిలో 350 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. వీధి దీపాలు పగటి పూట వెలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ నెలాఖరులో అదనపు విద్యుత్ లోడు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు ఎల్సీ తీసుకోరాదని, 5 నిమిషాల్లో విద్యుత్ సరఫరా పునరుద్దరించేలా చూడాలని సూచించారు. 3 నెలల్లో విద్యుత్ చౌర్యం కేసులు 40 నమోదయ్యాయని, పొగాకు బ్యారన్‌లకు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం డీడీలు తీయించాలని సూచించారు. మండలంలో 896 విద్యుత్ చౌర్యం, అక్రమ కనెక్షన్లకు సంబంధించి రూ.36 లక్షలకు పైగా అపరాధ రుసుం బకాయిలు వసూళ్ల చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ డి.హరిబాబు, విద్యుత్ ఏఈ వీరబ్రహ్మం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

## - పల్లెపండుగ 2.0లో మినీ గోకులం షెడ్డుకు శంకుస్థాపన




**యర్రగొండపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అపార అనుభవంతో పరిపాలనను సమర్థవంతంగా నడిపిస్తున్నారని, పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ నెల నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. యర్రగొండపాలెం మండలం గంగపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. అదే విధంగా పల్లెపండుగ 2.0 కార్యక్రమం కూడా నిర్వహించారు. పల్లె పండుగ 2.0 లో ఆ పార్టీ గ్రామ పార్టీ నాయకునికి మంజూరైన మినీ గోకులం షెడ్డుకు శంకుస్థాపన జరిగింది. ఈ రెండు కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని 2000 నుండి రూ.3వేలకు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని, చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన కేవలం 10 రోజుల్లోనే పింఛన్‌ను రూ.3వేలు నుండి రూ.4వేల వరకు పెంచిందని అది బాబుకు పేదలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రతి నెల 1వ తేదీన లబ్దిదారుల ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. పేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న నిజాయితీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా వృద్దులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, మూత్రపిండాలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రూ.10వేలు, మంచాన పడిన వ్యక్తులకు రూ.15వేలు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బందిలతో పాటు ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత విభాగపు నాయకులు వేగినాటి శ్రీనివాస్, కాపు నాయకులు తోటా మహేష్ నాయుడు, ఆర్యవైశ్య నాయకులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, రమణారెడ్డి, గంగపాలెం గ్రామ నాయకులు, మాగులూరి వెంకటేశ్వర్లు, చలమయ్య, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# చచ్చినా చావేనా..

## - స్మశాన వాటిక గుంతలమయం





**పుల్లలచెరువు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
దళితులకు స్మశాన వాటికను ప్రభుత్వం ఎప్పుడో మంజూరు చేసినప్పటికి అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఆ స్థలంలో మరణించిన వారిని పూడ్చి పెట్టేందుకు ఆ స్థలం అంతా గుంతలతో నిండి గడ్డి మొలచి ఆ సమాది ఎక్కడుందో గుర్తించలేని పరిస్థితి నెలకొంది. పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్‌లో 834లో సుమారు రెండు ఎకరాల భూమిని దళితులకు స్మశాన వాటిక కోసం గతంలోని ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ స్థలంలో ఎలాంటి అభివృద్ధి పనులు, చుట్టు కంచె, వసతులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం ఆ స్థలమంతా గోతులు ఏర్పడి గడ్డి మొలచి కొద్దిపాటి వర్షానికి నీరు నిలిచి, దుర్గంధంతో నిండి చెరువును తలపిస్తోంది. దీంతో కాలనీ వాసులు అధికారుల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి నిధులతో చదును చేసి, చుట్టూ కందకాలు వేసి, కంచె ఏర్పాటు చేసి ఆ స్థలాన్ని ఆక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన అధికారులు, ఆ బాధ్యతను మరిచిపోవడంతో ఆ కాలనీలోని ఎవరైనా వ్యక్తి మరణిస్తే అంత్యక్రియల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. దళితులు వచ్చినా చావే శరణ్యమా అంటూ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి చదును చేసి, అభివృద్ధి చేయాలని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే ఈ విషయమై పలువురు కాలనీ వాసులు ఇటీవల యర్రగొండపాలెంలో టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్‌లో వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారులకు తెలియజేసి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# ఉత్సాహంగా మహిళ టీచర్లకు త్రోబాల్ పోటీలు



**యర్రగొండపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
నేటి విద్యాబోధనలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధనలో నిమగ్నమై మానసిక ఉల్లాసానికి దూరంగా ఉంటున్నాని వారిలో విశ్రాంతి కలిగించడమే కాక మానసిక ఆనందాన్ని పొందడానికి ప్రభుత్వం తొలిసారిగా క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు క్రీడలు పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయులందరికి కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సాహవంతులైన మహిళ ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను ఎంఈఓలు ఆంజనేయులు, మల్లునాయక్‌లు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆ తరువాత కొద్ది సేపు మహిళలు ఆడే త్రో బాల్ ఆటను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో మహిళ ఉపాధ్యాయురాళ్లు నిరంతరం కృషి చేస్తున్నారని అందుకు గాని వారికి కొంత మానసిక ఉల్లాసం విరామం కోసం ప్రభుత్వం క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎస్ వై.పాలెం హెచ్ఎం కాశీం, జడ్పీహెచ్ఎస్ వైపాలెం హెచ్ఎం నాగరాణి, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ శ్రీను, పీడీలు త్రినాథ్, మల్లీశ్వరి, నిహారిక, భవాని, ఉపాధ్యాయులు లలిత, బాలీ బాయి, ప్రియ దర్శిని, లాలా జ్యోతి, రజనీ, సాయి దుర్గ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ నేపథ్యంలో రైతులు జాగ్రత్త వహించాలి

## - మండల వ్యవసాయాధికారిణి నీరజ

**యర్రగొండపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
దిత్వా తుఫాన్ నేపథ్యంలో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి యర్రగొండపాలెం మండల వ్యవసాయాధికారిణి కే.నీరజ దిత్వా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి గ్రామంలో కల్లాలలో ఆరబెట్టిన మొక్కజొన్నలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో దిత్వా తుఫాన్ తీవ్రతను గురించి రైతులకు ఆమె పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట శాకీయ దశ నుండి కోత దశలో ఉందని కోత దశలో ఉన్న మొక్కజొన్న పంట కోతలను తుఫాన్ ప్రభావంతగ్గే వరకు వాయిదా వేయాలని సూచించారు. కల్లాలలో ఆరబెట్టిన మొక్కజొన్న విత్తనాలను తడవకుండా పట్టలతో కప్పుకోవాలని కోరారు. కోసిన మొక్కజొన్న కండెలను ఎత్తయిన ప్రదేశాలలో ఆరబెట్టాలని అన్నారు. ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉందని ఈ తుఫాన్ వలన పురుగులు, తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని ఈ విషయంలో కంది పంట రైతులు జాగ్రత్త వహించాలని కోరారు. ఒక వేళ దిత్వా తుఫాన్ తీవ్ర రూపం దాల్చి ముంపునకు గురైన పొలాలలో మురుగునీరు వీలైనంత త్వరగా తొలగించి పురుగు మందులు తెగులు మందులు పిచికారి చేసుకోవాలని అన్నారు. చాలా చోట్ల మినుము పంట కూడా శాకీయ దశలో ఉందని ఇనుప దాతులోపం కనిపించే అవకాశం ఉంది. గనుక దాని నివారణకు అన్న భేది 50 గ్రాములు నిమ్మ ఉప్పు ఐదు గ్రాములు యూరియా 150 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే పంట సమర్థవంతంగా కోలుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. అధిక వర్షపాతం వలన ఏదైనా పంట నష్టం సంభవిస్తే వెంటనే మీ సమీప రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలిజేయాల్సిందిగా వ్యవసాయాధికారిణి నీరజ పేర్కొన్నారు.

## నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో సురేష్‌బాబు, టీడీపీ నేత హరిబాబు

**సంతనూతలపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడు లోని నాయిబ్రాహ్మణ బజార్లో నూతన స్పౌజ్ పెన్షన్‌ను బాధితురాలు గుంటూరి బసవమ్మకు సోమవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, బూత్ ఇన్‌ఛార్జి మద్దిరాల సుబ్బారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణ్, నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు గుంటూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మండల డిప్యూటీ ఎంపీడీవోగా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**సంతనూతలపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల డిప్యూటీ ఎంపీడీవోగా పి.రవికుమార్(జీఎస్ డబ్ల్యూఎస్ ఆఫీసర్) సోమవారం నాడు స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రవికుమార్ ప్రస్తుతం సంతనూతలపాడు మండలం మైనంపడు సచివాలయం గ్రేడ్ వన్ సెక్రటరీగా పని చేస్తున్నారు. అయితే రవికుమార్ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా సంతనూతలపాడు మండల పరిషత్‌కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతన డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ స్థానిక ఎంపీడీవో డి.సురేష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శారద, మండల కార్యదర్శిల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయాలకు ప్రభుత్వం ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలను కేటాయించారు. ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోగా పని చేస్తున్న అరుణ్ కుమారి ఒకరు కాగా నూతనంగా పదోన్నతిపై విచ్చేసిన పి.రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్)గా నియమితులయ్యారు. పదోన్నతిపై సంతనూతలపాడు డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న రవికుమార్‌ను పలువురు సచివాలయాల కార్యదర్శులు ప్రత్యేకంగా అభినందించారు.

# డ్రగ్స్,గంజాయి అరికట్టాలి

## - డ్రగ్స్ ముఠా వాళ్ళను వెంటనే అరెస్టు చేయాలి

## - పెంచలయ్య కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలి

## - సీఐటీయు డిమాండ్



**సంతనూతలపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
నెల్లూరు డివైఎఫ్ఐ యువ నాయకుడు పెంచలయ్యను హతమార్చిన గంజాయి ముఠా వాళ్ళను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఆయన కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలని సీఐటీయు ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పశువైద్యశాల ప్రాంగణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. సుబ్బారావు మాట్లాడుతూ గంజాయి మాఫియా చేతిలో హత్య గావించబడిన యువజన, ప్రజా కళాకారుడు పెంచలయ్య మృతికి కారకులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. నెల్లూరు జిల్లా లో డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య తాను నివాసం ఉండే ప్రాంతంలో యువకులను మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తూ గంజాయి విక్రయిస్తున్న ముఠాను అడ్డుకునేందుకు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ ప్రాంతంలో యువకులకు గంజాయి అందకుండా మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా గంజాయి ముఠాపై పోరాటం చేశాడని ఆయన తెలిపారు. దీనిని మనసులో పెట్టుకుని కక్ష పూరితంగా గంజాయి ముఠా ఓర్వలేనితనంతో ఎలా అయినా సరే పెంచలయ్యను హతమార్చాలని కక్షతో దారిలో కాపు కాచి హతమార్చడం దారుణం అన్నారు. పెంచలయ్య హత్యకు కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు దాసరి చిన్న బాబు, తుళ్లూరు సుబ్బారావు, కోదూరు రామకృష్ణారెడ్డి, పొత్తూరి చిన్న శేషయ్య, ఎన్.నారాయణరావు, రైతు సంఘం నాయకులు అన్ను వెంకట సుబ్బారావు, ఏ.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 91.29 శాతం మేరకు పెన్షన్ పంపిణీ



**సంతనూతలపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలో మొదటి రోజున సోమవారం నాడు 91.29 శాతం మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడు మండలంలో మంగమూరు గ్రామంలో మొదటిగా సోమవారం నాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు లబ్దిదారులకు ఈ పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలో 66 72 పెన్షన్‌లకు గాను 6091 పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగిలిన 581 మందికి ఈ రోజు రేపు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగమూరులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఎన్ఎస్పీ నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, మంగమూరు పంచాయతీకార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**పొన్నలూరు,డిశంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని గ్రామాలలో సోమవారం అధికారులు, మండల నాయకులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కె.అగ్రహారం పంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా జిడెబేల్యూఎస్జి అధికారిణి, గ్రామ సర్పంచ్ షేక్ చిన మస్తాన్ ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ చిన మస్తాన్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రము ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడంలేదని రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ పింఛన్లను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సురేష్‌ను కలిసిన తిరుపతి రెడ్డి



**పొన్నలూరు,డిశంబర్ 1, ప్రభాతవార్త**
మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ను వైఎస్సార్సీపీ రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతి రెడ్డి సోమవారం సింగరాయకొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిమూలపు సురేష్ కు అనారోగ్యంగా ఉండటంతో హైదరాబాద్ లో కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన సింగరాయకొండకు వచ్చారని తెలుసుకున్న మండల నాయకులు ఆయనను కలిసి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపోలు బాలకోటిరెడ్డి, రాజోలుపాడు సర్పంచ్ మార్తాల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అంగన్వాడీ అధ్యక్షులు కనపర్తి గోవిందమ్మ, జిల్లా అంగన్వాడీ కార్యనిర్వక కార్యదర్శి పోకూరి స్వప్న, కొండేపి నియోజకవర్గం ఐటి వింగ్ అధ్యక్షులు యర్ర రామకృష్ణ, కొండేపి నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షులు నూకతోటి ఏడుకొండలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## : ఆదిమూలపు సురేష్



**సింగరాయకొండ,డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాల్సిందిగా ప్రభుత్వంను కోరుతూ కొండేపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, పిఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి భరోసా కల్పించేందుకు గత ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసిన ఘనత గత ప్రభుత్వాలదేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యా రంగాన్ని నిరక్ష్యం చేస్తోందని ఆరోపించిన ఆయన, విడుదల చేయాల్సిన 7,800 కోట్లలో ఇప్పటివరకు కేవలం 700 కోట్లు మాత్రమే విడుదల చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని దుయ్యబట్టారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించి విద్యార్థుల కుటుంబాలపై ఉన్న భారాన్ని తగ్గించాలని సురేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, వైసిపి మహిళా నాయకురాలు యనమల మాధవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8_8.qxd 12/2/2025 1:03 AM Page 1



## మున్సిపాలిటీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

**- కొత్తూరులో 3.0 చాయ్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**



**కనిగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

భూములపై అక్రమంగా ఆన్‌లైన్ లావాదేవీలు చేసినా చేయించుకున్నా ఉపేక్షించేది లేదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కొత్తూరులో జరిగిన 3.0 చాయ్ కార్యక్రమం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. అనంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూముల ఆన్‌లైన్ సమస్యలు, పెన్షన్ జాప్యాలు, నిరుద్యోగం,విద్యుత్ పారిశుధ్యం,మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో నీటి సరఫరా పనులకే నిధులు ఎక్కువగా వినియోగం అవుతున్నాయని, త్వరలో ఇంటింటికి కుళాయి పథకం పూర్తయితే మిగిలిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టవచ్చని తెలిపారు. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచితే పట్టణ పరిశుభ్రత సమస్యలు తీరుతాయని సూచించారు. కేఎస్ఎస్ సభ్యుల పాత్ర కీలకమని, టెక్నాలజీకి అనుగుణంగా పని చేసి ప్రజల విశ్వాసం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి, ఏడీపీ షేక్ జైనులాబ్దిన్, విద్యుత్ ఏఈ పవన్ కుమార్ పాటు పీఎస్‌సీఎస్ అధ్యక్షులు అద్దంకి రంగబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, మోహన మురళి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, తమ్మినేని సురేంద్ర రెడ్డి, పుట్లూరి కృష్ణ, అచ్చాల శ్రీను, తమ్మినేని వెంకటరెడ్డి, బి.రామ సుబ్బారెడ్డి, పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి, చీర్ల నాగార్జున, చిలకల శ్రీనివాసరెడ్డి, అహ్మద్, బుల్ల బాలబాబు, బోగాల ప్రసాద్‌రెడ్డి, కొండ కృష్ణారెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, కొల్లూరు శ్రీనివాసులు, తమ్మినేని సురేంద్ర, ఐవీ నారాయణ, గుడిపాటి ఖాదర్, గయాజ్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు ఆపన్న హస్తం

**- స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు**



**కనిగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు.ట్రస్టు సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ సుధార్‌బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలరు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బంది పడే పేదవారు ప్రతి సోమవారం జరిగే ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్టు సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, గౌస్, కాశీం పీరా తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుకోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ మానం గురవయ్యకు సంతాపం

## ప్రకటించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**పామూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మానం గురవయ్య(70) సోమవారం మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి గత 50 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితులైన మానం గురవయ్య లేని లోటు తీర్చలేనిదని అన్నారు. నా తండ్రి, నా తల్లి, నేను సర్పంచ్‌లుగా గెలుపునకు విశేష కృషి చేసిన మానం గురవయ్య రుణం తీర్చుకోలేనిదని దారపనేని చంద్రశేఖర్ మానసిక ఆవేదన వ్యక్తం చేశారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీలు చెనికల పెద్దమాలకొండయ్య, వెంగమ్మ, డబ్బుకొట్టు ఆదిలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్‌లు దారపనేని భూమమ్మ, జనార్ధన్‌రావు, నక్కలగండి నీటి సంఘం మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, మాజీ ఉప సర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొద్దు వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామయ్య, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, బొద్దు సుధాకర్ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, మానం వెంగళరావు, మానం కొండలరావు, చెనికల వెంగళరావు, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ క్యాక్రమంలో పాల్గొన్న బొల్లా నరసింహారావు



**పామూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పంచాయతీ లోని 268, 269, 270, 271 బూత్ ఇన్‌చార్జీలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15వేలు అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బూత్ పరిధిలోని ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకులు, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఇరి కోటిరెడ్డి, ప్రభుత్వ వైద్యశాల నెంబర్ మోబినా మౌలాలి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా రహమతుల్లా, కోడిగుంపల నాయబ్ రసూల్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కావేరి రసూల్, బూత్ ఇన్‌ఛార్జి సలాం, షేక్ ఖాజా మొహిద్దిన్, షేక్ షకీబ్, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సుబ్బారావుకి అశోక్ కుమార్ నివాళి



**బల్లికురవ , డిసెంబరు 1, ప్రభాతవార్త**

మండలంలోని కొమ్మినేనివారిపాలెంకు చెందిన దర్శి సుబ్బారావు మృతిచెందగా ఆయన భౌతిక కాయానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నీటి సంరక్షణ అందరి బాధ్యత - ఎ.ఇ. లోకేష్





**అద్దంకి , డిసెంబరు 1, ప్రభాతవార్త**

భూగర్భ జలాలను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యతని అద్దంకి మున్సిపల్ ఎ.ఇ. జి.లోకేష్ అన్నారు. సోమవారం కట్ట రామకోటేశ్వరరావు డిగ్రి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక క్యాంపు సింగరకొండపాలెం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఇ.లోకేష్ మాట్లాడుతూ నీటి సంరక్షణ మన అందరి బాధ్యతని వివరించారు. దీనిపై విద్యార్థులకు, గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం లోకేష్‌ను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వెల్లుల మోహనరావు, డాక్టర్ ఎస్ షర్మిలారాణి తదితరులు ఘనంగా సత్కరించారు.

## మణికేశ్వరంలో పెన్షన్లు పంపిణీ



**అద్దంకి , డిసెంబరు 1, ప్రభాతవార్త**

మండలంలోని మణికేశ్వర గ్రామంలో సోమవారం ఉదయం ఎన్‌టిఆర్ బరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితోపాటు స్పౌజ్ కేటగిరిలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్‌లు కూడ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి నాయకులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ



**అద్దంకి, డిసెంబరు 1, ప్రభాతవార్త**

పట్టణంలోని 15వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ మెంబర్, సింగరకొండ దేవస్థాన పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు. సచివాలయ సిబ్బంది శివాజీ, వీఆర్వో విజయ, బత్తుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్‌డే



**అద్దంకి, డిసెంబరు 1, ప్రభాతవార్త**

అద్దంకి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీన ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన, వ్యాధి రాకుండా తీసుకోవాలిన జాగ్రత్తలు, వ్యాధి వచ్చిన తర్వాత సకాలంలో మందులు తీసుకోవడం, మంచి ఆహార అలవాట్లు ద్వారా ఈ వ్యాధిని ఎదుర్కోవచ్చని డాక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ వాహిలా చౌదరి, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఉచిత న్యాయ సహాయకులు టి మార్త శ్రీను, షేక్ మహమ్మద్ రఫీ, ఎం. ప్రకాష్, యువ న్యాయవాదులు పంతంగి ధనంజయరావు, కుమారి స్వప్న పాల్గొన్నారు. అనంతరం పేషెంట్స్‌కి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

## పెంచలయ్య హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- అద్దంకి పట్టణ ప్రజాసంఘాల డిమాండ్**




**అద్దంకి, డిసెంబరు 1, ప్రభాతవార్త**

పెంచలయ్యను హత్య చేసిన మాఫియా టీంపై కఠిన చర్యలు తీసుకోవాలని అద్దంకి పట్టణ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.అద్దంకి ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెంచలయ్య పై దాడి చేసి దారుణంగా హతమార్చిన మాఫియా డాన్ కామాక్షి టీమును కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా మాఫియా టీం కి వెన్నులో వణుకు పుట్టేలా శిక్షలు అమలు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు, ప్రజాఆరోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కావూరి రఘు చంద్, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, రావులపల్లి కోటేశ్వరరావు, పి ఆదాం, సామేలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టంరాజుకు ఘన సత్కారం



**అద్దంకి, డిసెంబరు 1, ప్రభాతవార్త**

కళామిత్రమండలి (తెలుగు లోగిలి) ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవ వేడుకలు, మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఒంగోలు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని యన్.టి.ఆర్ కళాక్షేత్రంలో జాతీయస్థాయి ప్రతిభా పురస్కారాలను ఘనంగా ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన తొమ్మిది మంది సాహితీ ప్రముఖుల్లో అద్దంకికి చెందిన కవి, గజల్ రచయిత, విశ్వావసు ఉగాది పురస్కార గ్రహీత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి, డాక్టర్ వంకాయలపాటి రామకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం అందజేశారు. సభకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, అవనిగడ్డ ఎమ్మెల్యే, పూర్వ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ సాహితీ రంగంలో విశిష్ట కృషి చేసిన ప్రతిభావంతుల్ని గౌరవించడం కళామిత్రమండలి లక్ష్యం" అని అన్నారు. ఈ సందర్భంగా సాహితీ కౌముదీ గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, సృజన అధ్యక్షులు గాదేపల్లి దివాకరదత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, ధేనువకొండ సుబ్బయ్య తదితరులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి అభినందనలు తెలిపారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డికి మంత్రి గొట్టిపాటి నివాళి



**అద్దంకి , డిసెంబరు 1, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సోదరుడు మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సోమవారం ఒంగోలు లోని పివిఆర్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అద్దంకి శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖమాత్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్ని మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకు పరమార్ధం సాధించిన ప్రజా నాయకుడు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి అని ప్రజా సేవలో ఆయన పాత్రను మంత్రి స్మరించుకుంటూ నివాళులర్పించారు.

## మోహనరావుకు అశోక్ కుమార్ నివాళి



**అద్దంకి , డిసెంబరు 1, ప్రభాతవార్త**

మండలంలోని ధేనువకొండ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జొన్నలగడ్డ మోహనరావు సోమవారం మృతిచెందారు. ఆయన పార్థివదేహానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన వెంట జిల్లా, మండల,గ్రామ వైసిపి నాయకులు ఈదా శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, రామాచార్యులు, తదితరులు వున్నారు.

## గోకుల షెడ్లు పనులు వేగవంతం చేయాలి



**సీఎస్‌పురం, డిసెంబర్1, ప్రభాతవార్త**

మండలంలో మంజూరైన పశువుల గోకుల షెడ్లను వేగవంతం చేయాలని డీఎల్‌డీఓ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గోకుల షెడ్లు, తుఫాన్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీవో వి.ప్రతాపరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో 60 గోకుల షెడ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, లబ్ధిదారులు గోకుల షెడ్లు నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. అలాగే తుఫాన్ ప్రభావంతో వర్షాలు గాలుల ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మారెడ్డి, పశు వైద్య అధికారి డాక్టర్ మునీర్, ఏపీవో సుబ్బారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ భాషా, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కోనంగి వెంకట కొండయ్య, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు బుసి రామకోటిరెడ్డి**



**హనుమంతునిపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని లింగంగుంట్ల గ్రామపార్టీ అధ్యక్షుడు బుసి రామకోటిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సూచనల మేరకు సోమవారం మండల పరిధిలోని లింగంగుంట్ల పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి అమ్మవారి పుష్పయాగంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవకి





**కనిగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

బెంగుళూరు వినిపురం నందు గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం కన్నులు పండుగగా పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పయాగంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆర్యవైశ్యులకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ బి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కే.శివకుమార్, సెక్రటరీ బీవీ శ్రీనాథ్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం



**తాళ్లూరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త**

సమన్వయంతో ఎయిడ్స్ మహ మ్మారిని తరిమికొడదామని తూర్పు గంగవరం పీ హెచ్ సీ డాక్టర్‌లు కె.మోనిక,సీహెచ్ శ్రీకాంత్‌రెడ్డి లుపిలుపు నిచ్చారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్క రికీ కనీస అవగాహన ఉండాలన్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు, అది ఎలా వ్యాపిస్తుంది అనే అంశాలను వివరించారు.కార్యక్రమం లో హెచ్ఈఓ కే.చంద్రశేఖర్ బాబు, పీ హెచ్ఎన్ రమణమ్మ,సిబ్బంది సుశీల, కోటేశ్వరరావు, శిల్పా, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**ఒంగోలు - ప్రభాతవార్త**

వివరాల్లోకి వెళితే తన పేరు రోద్ద యెహోను కందుకూరులో రిక్షా కార్మికుడు భార్య పేరు జాను వారికి ఇద్దరు చిన్నపిల్లలునేల రోజులు పై నుంచి అనారోగ్యంతో ఒంగోలులోని రిమ్స్ కు వచ్చి జాన్ చికిత్స పొందుతున్నారు. నాలుగు రోజుల క్రితం జాన్ చనిపోయారు అప్పుంటి నుండి డెడ్ బాడీ మార్చురీలో ఉంది. తనకి పామూరు మండలం బోడవాడ కి తీసుకొని వెళ్లి అంత్యక్రియలు చేద్దామంటే తన దగ్గర డబ్బులు లేవు . ఇద్దరు చిన్నపిల్లలతో మార్చురీ బయట చెట్టు కింద అరుగు మీద నాలుగు రోజుల నుంచి పస్తులు ఉంటూ కనిపించిన వారి అందరికీ ప్రాధాయపడుతూ తిరుగుతా ఉన్నాడు వాళ్లు వీళ్లు పెట్టింది అన్నం తింటూ అక్కడే ఉన్నారు నాలుగు రోజుల నుంచి అయ్యా ఇంకా లేట్ అయితే మున్సిపాలిటీ వాళ్ళు తీసుకెళ్తారంట అలా తీసుకెళ్తే నా భార్య డెత్ సర్టిఫికేటు మాకు రాదు అప్పుడు నా ఇద్దరు పిల్లలకి ఇబ్బంది .దయచేసి మా ఊరికి తీసుకుని వెళ్లి నా భార్య అంత్యక్రియలు చేసుకోవటానికి సహాయము చేయండి అని ప్రాధాయపడుతున్నాడు ఈ అభాగ్యుడు .స్పందించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ తన అంత్యక్రియలకి మరియు యోహాన్ ఉపాధి నిమిత్తము దాతల సహకారంతో సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ఎస్కే సర్దార్ భాష చేతుల మీదగా 38.000 రూపాయలు అందజేసింది

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**దొనకొండ,డిసెంబర్ 1,ప్రభాతవార్త**

దర్శి నియోజక వర్గం శ్రీమతి గొట్టిపాటి లక్ష్మికడియాల లలిత్ సాగర్ ఆదేశాల మేరకు ఈరోజు పెదల సేవల బాగముగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యాక్రమలో దొనకొండ మండలంలోని ఆరవల్లిపాడు పంచాయతీలో పాల్గొన్న టి డి పి నాయకులు సింగమనేని హనుమంతరావు కుంటా రామసుబ్బయ్య పాల్గొన్నారు

## నూతన మార్కాపురం జిల్లాలో దర్శిని కలపకపోవడం దారుణం



**ఒంగోలు - ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న మార్కాపురం జిల్లాలో దర్శిని కలపకపోవడం దారుణమని వైసిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కె.వి రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, ఇంటిలెక్చువల్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొండా అంజిరెడ్డిలు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో మార్కాపురం దర్శి, కనిగిరి,

## అభివృద్ధి, సంక్షేమం పరుగు : దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ లక్ష్మి



**తాళ్లూరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త**

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ పరుగులు పెడుతున్నాయని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు అన్నారు. మండలంలోని కొర్రపాటివారిపాలెంలో సోమవారం పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మి, మాట్లాడుతూ పేదలంతా క్షేమంగా, సంతోషంగా ఉండాలన్నదే సీఎం ఆశ యమన్నారు.నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కూటమి ప్రభుత్వం దేశంలోనే అత్యధికంగా అందిస్తున్నారు. రాజకీయాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ లు ఇస్తూ ప్రతి అవ్వ తాత మొహాలలో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధేయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రూ.50783 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం జరిగిందన్నారు. దేశంలోనే నగదు బదిలీ రికార్డు స్థాయిలో అందించడం ఒక గొప్ప చరిత్ర అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచడం సూపర్ సిక్స్ హామీలన్నింటిని అమలు చేసి జన రంజక ప్రభుత్వంగా ముందుకు వెళుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు.స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, అన్నా క్యాంటీన్ లో ఏర్పాటు, జీఎస్టీ తగ్గింపు, అన్నదాత సుఖీభవ లాంటి ఎన్నో పథకాలు 18 నెలల కాలంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దర్శి నియోజకవర్గానికి దాదాపు రూ. 200 కోట్ల మంజూరు చేసిందన్నారు. గత ఐదు ఏళ్లలో వైసీపీ నిరక్ష్యంగా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రోడ్లు, డ్రైనేజ్ మోలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అనంతరం దర్శి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.కార్యక్రమం లో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్ పర్సన్ నారపు శెట్టి పిచ్చయ్య, సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి రామయ్య,మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్ల పూడి వేణుబాబు, మానం రమేష్ బాబు, సొసైటీ అధ్యక్షులు గొంది రమణా రెడ్డి (సమర), వల్లభనేని సుబ్బయ్య, నాయకులు రాచకొండ వెంకట్రావు, పిన్నిక రమేష్, కైపు రామకోటిరెడ్డి,గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన), యాతం శ్రీనివాస్ రెడ్డి,నవులూరి విద్యా సాగర్, పాశం సూరిబాబు, కైపు రామకోటిరెడ్డి, రావినూతల పరిశుద్ధ రావు, గంగిరెడ్డి కృష్ణారెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు, ఎంపీడీవో పి. అజిత, నాయకులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళులర్పించిన దామచర్ల సత్య



**టంగుటూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ఒంగోలులోని పీవీఆర్ హైస్కూల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, నాయకులతో కలిసి రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

2-12Pg5 9_2-12Pg5.qxd 01/Dec/25 10:22 PM Page 1



# శ్రీలంకను కుదిపేసిన 'దిత్వా'

## 334కు పెరిగిన మృతులు, 370 మంది గల్లంతు



**కొలంబో, డిసెంబరు 1:** దిత్వా తుఫాన్ శ్రీలంకను కుదిపేస్తున్నది. ఇళ్లు కూలిపోవడం, పట్టణాలు జలమయమవడం, కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్డు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం ఆదివారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. 334 మంది మరణించగా, 370 మంది ఆచూకీ గల్లంతయింది.
ఈ సంక్షోభ సమయంలో భారతదేశం 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో సహాయపడుతున్నది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), భారత వాయుసేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి. భారత ప్రభుత్వం శ్రీలంకకు 21 టన్నుల మానవతా సాయాన్ని అందజేసింది. విశాఖపట్నం నుంచి బయల్దేరిన ఐఎన్ఎస్ సుకన్య త్వరలోనే మరింత మానవతా సాయాన్ని అందించబోతున్నది. కాగా, దిత్వా తుఫాన్ తీవ్ర వాయుగుండంగా బలహీనపడిందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తుఫాన్ కారణంగా తమిళనాడులో ముగ్గురు మృతి చెందారు.

**ఇండొనేసియాలో 442కు చేరిన మృతుల సంఖ్య**

**సుమత్ర:** సెనార్ తుఫాన్‌తో ఇండోనేసియా అతలాకులమైంది. ఆ తుఫాన్ వల్ల సుమారు 442 మంది మరణించారు. భారీ వరదలు పెను నష్టాన్ని కలిగించాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. థాయ్‌లాండ్, మలేసియాలో కూడా విధ్వంసం జరిగింది. థాయ్‌లో సుమారు 170 మంది మరణించారు. సైనార్ తుఫాన్‌తో దెబ్బతిన్న ఇండోనేసియాలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. సుమత్ర దీవుల్లో నష్టం భారీగా ఉన్నది. వేలాది మందికి ఆహారం అందడం లేదు. కొన్ని చోట్ల వరదల వల్ల బిల్డింగ్, ఇళ్లు కొట్టుకుపోయాయి. ఫిలిప్పీన్స్, శ్రీలంకతో పాటు దక్షిణాసియా దేశాల్లో వచ్చిన తుఫాన్ల వల్ల ఈ నెలలోనే 900 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.
కేవలం నార్త్ సుమత్ర దీవుల్లో వరదల వల్ల సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది గల్లంతయ్యారు. డ్యామేజ్ చాలా తీవ్రంగా ఉన్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ కూడా అందడం లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహారం కోసం అలమటిస్తున్నారు. సైనార్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవ్ సుబియాంటో పర్యటిస్తున్నారు.

# బంగ్లా రైఫిల్స్ తిరుగుబాటు వెనుక మాజీ ప్రధాని హసీనా!



**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష వేసిన విషయం తెలిసిందే. కాగా 16 యేళ్ల క్రితం బంగ్లాదేశ్‌లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక హసీనా ఉన్నట్లు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్న కమిషన్ తాజాగా ఆరోపించింది. నాడు హసీనానే స్వయంగా తిరుగుబాటుకు ఆదేశించారని విచారణ తేలినట్లు పేర్కొంది. 2009లో జరిగిన ఈ తిరుగుబాటు సమయంలో బంగ్లా ఆర్మీని బలహీనపర్చేందుకు భారత్ యత్నించిందని కమిషన్ ఆరోపించింది. దీనిపై ఆంగ్లపత్రిక ఎఎఫ్‌పి వెలువరించిన కథనాన్ని కమిషన్ ప్రస్తావించింది. హసీనా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత.. 2009లో బంగ్లాలో జరిగిన రెండు రోజుల తిరుగుబాటులో అగ్రసైనిక అధికారులతో సహా 74 మంది మరణించారు. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన తర్వాత అనంతరం ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఓ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తిరుగుబాటుపై విచారణ చేసిన కమిషన్ తాజాగా తన నివేదికను విడుదల చేసింది. అందులో హసీనాపై ఆరోపణలు చేసింది. అప్పటి అవామీ లీగ్ ప్రభుత్వ నేతలు కూడా తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పేర్కొంది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపి ఫజ్లే నూర్ తపోష్ దీనిని ముందుండి నడిపించినట్లు వెల్లడించింది. ఆ సమయంలో జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది.

**భారత్‌పై ఆరోపణలు:** రైఫిల్స్ తిరుగుబాటు సమయంలో హసీనాకు మద్దతుగా నిలిచిన భారత్.. బంగ్లాలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నించినట్లు కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ సమయంలో 921మంది భారతీయులు ఢాకాకు వచ్చారని వారిలో 67మంది ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ తెలియరాలేదని పేర్కొంది. వీటిపై భారత్ ఇంకా స్పందించలేదు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్‌హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది.



# కేరళ సిఎంకు ఇడి షాక్

## 'ఫెమా' ఉల్లంఘన కేసు

**తిరువనంతపురం, డిసెంబరు 1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గట్టి షాకిచ్చింది. విజయన్‌తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్‌బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఎఫ్‌బీ కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఎఫ్‌బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# ప్రజాగళం వినిపించడం డ్రామానా?

### ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

### చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్

### ప్రధాని విమర్శలపై వ్యాఖ్యానించడానికి రాహుల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రామాలు వద్దు అంటూ ప్రధాని చేసిన కామెంట్స్‌ను కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ తప్పుబట్టారు. ప్రజల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందంటూ ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై చర్చ లేకపోతే పార్లమెంట్ ఎందుకని నిలదీశారు. ప్రజల సమస్యలపై చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే అని కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ వద్ద ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రధాని మోడీ వ్యాఖ్యలను తప్పుపడుతూ, ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడమే పార్లమెంట్ పని అని దాన్ని నాటకం అనడం సరికాదని విమర్శించారు.
దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా ఉన్న చాలా పెద్ద సమస్యలు ఉన్నాయని ప్రియాంకా గాంధీ వివరించారు. ఈ సమావేశాల్లో ఈ సమస్యల గురించి చర్చిద్దామని పేర్కొన్నారు. ఇది డ్రామా కాదని ముఖ్యమైన అంశాలను లేవనెత్తి మాట్లాడటం నాటకం కాదని తేల్చి చెప్పారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించేందుకు అనుమతి ఇవ్వకపోవడమే నాటకమని ప్రియాంకా గాంధీ మండిపడ్డారు. ఇక ప్రధాని మోడీ విమర్శలపై వ్యాఖ్యానించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు.

# పోటాపోటీ ఉచితాలు ఆర్థికవ్యవస్థకు ప్రమాదం

### ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. ఒక ఆంగ్లపత్రికలో రాసిన వ్యాసంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

# ఉజ్జయిని సామూహిక వివాహాల్లో పెళ్లిచేసుకున్న సిఎం కుమారుడు



**ఉజ్జయిని, డిసెంబరు 1:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తన కుమారుడి వివాహాన్ని అత్యంత నిరాడంబరంగా, సామాజిక బాధ్యతతో జరిపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉజ్జయినిలో జరిగిన ఒక సామూహిక వివాహ వేడుకలో మరో 21 జంటలతో పాటు తన చిన్న కుమారుడు అభిమన్యు యాదవ్ వివాహాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అభిమన్యు డాక్టర్ ఇషిత మెడలో మూడు ముళ్లు వేశారు. సుమారు 25,000 మంది అతిథులు హాజరైన ఈ వేడుకను భారీ ఎత్తున ఏర్పాటు చేసినా, ఆడంబర ప్రదర్శనకు బదులుగా సామాజిక సమానత్వానికి పెద్దపీట వేశారు. వేర్వేరు సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన 22 జంటలు ఒకే వేదికపై ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ "మా కుమారుడు అభిమన్యు, కోడలు ఇషితతో పాటు మరో 21 జంటలు ఈ పవిత్ర వేడుకలో ఒక్కటయ్యాయి. సనాతన సంస్కృతి, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు. యోగా గురు రాందేవ్ బాబా ఈ జంటలన్నింటికీ వేదమంత్రాల సాక్షిగా వివాహ క్రతువును జరిపించారు. ఇలాంటి గొప్ప ఆదర్శాన్ని ప్రదర్శించిన తొలి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అని ఆయన ప్రశంసించారు. ఈ చర్య దేశంలోని సంపన్న కుటుంబాలకు స్ఫూర్తినిస్తుందని, పెళ్లిళ్ల పేరిట జరిగే అనవసరపు ఖర్చులకు అడ్డుకట్ట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, దుర్గాదాస్ ఉయికే, అసెంబ్లీ స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# గగనతలంలోనే లక్ష్యాన్ని ఛేదించిన 'కిజెలెల్మా'


### తుర్కియే అమ్ములపొదిలో అధునాతన అస్త్రం



**అంకారా, డిసెంబరు 1:** ప్రపంచ వైమానిక రంగంలో తుర్కియే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది. నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్ 15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన గోక్‌డోగన్ క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన మురాద్ ఏసా రాడార్ కీలక పాత్ర పోషించింది. ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన బేకర్ హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి నాంది పలికాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధవిమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని తెలిపారు. బేకర్ సంస్థ తన ప్రతిష్ఠాత్మక మియస్ ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యేసామర్థ్యం దీని ప్రత్యేక తలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మాబి, కిజెలెల్మాసి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# పార్లమెంటు సమావేశాలు కుదించడంపై విపక్షాలు సీరియస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందన్నారు. కేవలం 15రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు.



# కరవడానికి మనుషులు పార్లమెంట్‌లోనే ఉన్నారు..

### కుక్కపిల్లతో వచ్చిన రేణుక కామెంట్స్ వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంట్ సమావేశాలకు ఒక కుక్కపిల్లతో రావడం తీవ్ర చర్చనీయాంశం అయింది. కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు రేణుకా చౌదరి ఈ ఉదయం పార్లమెంట్‌కు వచ్చారు. ఆమె వెంట కారులో ఒక కుక్కపిల్ల ఉండటంతో అందరూ ఆశ్చర్యపోయారు. అయితే, దానిని వెంటనే తన కారులోనే ఇంటికి పంపించేశారు. ఈ విషయంపై మీడియా ప్రశ్నించగా, తాను పార్లమెంట్ కు వస్తుండగా దారిలో ప్రమాదానికి గురయ్యేలా ఉన్న ఆ కుక్కపిల్లను చూసి కాపాడానని తెలిపారు. ఒక జీవి ప్రాణాన్ని కాపాడితే తప్పేంటని, పార్లమెంట్‌కు కుక్కపిల్లను తీసుకురావొద్దని ఏదైనా చట్టం ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమె ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు, ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. దానితో ఎలాంటి సమస్య లేదా నేను ఒక జంతువును కాపాడితే అది పెద్ద చర్చ అవుతుందా అని వ్యాఖ్యానించారు. రేణుకా చౌదరి వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇది పార్లమెంట్‌ను, ఎంపీలను అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. రేణుక తన సహచర ఎంపీలందరినీ కుక్కలతో పోల్చారని, కాంగ్రెస్ పార్టీ చర్చలు కాకుండా డ్రామాలు కోరుకుంటోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ సంస్థలపై గౌరవం లేదని, రేణుకా చౌదరి దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# అవినీతి కేసుల్లో క్షమాభిక్ష ప్రసాదించండి

### వారానికి మూడుసార్లు కోర్టుకు వెళ్లాల్సివస్తోంది

### ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జోగ్‌కు ప్రధాని నెతన్యాహు లేఖ



**టెల్‌అవీవ్, డిసెంబరు 1:** పలు అవినీతి కేసుల్లో ఐదేళ్లుగా అభియోగాలను, కోర్టు విచారణను ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అధికారికంగా లేఖ రాశారు. ప్రధాని కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు అధ్యక్ష కార్యాలయం దీనిని అసాధారణ అభ్యర్థనగా పేర్కొంది. ఇది అనేక చిక్కులతో ముడిపడి ఉందని తెలిపింది. తనపై సుదీర్ఘంగా సాగుతున్న విచారణను ముగించాలని అందులో నెతన్యాహు కోరారు. తనపై విచారణ దేశాన్ని విభజిస్తోందని ఓ విడియో సందేశంలో ఆయన పేర్కొన్నారు. వారానికి మూడుసార్లు తాను న్యాయస్థానానికి హాజరుకావాల్సి వస్తోందని, దీని వల్ల దేశానికి నాయకత్వం వహించడం కష్టమవుతోందని తెలిపారు. 'నాపై విచారణ విషయంలో దేశం ముక్కలుగా విడిపోయింది. క్షమాభిక్ష ప్రసాదిస్తే దేశ ఐక్యత పునరుద్ధరణకు తోడ్పడుతాను. ఇజ్రాయెల్ చరిత్రలో హాజరైన ఏకైక ప్రధానమంత్రిగా నిలిచారు. సంపన్న రాజకీయ మద్దతుదారులకు ఆయన అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహుకు క్షమాభిక్ష ప్రసాదించాలని హెర్జోగ్‌ను కోరారు. క్షమాభిక్ష కావాలనుకునేవారు తనకు అధికారికంగా లేఖ పంపాల్సి ఉంటుందని ఆ సమయంలో హెర్జోగ్ స్పష్టం చేశారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి తదితర అభియోగాలతో మూడు కేసుల్లో నెతన్యాహు విచారణ ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు ద్విదేశ పరిష్కారమే మార్గమని పోప్ లియో-14 తెలిపారు. రెండుపక్షాలకు ఈ పరిష్కారమే న్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

# సంక్షిప్తంగా..

## బెంగళూరు ట్రాఫిక్‌పై సమాజ్‌వాది ఎంపి సీరియస్



**బెంగళూరు, డిసెంబరు 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగర రహదారులు, ట్రాఫిక్ జామ్‌లపై సమాజ్‌వాది పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర పోలీసులను యూజ్ లెస్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నగర ట్రాఫిక్ సమస్యపై సామాజిక మాధ్యమ వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి తీసుకువెళ్లారు. బెంగళూరు నగర ట్రాఫిక్ అత్యంత దారుణంగా ఉందని, ఇక్కడి పోలీసులు నిష్ప్రయోజకులని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆది వారం తాను ఢిల్లీ బయలుదేరగా, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రహదారిపై ఒక్క పోలీసు కూడా కనిపించలేదని విమర్శించారు. విమా నాశ్రయానికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరు పోలీసులను తాను సంప్రదించానని, కానీ వారు స్పందించలేదని ఆరోపించారు.

## భూకేటాయింపుల కేసుల్లో బంగ్లా మాజీ ప్రధానికి ఐదేళ్లు జైలు

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువ రించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

## అతిపెద్ద నాటకాల రాయుడు మోడీయే: ఖర్గే, జైరామ్ ధ్వజం



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడి వేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి నాటకానికి తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. గడచిన 11 ఏళ్లుగా కేంద్రప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలాపెద్దదని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావే శాల్లోనే దాదాపు 12బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తు చేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాలకన్నా తక్కువసమయంలో, మరికొన్నింటిని అసలు చర్చలేకుండానే పాస్ చేశారని విమర్శించారు.

## హైకమాండ్‌తో శశిథరూర్‌కు పెరిగిన అంతరం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ హైకమాండ్ మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు.

2-12Pg6exHMNWJQE 10_2-12Pg6exHMNWJQE.qxd 01/Dec/25 10:21 PM Page 1






## ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్యం

# బలోపేతమే ఐఐటి లక్ష్యం

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త: ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్యా లను బలోపేతం చేయటానికి తిరుపతి ఐఐటి కృషి చేస్తుందని డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. తిరుపతి ఐఐటిలో సోమవారం ప్రత్యేక ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ సమావేశాలను ఏర్పాటు చేసారు. సోమవారం ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక, నిర్మాణ రంగంలో శరవేగంగా సాగుతుందన్నారు. నిర్మాణ రంగంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకొనుటకు, నిర్మాణ రంగంలో సామర్థ్యాలను పెంచుకుంటూ వృధాలను తగ్గించుకొనుటకు మున్సిపల్ రంగంలో ప్రాజెక్టులను వేగవంతం చేయటానికి లీన్ పద్ధతులను అమలు చేయటానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమాల గురించి వివరిస్తూ విద్యా పరిశోధనలను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించటం అనే లక్ష్యంతో తిరుపతి ఐఐటి ముందుకు వెళుతుందని వివరించారు. ఈ పరిశ్రమ దినోత్సవం అత్యాధునిక విద్యాధృడత్వాన్ని పరిశ్రమ ఉత్తమ పద్ధతులలోకి అనువదించటానికి భారత జాతీ నిర్మాణ ప్రాజెక్టులకు బలమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించటానికి నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, చైర్మన్ మరియు గోద్రేజ్ కన్స్ట్రక్షన్స్ సీనియర్ వైస్ చైర్మన్ బిజినెస్ హెడ్ అనుప్ మాథ్యూ, ఐఎల్సిఇ కార్యదర్శి, జనరల్ కైజాద్‌రంజావాలతో సమీక్షలు జరిగాయి. పలువురు వక్తలు మాట్లాడుతూ భారత దేశ మౌలిక సదుపాయాలను మార్చటంలో సామర్థ్యం, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించటంలో 'లీన్ కన్‌స్ట్రక్షన్' పద్ధతులు కీలకంగా ఉంటాయన్నారు. ఈ విధానం విదేశాల నుంచి భారత దేశానికి 2008లో వచ్చిందని వివరించారు.

# సొంత ఖర్చులతోనే లోకేష్ పర్యటన

### ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు థామస్



చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మంత్రి లోకేష్ తన పర్యటనలకు సంబంధించిన విమాన ప్రయాణ ఖర్చులను తన సొంత నిధుల నుండి చెల్లిస్తున్నారని ప్రభుత్వ విప్, చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు శాసన సభ్యులు థామస్ తెలిపారు. కొంతమంది సమాచార హక్కు కార్యకర్తలు ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారని థామస్ పేర్కొన్నారు. కానీ అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ పత్రికలో లోకేష్ పర్యటనలపై అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నారని తామస్ మండిపడ్డారు ఎప్పటికీ లోకేష్ పర్యటనలను వైసీపీ నేతలు వైసిపి మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తామస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ 77 సార్లు హైదరాబాద్కు విమానంలో వెళ్లారని ప్రభుత్వ సొమ్మును విమాన చార్జీలకు దుర్వినియోగం చేస్తున్నారని జగన్ పత్రికలో పేర్కొన్నారని, కానీ ప్రతి పర్యటనకు లోకేష్ తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని ఈ సందర్భంగా థామస్ గుర్తు చేశారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలకు తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు తామస్ తెలిపారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలు పెట్టుబడుల సాధనకు వెళ్లిన పర్యటనలకు సైతం సొంత సొమ్మునే వెచ్చిస్తున్నారని చిన్నబాబు చిరుతిండి అని గతంలోనూ జగన్ పత్రిక తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే విద్యాశాఖ మంత్రి లోకేష్ పరువు నష్టం కేసు వేశారని, అయినా వారి వక్రబుద్ధి మారలేదని థామస్ విమర్శించారు.



నూతన పూజామండపం పరిశీలిస్తున్న ఇఓ

## దుర్గమ్మ ఆలయం కనకదుర్గానగర్ టోల్ కాంట్రాక్టర్‌కు

# రూ.50వేల జరిమానా

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 1 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంకు వచ్చే దారి కనకదుర్గానగర్‌లో వున్న టోల్ వసూలు కాంట్రాక్టర్‌పై ఇఓ వికె శీనా నాయక్ కొరడా ఝుళిపించారు. ఇటీవల టోల్ వసూల్ కాంట్రాక్టర్‌పై వచ్చిన పలు ఆరోపణల మేరకు ఇఓ కూలంకుశంగా పరిశీలన చేసి ఈ చర్యలు తీసుకున్నారు. టోల్ కాంట్రాక్టు పొందిన పివిఎల్ దేవి కి చెందిన విఎల్‌డీ ఎజెన్సీ వారు టెండర్ పాడుకున్న స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని ఆక్రమించి టోల్ వసూలు చేస్తున్నట్లు పలు కథనాలపై ఇఓ చర్యలు చేపట్టారు. గతంలో వారు దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు చెల్లించాలని పలుమార్లు ఆదేశాలిచ్చినప్పటికి చెల్లించలేదని, ప్రస్తుతం విధించిన రు.50వేలు, దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు నోటీసు అందిన మూడు రోజుల్లో చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### నూతన పూజామండపంలో ఏసిల తరలింపు

ఇటీవల ప్రారంభించిన నూతన పూజా మండపంలోకి ఎసిలను సోమవారం మార్పు చేశారు. ఇకపై లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, అన్నప్రాసన వంటి సేవలు నూతన పూజా మందిరంలో అందుబాటులో వుంటాయని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. వేదాశీర్వచన కార్యక్రమాన్ని నిష్క్రమణ మార్గం వద్ద ఇఓ నేతృత్వంలో సోమవారం ఏర్పాటు చేశారు. వారం రోజులు ప్రయోగాత్మకంగా కొనసాగించి అనంతరం దీనిపై తుదినిర్ణయం తీసుకుంటామని ఇఓ తెలిపారు. దుర్గమ్మవారిని సినీ నటుడు నరేష్ దర్శించుకున్నారు.

# సొంతిల్లు, ఇంటి స్థలం కోసం దరఖాస్తులు

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ్) ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. సొంత స్థలం ఉన్న వారికి ఆర్థికసాయం, లేని వారికి 3 సెంట్ల స్థలంతో పాటు ఆర్థికసాయం అందిస్తున్నాయి. ఇందుకు సంబంధించి దరఖాస్తు గడువు డిసెంబర్ 2025తో ముగియనుంది. అర్హులైన వారు గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యం

- రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి
- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్‌తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో 2030నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మారుమూల ప్రాంతాలలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తు న్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠా రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేబీఎన్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. పద్మావతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం గోపరాజు, నెట్‌వర్క్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సంగం (నెల్లూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పెద్ద ఎత్తున పెన్షన్లు పంపిణీ చేస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం గాంధీజనసంఘంలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాటాడుతు ప్రళయం వచ్చినా సరే 1వ తేది పించన్లు అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పించన్లు పంపిణికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. సంగం మండలంలోని గాంధీ జనసంఘం గ్రామంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకం ద్వారా పంచాయితీ భవన నిర్మాణాలకు పంచాయితీ భవన నిర్మాణాలకు 32 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వీటిని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తిగా మారుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 15 కోట్లతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మించేలా నిధులు మంజూరు చేశామన్నారు. కొన్ని పూర్తి అయ్యాయయని మరికొన్ని మొదలు కానున్నట్లు చెప్పారు. గాంధీజనసంఘంలో 15 లక్షలు రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మరో 7 గ్రామాలో రాకపోకలకు ఇబ్బంది రాకుండా 27 కోట్లతో రహదారి నిర్మాణాలు పనులను డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ మంజూరు చేశారని చెప్పారు. సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరాపేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రెండు సబ్‌స్టేషన్లు కూడా నూతనంగా మంజూరు అయినట్లు చెప్పారు. నియోజకర్గంలో 77 చిన్న ఆలయాలకు 5 లక్షలు చొప్పున మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజక్టు డైరక్టర్ నాగరాజకుమారి, ఆర్‌డిఓ పావని, తహసిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఓ షాలెట్, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, గాంధీ జనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి, సంగం సొసైటీ చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, మెట్టు విజయ కృష్ణారెడ్డి, కాకు మధుసూదన్ యాదవ్, గునుపూటి గిరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు బాబు, సంగం సొసైటీ డైరక్టర్ జనార్దన్‌రెడ్డి, సూరాయపాళెం పవన్, ఇరిగేషన్ ఏఇ వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# హామీలన్నీ అమలు

### మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త-వైద్యం: రాష్ట్రంలో ఒకే రోజులో 90 శాతం పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని 11డివిజన్లో తుఫాన్ సైతం లెక్కచేయకుండా ఉదయాన్నే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ చేపట్టారు. జోరు వానలో సైతం కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్న నారాయణను లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల బాగోగులను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నా. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 68 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నట్లు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే పెన్షన్ దారులకు పెన్షన్ పెంచడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. దాదాపు 34 వేల కోట్ల రూపాయలు పెన్షనును అందజేస్తున్నామని, ఇవ్వన్ని హామీలను కూడా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. భారతదేశంలో కూడా ఎక్కడ ఇంత మొత్తంలో పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి భాగా లేకున్నా సీఎంకు ఉన్నటువంటి అపారమైన అనుభవంతో హామీలు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 67 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేస్తున్నా మన్నారు. రైతులకు 20,000 అందించామని, మహిలలకు కూడా ఉచిత బస్సు అమలు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో చెప్పినవన్నీ వందకు వంద శాతం అమలు చేస్తామని కంఠాపదంగా చెప్పారు. అనంతరం నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రి నారాయణ క్రమశిక్షణకు మారుపేరని జోరు వానలో సైతం లెక్కచేయకుండా సమయానికి వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం అందులో మంత్రిగా నెల్లూరు నగర ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. స్కూల్స్ పార్కుల అభివృద్ధి కాలువల పూడికతీత పనులకు మంత్రి పెద్దపీట వేశారన్నారు. కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని.. ఒక విజన్‌తో ప్రణాళిక బద్దంగా నగరాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డివిజన్ అధ్యక్షుడు గొడ్డేటి నాగేంద్ర, కోక్లస్టర్ ఆవుల శ్రీనివాసులు, 227 బూత్ ఇన్‌ఛార్జి ఏకుల నాగార్జున, గోతం బాలకృష్ణ, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి!

- రాయలసీమ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సిఎం ప్రత్యేక దృష్టి
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండ మండలం బూదగవిలో పింఛన్లు పంపిణీ


బూదగవిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్దిదారుకు పంపిణీ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రతిరోజూ దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాలను సమతూకాల్లో ముందుకు తీసుకెళుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటించిన మంత్రి గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకొని వాటిని పూర్తి చేసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరం తోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని, రాయలసీమ ప్రాజెక్టులు, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకొని అవసరమైన మేరకు కేంద్ర సాయాన్ని తీసుకొని ఎంతో కాలంగా ఎదురుచూపులకే మిలిగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతోందన్నారు.

### జెడ్పీహెచ్ఎస్ నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి

గ్రామ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్ఎంఎస్ఏ నిధులు 43.75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన శిలాఫలాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో కలియతిరిగి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం పక్కనేగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యాభ్యాసం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఇప్పుడు తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి 90వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రసిద్ధ చెందిన సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.విజయ్‌కుమార్, ఆలయ కమిటీ ఛైర్మెన్ ఛత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్ తదితరులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి అర్చకులతో తీర్థప్రసాదాలు అందించారు.

### గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాయలసీమలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రాజెక్టులలో ఒక గంప మన్ను తవ్వలేదని, ఒక మీటరు కాలువ తీయలేదన్నారు. హంద్రీనీవా గాలేరు-నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లు సైతం చేయలేదన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్లీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తి చేసామని, ఇందులో రెండవ దశలో లైనింగ్ అంతా పూర్తి చేయడం జరిగిందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీలపై ప్రభుత్వం దృష్టి పెట్టబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, డీఈఈ రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, కె.జె.కుళ్లాయప్ప, యర్రగుంట్ల వెంకటేష్, బోదపాటి గోవిందప్ప, ప్యారం కేశవానంద, గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి, జనసేన నాయకుడు గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవితకు బంగారు బాటవేస్తాం



### మనోధైర్యంతో ఉండండి: జిల్లా కలెక్టర్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: తల్లిదండ్రులను కోల్పోయినంత మాత్రన మీరు అనాధులు కారని మేమందరం మీకు అండగా ఉండి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తామని మనోధైర్యంతో ఉన్నత విద్యాను అభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేందుకు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అనాథ చిన్నారులకు భరోసా ఇచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలి నందు సోమవారం అనాధ బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కల్కర్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్ని చిన్నారులతో మమేకమై అల్పాహారం స్వీకరించారు. చిన్నారులు తమ కుటుంబం గురించి చెప్పిన కొన్ని మాటలకు కలెక్టర్ చలించి పోయారు. బాలలతో ముచ్చటిస్తూ మీరు ఆనాధులు కారని మేమందరం మీకు తల్లిదండ్రులమని మీ అలానే పాలన చూడవలసిన భాధ్యత మాపై ఉందన్నారు. మనోధైర్యంతో ముందడుగు వేసి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని అన్నత చదువులు చదివితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేదని సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని చెబుతూ పిల్లలకు జీవితంపై భరోసా కల్పిస్తు మనోధైర్యాన్ని నింపారు. వాసవ్య మహిళ మండలి కార్యదర్శి డా. జి రష్మి మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు 3 వేలకు పైగా ఆనాథ పిల్లలను చేరదీసి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి ఉచిత మందులను పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. కీర్తి, మెడికల్ డైరెక్టర్ డా.పి.దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి.నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జునరావు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నుండి వెలుపలికి వచ్చిన ఏనుగు



### వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతి జూకు తరలింపు

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు బురద కుంటలో కూరుకుపోయిన ఏనుగును ఎట్టకేలకు సోమవారం అటవీశాఖ, పోలీసు అధికారులు వెలుపలికి తీసుకువచ్చారు. ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలు వుండటంతో ఏనుగుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం దానిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి జువాలజికల్ పార్కుకు తరలించారు. యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు పరిసర ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఒక ఒంటరి ఏనుగు తిరుగుతుండేది. తమిళనాడు నుండి ఇక్కడికి వచ్చిన ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి ఆ ఒంటరి ఏనుగు తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో వున్న గుడ్డివానిచెరువులోకి వెళ్ళి బురదలో చిక్కుకొంది. ఈ విషయంను ఆదివారం తెల్లవారుజాము గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటు తమిళనాడు రాష్ట్ర అటవీశాఖ అధికారులతో పాటు సిఎఫ్ఓ యశోద ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓలు థామస్, పట్టాబిలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరి, యాదమరి ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో చెరువు బురద కుంటలో చిక్కుకున్న ఏనుగును ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజాము నుండి అటవీ, పోలీసు శాఖలు చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇచ్చాయి. చెరువు ఊబిలో చిక్కిన ఏనుగును సురక్షితంగా సోమవారం బయటకు వచ్చింది. ఏనుగు బలంగా గాయపడి వుండటంతో ఏనుగు కాళ్ళకు ప్రథమచికిత్స దానిని తిరుపతి జువాలజిక్ పార్కుకు తరలించి అక్కడ చికిత్స చేయించాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఏనుగు సురక్షితంగా చెరువు నుండి బయటపడటంతో పలమనేరు నుండి వచ్చిన రెండు కుంకీ ఏనుగులు వెనుతిరిగి వెళ్ళాయి. చెరువు నుండి బయటపడ్డ ఏనుగును వాహనంతో తీసుకుని తిరుపతికి అటవీశాఖ అధికారులు తరలించారు.

2-12P□g7exHMNWJQE 11_2-12P□g7exHMNWJQE.qxd 01/Dec/25 11:45 PM Page 1






## వారిలోనే హెచ్ఐవి కేసులు

### నాకో తాజా అధ్యయనంలో వెల్లడి

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో ఐటీ రంగానికి చెందిన వారిలో హెచ్ఐవీ కేసులు పెరిగిపోతున్నాయని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) హెచ్చరించింది. అన్ని రాష్ట్రాల్లో ఐటీ రంగానికి చెందినవారిలో హెచ్ఐవీ సంక్రమణ శాతం పెరుగుతోందని న్యాకో తాజాగా హెచ్చరించింది. అన్ని రాష్ట్రాలు ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు అప్రమత్తంగా ఉండాలని.. ఈ రంగానికి సంబంధించిన హెచ్ఐవీ పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించింది. మత్తు ఇంజెక్షన్లు, రక్షణ లేని శృంగారం వల్ల వైరస్ వ్యాప్తి పెరుగుతోందని న్యాకో వర్గాలు చెప్పాయి. ఐటీ రంగంతోపాటు వ్యవసాయ కూలీల్లో మాత్రం స్వల్పంగా పెరుగుతోందని న్యాకో వెల్లడించింది. ఇక తెలంగాణలో గత ఏడాదితో పోల్చితే ఈసారి హెచ్ఐవీ సంక్రమణ రేటు 0.44 నుంచి 0.41కు తగ్గిందని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీశాక్) వెల్లడించింది. 2030 నాటికి ఎయిడ్స్ ను ప్రజారోగ్య ముప్పు జాబితా నుంచి తొలగించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు టెస్టులు పెంచాలని న్యాకో సూచించింది. అయితే, ఎయిడ్స్ కేసుల్లో మహారాష్ట్ర (3,62,392), ఏపీ (2,75,528) టాప్‌లో ఉన్నాయి. హెచ్ఐవీ ఒక వైరస్. ఇది శరీరం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్) గా మారుతుంది. బీజు, ఎయిడ్స్‌కు తేడాలు ఉన్నాయి.హెచ్ఐవీ శరీరంలోని తెల్ల రక్త కణాలను (సీడీ 4 కణాలు) దాడిచేసే వైరస్. దీని వలన శరీరం వ్యాధులతో పోరాడే శక్తిని కోల్పోతుంది.ఎయిడ్స్ అనేది హెచ్ఐవీ సంక్రమణ యొక్క చివరి దశ. రోగనిరోధక శక్తి తీవ్రంగా తగ్గిపోయి కొన్ని రకాల అంటువ్యాధులు లేదా క్యాన్సర్లు వచ్చినప్పుడు ఎయిడ్స్‌గా పరిగణించబడుతుంది. హెచ్ఐవీ ఉన్నంత మాత్రాన ఎయిడ్స్ ఉన్నట్లు కాదు.ఈ వియషాన్ని గమనించి తగిన మందులు వస్తే హెచ్ఐవీ ఉన్న వ్యక్తులు దీర్ఘకాలం జీవించవచ్చు. హెచ్ఐవీ ఉన్న తల్లిదండ్రుల నుంచి ముఖ్యంగా తల్లి పాలు తీసుకునే బిడ్డలకు ఈ వైరస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.సోమవారం రాష్ట్రమంతటా ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవాలు జరిగాయి.

# అమరావతిలో శ్మశానవాటికలకేదీ స్థలం?

**● గ్రామాల వారీగా ఏర్పాటు చేయాలి ● రాజధానికి భూములిచ్చిన రైతుల డిమాండ్**



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న సమయంలో సెంటిమెంట్ అంశం ముందుకొచ్చింది. ఇప్పుడున్న గ్రామాల్లో అంతిమ సంస్కారాలకు అవసరమైన శ్మశానవాటికలపై కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. ఇటీవల ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని రైతులు ముందుకు తీసుకొచ్చారు. రాజధాని ఒకే నగరంగా మారుతున్న నేపథ్యంలో ఒకటి లేదా రెండుచోట్ల శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ఇప్పటికే శాఖమూరు పరిధిలో అధునాతన పద్ధతుల్లో శ్మశానవాటిక నిర్మించారు. అయితే రెండు రోజుల క్రితం సీఎం వద్ద జరిగిన సమావేశంలో రైతులు గ్రామాల వారీ శ్మశానవాటికలు కావాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో రహదారుల పనుల పేరుతో వాటికి వెళ్లే రహదారులు తవ్వేశారని, దీనివల్ల ఇబ్బంది అవుతోందని పేర్కొన్నారు. ఎంతటివారైనా చివరకు తన స్వగ్రామంలోనే అంతిమ సంస్కారాలు నిర్వహించాలని కోరుకుంటారని, కనుక ఆ విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం స్పందించారు. వెంటనే గ్రామాల వారీ ఎక్కడెక్కడ శ్మశానాలు ఏర్పాటు చేయాలి, అన్ని మతాలకూ ఒకేచోట పెట్టాలా లేక వేర్వేరుగా ఏర్పాటు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల వారి ప్రజల అభిప్రాయం తీసుకుని నివేదిక తయారు చేయాలని, దీని ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. త్రిమెన్ కమిటీలోనూ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ప్రస్తుతం గ్రామాల వారీ ఉన్నాయని, తరువాత లేఅవుట్లు అభివృద్ధి చేస్తామని, వాటిల్లో వేర్వేరు గ్రామాల ప్రజలు ఉంటారని, అందువల్ల రాజధానిలో ఉన్న యూనిట్లు తీసుకుని ఒకటి లేదా రెండుచోట్ల ఏర్పాటు చేస్తే అవసరమైతే మరోకటి పెట్టొచ్చని, గ్రామాల వారీ శ్మశానాలు అంటే సమస్య వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయినా రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఇచ్చే నివేదిక ఆధారంగా ఏం చేయాలనే అంశం పరిశీలిస్తామని చెబుతున్నారు.

**మూడు, నాలుగు గ్రామాలకు ఒకచోట ఏర్పాటు**

రైతులు మాత్రం నాలుగు గ్రామాలకు కలిపి హిందువులకు ఒకచోట ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. కృష్ణానది ఒడ్డున గ్రామాలకు రెండుచోట్ల ఏర్పాటు చేయాలని సూచించాలని నిర్ణయించారు. అలాగే తుళ్లూరులో ఇప్పటికే హిందూ శ్మశానవాటిక ఉంది. అక్కడే మరో మూడు గ్రామాలకూ కలిపి ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. శాఖమూరు పరిధిలో మోడల్ శ్మశానవాటిక కట్టిన నేపథ్యంలో మిగిలిన వాటిని కూడా అదే పద్ధతిలో నిర్మించాలని నిర్ణయించారు. పెనుమాక, ఎర్రబాలెం, ఉండవల్లి, నవులూరు గ్రామాలకు ఒకచోట, నిడమర్రు, నీరుకొండ, కురగల్లు, ఐనవోలుకు మరోచోట హిందూ శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చినట్లు సమాచారం. అలాగే దళితులకు ఏ గ్రామానికి ఆ గ్రామం ఇవ్వాలని సూచించారు. వారి సంప్రదాయం ప్రకారం భూమి అవసరం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రత్యేకంగా ఇవ్వాలని సీఎంకు చెప్పినట్లు తెలిసింది.

# టిడిపి సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ శ్రేణులకు మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలతో మమేకంపై ప్రతి టీడీపీ కార్యకర్తకు అవగాహన కల్పిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భవించి 40 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమం చేపట్టామన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలి. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించాం. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సూచనలు ఇచ్చాం. ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నేటి నుంచి నాయకులకు శిక్షణ తరగతులు మొదలయ్యాయి. రెండు రోజుల పాటు 100 మంది పార్టీ మండలాధ్యక్షులకు శిక్షణ ఇస్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వీటిని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రులు, సీనియర్ నాయకులు శిక్షణ తరగతులకు హాజరై నేతలతో మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు ద్వారా కొత్త తరం పార్టీ నాయకుల్ని తయారు చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. శిక్షణ తీసుకున్న వారిలో 10 శాతం మందైనా స్వశక్తితో ఎదిగేలా ఉండేలా కార్యచర్యణ రూపొందించారు. సమస్య వచ్చినప్పుడు చర్చించటం కాకుండా సమస్య తలెత్తకుండా వ్యూహరచన ఎలా చేయాలో వీరికి దిశానిర్దేశం చేస్తారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టే విధంగా యంత్రాంగాన్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ భవన్‌లో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలో శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పించారు. టీడీపీ ఆవిర్భవించి 40 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలని సూచించారు. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించారు. భవిష్యతులో పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో నాయకులకు దిశానిర్దేశం చేసారు. అధికారం అనేది పదవుల కోసం కాదు, అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు పని చేయాలని చంద్రబాబు ఎప్పుడూ చెప్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలను ఏ విధంగా పొందాలో శిక్షణా తరగతుల్లో చెప్తున్నామని తెలిపారు.

# సీనియర్ ఐపీఎస్ పివి సునీల్ కుమార్‌పై డిఓపిటికి రఘురామ లేఖ

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై డీవోపీటీ కార్యదర్శికి ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం లేఖ రాశారు. ఈ లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రఘురామ తీసుకెళ్లారు. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం మనదేనని పీవీ సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను డీవోపీటీ దృష్టికి తీసుకువచ్చారు. కాపులు సీఎంగా, దళితులు డిప్యూటీ సీఎంగా ఉండవచ్చని సునీల్ కుమార్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలు అఖిల భారత సర్వీసు రూల్స్‌కు విరుద్ధమని పేర్కొన్నారు. సునీల్ కుమార్ సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ ఆయనకు ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. రాజకీయంగా కులాలను రెచ్చగొట్టే విధంగా సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ నిబంధనలకు, ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని.. వీటిని వెంటనే డీవోపీటీ పరిశీలించాలని కోరారు. ఈ వ్యాఖ్యల విషయంలో సునీల్ కుమార్‌ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని రఘురామ కృష్ణమరాజు డిమాండ్ చేశారు.

# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలకు అవకాశం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాత వార్త ప్రతినిధి: ఏపీలో కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చించేందుకు వీలుగా ఏర్పాటు చేసే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలకు ఇప్పటి వరకూ గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాల్ని మాత్రమే ఆహ్వానించే వారు. దీంతో ఆర్టీసీలో గుర్తింపు కలిగిన సంఘంగా ఉన్నప్పటికీ ఎంప్లాయీస్ యూనియన్‌కు కానీ, మరో సంఘం ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌ను కానీ ఇందులో చోటు ఉండేది కాదు. ప్రజా రవాణాశాఖలో భాగంగా ఉన్న ఉద్యోగులతో కూడిన ఈ రెండు సంఘాలూ తమను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేర్చాలని ప్రభుత్వాన్ని ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తద్వారా రాష్ట్ర స్థాయిలో ఇతర ఉద్యోగ సంఘాలతో పాటు తమ వాణిని కూడా వినిపించేందుకు అవకాశం లభిస్తుందని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ ఈ రెండు సంఘాలను కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ ప్రజా రవాణాశాఖ ఉద్యోగులతో కూడిన ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రెండింటినీ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ సాధారణ పరిపాలనాశాఖ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ రెండు సంఘాలు ఇకపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలకు తమ ప్రతినిధుల్ని పంపేందుకు వీలు కలిగింది. దీంతో పాటు వారి సమస్యల్ని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లేందుకు అవకాశం కలగబోతోంది. ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్‌లకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం కల్పించడం పట్ల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. 2020లో ఆర్టీసీ విలీనంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో ఈయూ గుర్తింపు రద్దు కాగా.. కొత్తగా ఈ రెండు సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. దీంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం కోసం ఈయూ చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించినట్లు నేతలు తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డీకాసులవాని హుండీ ఆదాయం రూ.112.44 కోట్లు



తిరుమల, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని నవంబర్ నెలలో 20.45 లక్షల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి 112.44కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య నెలనెలా రెట్టింపవుతోంది. నవంబర్ నెలకు సంబంధించి 30రోజుల హుండీ ఆదాయం కూడా వంద కోట్లు దాటడం విశేషం. రోజుకు లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటుండగా 70వేల మంది వరకు దర్శనం చేసుకోగలుగుతున్నారు. హిందూ భక్తులు తమ కష్టాల్లో, ఆపదల్లో ముడుపుగా కట్టిన మొక్కులు చెల్లించుకునేందుకు కానుకల రూపంలో హుండీలో నగదు, నగలు సమర్పిస్తున్నారు. నవంబర్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే నవంబర్ 19వ తేదీ హుండీ ద్వారా రూ.4.75 కోట్లు, నవంబర్ 20వ తేదీ రూ.4.61 కోట్లు, 27న రూ.4.54 కోట్లు, 12వ తేదీ రూ.4.54 కోట్లు, 30న రూ.4.47 కోట్లు, 11న రూ.4.30 కోట్లు, 4న రూ.4.42 కోట్లు ఇలా వరుసగా 3.50 కోట్ల రూపాయలు దాటిన రోజులే ఎక్కువ. 30రోజులకు సంబంధించి 112.44 కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. పలు రకాలుగా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20,45,567 లక్షల మంది వరకు చేరింది. ఆలయం వెలుపల క్యూలైన్లు చేరినా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ పేష్కార్ రామకృష్ణ పర్యవేక్షించి సకల సౌకర్యాలు కల్పించారు.

# పరకామణి కేసులో సూత్ర(పాత్ర)ధారి భూమనే

**● రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజిపై చర్యలు**

**● రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు**



తిరుపతి, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి భక్తులు సమర్పించుకునే కానుకల లెక్కింపుపరకామణిలో చోరీకి సంబంధించి విచారణ జరుగుతున్న కేసులో సూత్రధారి, పాత్రదారి వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డియేనని తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌ల శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరకామణి కేసులో అతి త్వరలో విచారణ నివేదిక ఇస్తారని, నిందితులెవరో తెలిసిపోతుందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేవుని సొమ్మును దొంగతనం చేసిన వ్యక్తిని కాపాడేందుకు రాజీచేయడం చరిత్రలో వినలేని చూడలేని విషయమన్నారు. ఆ కేసులో భూమన కరుణాకర్‌రెడ్డి ఉండటంతోనే కేసు విచారణపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేవుడిపై నమ్మకంలేని ఆయనకు పింక్ డైమండ్, గోశాలతోపాటు ఇతర అంశాలపై అబద్దాలు ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఘాటుగా స్పందించారు. పరకామణిలో చోరీచేసిన నిందితుడు నుండి ఆస్తుల బదలాయింపు కరుణాకర్‌రెడ్డికే జరిగిందని ఆరోపించారు. కల్తీ నెయ్యి కేసులోనూ తప్పు జరిగినట్లు విచారణలో అందరూ అంగీకరించారని, కానీ తప్పు మాత్రం ఒకరిపై ఒకరు నెట్టుకోవడం చూస్తే తప్పు చేసిన వారికి శిక్షతప్పదని అన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజి ఏమైనా తప్పుంటే చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఇక ఆ కులం పేరు దొర వంస

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: కొన్ని సామాజిక వర్గాలకు ఉన్న కులం పేర్లు వారి భావోద్వేగాలను భంగపరిచేవిగా ఉంటున్నాయి. దొమ్మర విద్యచేసే వారిని ఆ వృత్తినే కులానికి చేర్చి ఆ పేరుతో పిలిచే వారు. దొర వంసగా మార్చుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల జాబితాలో ఉన్న దొమ్మర కులపేరును దొర వంసగా మార్చడానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1970లో జారీ చేసిన అప్పటి జీవో ప్రకారం దొమ్మర అనే వర్గం బీసీ- ఏ గ్రూప్‌లో ఉంది. కొంతమంది ప్రజలు దొమ్మర వర్గానికి చెందిన వారిని అవమానించేలా దూషణ పదాలు ఉపయోగిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ఆ పేరును మార్చింది. కొత్తగా చేసిన సవరణ బీసీ ఏ జాబితాలో ఎస్ఐ నెంబర్.7 వద్ద ఇప్పుడు దొర వంసగా ఉంటుంది. కుల ధ్రువపత్రాలలో దొర వంస అని మాత్రమే రాయాలి.

# బిడ్డతో కలిసి దంపతుల ఆత్మహత్య

తిరుచానూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త: దామినేడు ఇందిరమ్మ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ జరుగుతున్న ఘర్షణల కారణంగా వారు ఇరువురితోపాటు రెండున్నర సంవత్సరం బాలుడుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ సమాచారం మేరకు తమిళనాడులోని వేలూరు జిల్లా గుడియాతంకు చెందిన సత్య(35), అతని భార్య పుంగడి, కుమారుడు మనీ దామినేడు ఇందిరమ్మ ఇండ్లలోని 46వ బ్లాకు ఎస్2 నందు నివసిస్తున్నారు. గత ఐదునెలలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇంటి ఎదురుగా మృతుడి అత్త లక్ష్మి కూడా నివాసం ఉంటున్నారు. వారు గత వారం క్రితం తిరుపతిలోని తన బంధువులు ఇంటికి వెళ్లి తన నివాసానికి తిరిగి వచ్చారు. అనంతరం ఎదురుగా ఉన్న తమ బంధువుల ఇంటిలో దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ భార్యాభర్తలు ఇరువురు తన కుమారుడితో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని తెలిపారు. తరచూ భార్యాభర్తలు ఘర్షణలకు పాల్పడుతుంటారని ప్రాథమిక దర్యాప్తులో స్థానికుల ద్వారా తెలుసుకున్నాము అని అన్నారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణంగా తెలుస్తుందని తెలిపారు. మృతులను పోస్టుమార్టంకు తరలించి పూర్తి దర్యాప్తు చేపడతామని అన్నారు.

## ఉమ్మీద్ పోర్టల్లో నమోదుకు డిసెంబర్ 5 గడువు

### వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

సచివాలయం, డిసెంబరు 1 ప్రభాత వార్త: ఉమ్మీద్ పోర్టల్ గడువు ఈనెల 5వ తేదీతో ముగియనుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మసీదులు, దర్గాలు, అషూర్‌ఖానాలు, ఖబర్‌స్థాన్‌లు సహా అన్ని వక్ఫ్ సంస్థల నిర్వాహకులు అత్యవసర చర్యలు చేపట్టాలని ఏపి వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మీద్ పోర్టల్లో వక్ఫ్ సంస్థలన్నీ వివరాలు తప్పనిసరిగా డిసెంబర్ 5లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. గడువు ముగిసిన తర్వాత అప్‌లోడ్ చేసేందుకు లీగల్, అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఏ సంస్థ కూడా ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సిద్ధం చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. వక్ఫ్ ఆస్తుల భద్రత,పారదర్శకత కోసం ప్రతి సంస్థ బాధ్యతని నెరవేర్చాలని అన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయం, జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, గడువు ముగుస్తున్నందునయుద్ధ ప్రాతిపదికన అందరికీ అందుబాటులో ఉంటారని, రాష్ట్ర వ్యాప్తంగా నమోదు ప్రక్రియలో అందరికీ పూర్తి సహాయం అందిస్తారని అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# ఏపి సినిమాటోగ్రఫీలో నూతన శకం

**● గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు ● రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**




విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: చలన చిత్రాల చిత్రీకరణకు అనువుగా, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినిమా పారిశ్రామిక రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20శాతం వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్‌లు, సలార్, ఓజీ వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథా కథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా (ఆంధ్రా వ్యా) మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. సుందరమైన లొకేషన్లు, పరిశ్రమ ప్రతిభ, గ్లోబల్ హిట్స్ తమ వద్ద ఉన్నాయని, ఫిల్మ్ టూరిజంలో విస్తృతమైన అవకాశాలున్నట్లు తెలుపుతూ సినిమా రంగంలో ప్రపంచ స్థాయి స్టూడియోలు, డబ్బింగ్ మరియు పోస్ట్‌ప్రొడక్షన్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను కోరారు. కొత్త ఫిల్మ్ పాలసీ ఈ క్లిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనకు రివార్డ్ ఇచ్చేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని, స్టూడియోలు, సపోర్ట్ సర్వీసులలో పెట్టే పెట్టుబడులకు పోటీతత్వ ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు.

**త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పునరుద్ధరణ**

భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు.

## అమరావతి అసైన్డ్ భూముల కేసు హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలో తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ క్వాష్ పిటిషన్లను ఏపీ హైకోర్టులో వేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ(సోమవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి హాజరు కావడంపై సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సిఐడి తరపున అడషనల్ అడ్వకేట్ జనరల్‌గా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు లూథ్రా. ఇప్పుడు ఫిర్యాదుదారుడు తరపున హాజరుకావడం బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని వాదించారు లూథ్రా. అయితే, ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున తాను హాజరుకావడాన్ని సమర్థించుకున్నారు పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఫిర్యాదు దారుడు తరపున పొన్నవోలు హాజరు కావచ్చా..? లేదా అనే విషయం వచ్చే విచారణలో తెలుస్తామని స్పష్టం చేసింది హైకోర్టు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో చంద్రబాబు, నారాయణలపై కేసు నమోదు చేశారు సీఐడీ అధికారులు. సీఐడీ నమోదు చేసిన కేసుపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

# అమరావతి కరకట్టపై కొత్త బ్రిడ్జి

### రెండు లైన్లుగా ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని నగరంలో ఉండవల్లి పరిధిలోని కొండవీటివాగు స్లూయిస్ వద్ద రెండు లైన్లతో వంతెన నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం రూ.55.58 కోట్లను కేటాయించింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించింది. 12 నెలల కాలపరిమితితో దీన్ని పూర్తి చేయాలని, మరో 12 నెలలు నిర్మాణ సంస్థ నిర్వహించాలని అందులో పేర్కొంది. ప్రస్తుతం కొండవీటివాగు వద్ద కరకట్టకు ఉన్న స్లూయిస్ వద్ద సింగిల్ లైను మాత్రమే ఉంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులందరూ నిత్యం ఈ వంతెన మీద నుంచే ప్రయాణించాల్సి వస్తోంది. సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. దీంతో స్లూయిస్ వద్ద రెండు లైన్ల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 201819లోనే ఇక్కడ వంతెన నిర్మించాలని నిర్ణయించినా అప్పట్లో ప్రభుత్వాలు మారడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు. ఇప్పుడు కొత్తగా రెండు లైన్ల వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ప్యాకేజీ నెంబరు 53లో భాగంగా రెగ్యులేటర్ వద్ద కొత్తగా కొండవీటివాగు, గుంటూరు ఛానెల్‌కు షిప్ లాక్, రెగ్యులేటర్ నిర్మించనున్నారు. కృష్ణా పశ్చిమ కెనాలు ఉన్నట్లు ఆధునిక రహదారి ఏర్పాటు చేయనున్నారు.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ బౌలింగ్ కింగ్స్

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు

**న్యూఢిల్లీ:** ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో బౌలర్ల పాత్ర మరింత ముఖ్యమైంది. సుదీర్ఘ స్పెల్‌లు, మ్యాచ్ గమనాన్ని మార్చే బంతులు, కష్టమైన పరిస్థితుల్లో వికెట్లు తీయగల సామర్థ్యం, వీటితో కొందరు బౌలర్లు డబ్ల్యూటీసీ చరిత్రలోనే తమదైన ముద్ర వేశారు. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన టాప్5 జాబితాలో ముగ్గురు ఆస్ట్రేలియా, ఇద్దరు భారతీయ బౌలర్లు ఉన్నారు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక వికెట్లు (219) తీసిన బౌలర్‌గా ఆస్ట్రేలియా ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లయన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2019 నుంచి అతను ఈ ఫీట్‌ను సాధించాడు. లయన్ బౌలింగ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అతని లైన్ లెంగ్త్, బ్యాట్స్‌మెన్‌లను తప్పు చేయడానికి ఉసిగొల్పే సామర్థ్యం. అతని బెస్ట్ స్పెల్ 8/64. అతను 13 సార్లు నాలుగు వికెట్లు, 10 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అలాగే ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 215 వికెట్లతో లయన్‌కు చాలా దగ్గరగా ఉన్నాడు. అతని పేస్, స్వింగ్, బౌన్స్ ద్వారా కమిన్స్ డబ్ల్యూటిసిలో అనేక మ్యాచ్‌లు గెలిపించాడు. అతని అద్భుతమైన సగటు 22.13, బెస్ట్ స్పెల్ 6/28తో అతను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌లలో ఒకడిగా నిలిచాడు. లెఫ్ట్ హ్యాండ్ పేసర్ మిచెల్ స్టార్క్ తన ఇన్‌స్వింగ్ యార్కర్లతో, యాంగిల్‌తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడతాడు. స్టార్క్ ఇప్పటివరకు 201 వికెట్లు తీశాడు. అతని స్ట్రైక్ రేట్ (43.33) చూస్తే, అతను పాత బంతితో, కొత్త బంతితో కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీయగల ప్రమాదకరమైన బౌలర్ అని అర్థమవుతుంది. ఇక టీమిండియా గ్రేట్ స్పిన్నర్ ఆర్. అశ్విన్ డబ్ల్యూటీసీలో 195 వికెట్లు తీశాడు. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 7/71. అత్యంత తక్కువ బౌలింగ్ సగటు 21.49 కలిగి ఉన్న బౌలర్‌లలో అతను ఒకడు. స్పిన్, ఫ్లైట్, వేగంలో మార్పుల ద్వారా అశ్విన్ ఎల్లప్పుడూ బ్యాట్స్‌మెన్‌లకు పెద్ద సవాలు విసురుతాడు. మరో భారత్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 184 వికెట్లు తీసి టాప్5లో నిలిచాడు. అతని సగటు 18.90, స్ట్రైక్ రేట్ 40.53తో అతను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడు అని నిరూపించాడు. బుమ్రా ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్, రివర్స్ స్వింగ్‌తో ప్రపంచంలోని ప్రతి బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడతాడు.



సుల్తాన్ అజ్లాన్ షా కప్..

# భారత్ ఓటమి

### 0-1 తేడాతో బెల్జియం గెలుపు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, బెల్జియం చేతిలో 0-1 తేడాతో భారత్ ఓడిపోయింది. దీంతో భారత్ జట్టు రజత పతకంతో సరిపెట్టుకుంది. మలేషియాలోని ఇపోలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో భారత్‌ను చిత్తు చేసిన బెల్జియం సుల్తాన్ అజ్లాన్ షా కప్‌ను గెలుచుకుంది. 34వ నిమిషంలో థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ చేసిన ఏకైక గోల్ కారణంగా భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. అంతకు ముందు కెనడాపై 14-3 తేడాతో భారీ విజయం సాధించిన తర్వాత ఈ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన భారత్, తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మార్చలేకపోయింది. ఈ టోర్నమెంట్‌లో జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్, సంజయ్ విజయం సాధించినప్పటికీ, వారు బెల్జియన్ రక్షణను ఓడించలేకపోయారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఎదుర్కొన్న ఏకైక ఓటమి లీగ్ దశలో బెల్జియం చేతిలోనే జరిగింది. ప్రాథమిక దశలో బెల్జియం భారత్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. రెండు జట్ల మధ్య తీవ్రమైన మిడ్‌ఫీల్డ్ పోరాటాలు జరిగాయి. మొదటి అర్ధభాగం గోల్ లేకుండా ముగిసింది, కానీ రెండు జట్లు వ్యూహాత్మక ఆటను ప్రదర్శించాయి. బెల్జియం ప్రారంభంలో రెండు పిసిలు సంపాదించినప్పటికీ, భారతదేశం వారిని దూరంగా ఉంచడంలో బాగానే చేసింది. మ్యాచ్‌లో స్థిరపడటానికి భారతదేశం కొంత సమయం పట్టింది, ఆట అర్ధభాగంలో 0-0తో సమంగా ఉండటంతో, బెల్జియం తన జోరును మార్చుకుని భారత్‌పై ఒత్తిడి పెంచింది. భారత జట్టు మూడవ క్వార్టర్‌లో కూడా బెల్జియన్ డిఫెన్స్‌ను అధిగమించలేకపోయింది. 34వ నిమిషంలో స్టాక్‌బ్రోక్స్ గోల్ చేయడంతో భారతదేశం స్కోరును సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ బెల్జియం విజయాన్ని ముగించడంలో విజయవంతమైంది.

## ట్రయాంగిల్ సిరీస్‌లో.. సంయుక్త విజేతగా భారత్, అఫ్ఘానిస్థాన్

**న్యూఢిల్లీ:** అండర్ 19 ట్రైయాంగిల్ వన్డే టోర్నమెంట్‌లో భారత్, అఫ్గనిస్తాన్ జట్టు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దిత్వా తుపాను ప్రభావంతో బెంగుళూరులో భారీ వర్షం కురియడంతో మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసిన దశలో వెలుతురు లేమి, వర్షం కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆ తర్వాత ఎంత సేపు ఎదురు చూసినా వర్షం తగ్గుముఖం పట్టకపోవడం, ఆట తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. తదుపరి రెండు జట్లు సంయుక్త ఛాంపియన్లుగా ప్రకటించారు. ఇక భారత్ బ్యాటర్లలో కనిష్క్ చౌహాన్ (28 నాటౌట్), అభిజ్ఞ కుందు (27) ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ విహాన్ మల్హోత్రా (10),వన్ష్ అచార్య (2), వఫి (2), వినీత్ (0) విఫమయ్యారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్ అజీజ్ 2 వికెట్లు పడగొట్టాడు.

ఆట



ఆసియా కప్ క్వాలిఫయర్స్..

## భారత్‌కు ఫైనల్ బెర్త్ కన్ఫమ్

### ఇరాన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి పురుషుల అండర్ 17 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై విజయంతో భారత్ ఆసియా కప్ ఫైనల్స్‌కు చేరుకుంది. అహ్మదాబాద్‌లో జరిగిన క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. ఏడు పాయింట్లతో ఇరాన్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టి అజేయంగా నిలిచింది. అయితే జట్టు ముందుకు సాగడానికి ఒక డ్రా మాత్రమే అవసరం ఉంది. నాలుగు పాయింట్లతో ఉన్న భారత్‌కు విజయం తప్ప మరో అవకాశం లేదు. మొదట 45+1 నిమిషంలో ఫార్వర్డ్ ఆటగాడు డల్లాల్మున్ గాంగ్టే పెనాల్టీని గోల్‌గా మార్చడంతో స్కోరు సమమైంది. ఆ తర్వాత 52వ నిమిషంలో గున్లీబా వాంగ్ఖెరక్పామ్ విజేతను గోల్‌గా మార్చింది. మొదట 10వ నిమిషంలో కెప్టెన్ మహాన్ బెహెష్టి చేసిన లాంగ్ రేంజ్ ప్రయత్నాన్ని తప్పించారు. ఆట ముగిసే సమయానికి, ఎడమ వైపు నుండి వచ్చిన ఒక కార్నర్ ఇరానియన్ బాక్స్ లోపల గందరగోళానికి దారితీసింది. డిఫెండర్ అమీర్మహాన్ ఆఫ్రోజియాని లూపింగ్ బంతిని క్లియర్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. దీంతో ఇరాన్ ముందుకు దూసుకెళ్లి 64వ నిమిషంలో బెహెష్టి చేసిన ప్రమాదకరమైన ఫ్రీకిక్ సర్కార్ నుండి మరో విన్యాసపూరిత సేవ్ చేయడంతో భారత్ గెలుపు అనివార్యమైంది.



ప్రపంచ కప్‌లో..

# జపాన్ గెలుపు

### 4-8 తేడాతో భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో జపాన్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ఉత్సాహభరితమైన ప్రదర్శనను అందించింది కానీ ఆదివారం జరిగిన రెండవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 4-8 తేడాతో చిత్తుగా పరాజయం చెందింది. మానికా బాత్రా-మానవ్ ఠక్కర్ టాప్ 10 ప్రపంచ ప్రత్యర్థులపై విజయాలు నమోదు చేశారు. మివా హరిమోటో-షున్సుకే టోగామి చేతిలో మిక్స్‌డ్ డబుల్స్ ఓపెనర్ యశస్విని ఘోర్పడే-ఆకాష్ పాల్ 0-3 తేడాతో ఓడిపోవడంతో జపాన్ ఆరంభంలో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ వరుస గేమ్‌ల ఓటమితో భారత్ తీవ్ర ఒత్తిడిలోకి ఎదుర్కొంది. ఆ తర్వాత మానికా బాత్రా తన కెరీర్‌లో అత్యుత్తమ ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 8వ ర్యాంక్‌లో ఉన్న మిమా ఇటోను 2-1 (9-11, 11-8, 11-8)తో ఓడించింది. ఈ విజయం జపాన్ స్టార్‌పై ఆమె తొలి విజయాన్ని నమోదు చేసి మొత్తం టైను 1-1తో సమం చేసింది. ప్రపంచ 8వ ర్యాంకర్ సోరా మత్సుషిమాపై జరిగిన పురుషుల సింగిల్స్ రబ్బర్‌లో మానవ్ ఠక్కర్ అద్భుతమైన ప్రదర్శనతో భారత్‌కు రెండో విజయాన్ని అందించాడు. ఠక్కర్ 2-1 (11-9, 11-4, 6-11)తో విజయం సాధించి, టైలో భారత్‌ను తొలిసారిగా ఆధిక్యంలో నిలిపాడు. అయితే, మహిళల డబుల్స్ ద్వారా జపాన్ తిరిగి నియంత్రణ సాధించింది. హినా హయాటా మరియు మిమా ఇటోల జోడీ 3-0తో దియా చిటాలే మరియు యశస్విని ఘోర్పడేలను ఓడించి జపాన్ ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. జపాన్ మిగిలిన రబ్బర్లను సమర్థవంతంగా ఓడించి 8-4 ఫలితాన్ని సాధించింది.

## రూ.10 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!


**న్యూఢిల్లీ,డిసెంబరు 1:** వినియోగదారులకు ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు గుడ్ న్యూస్ చెప్పాయి. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ .10 తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వస్తా యి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా గానే తాజాగా సవరించిన ధరలు వెల్లడించాయితాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల



కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,580గా ఉంది. గతంలో ఇది రూ.1,590గా ఉండేది. కోల్‌కతాలో రూ.1,694 నుంచి రూ.1,684కు తగ్గింది.ఇక ముంబైలో రూ.1,542గా ఉన్న ధర రూ.1,531.50కి దిగొచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ ఎల్‌పీజీ ధర రూ.1,746 నుంచి రూ. 1,736కు తగ్గింది. మరోవైపు, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14. 2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య ఉంది.

## మందగించిన పారిశ్రామిక ఉత్పత్తిసూచీ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు1:** భారత పారిశ్రామిక ఉత్పత్తిసూచీ అక్టోబరులో మందగించింది. 0.4శాతంమాత్రమే పెరిగింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలనుపరిశీలిస్తే పండుగ దినాలు, దసరా, దీపావళి, ఛాత్ పండుగల కారణంగా ఉత్పత్తి మందగించినట్లు తేలింది. సెప్టెంబరులో ఉన్న 4శాతం వృద్ధినుంచి వెనుకబడింది. 2024 అక్టోబరులో అయితే 3.5శాతం వృద్ధినమోదుచేస్తే ఆస్థాయికి కూడా గత అక్టోబరు నమోదుకాలేదు. మౌలిక వనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులు 7.1శాతంగా పెరిగాయి. క్యాపిటల్ గూడ్స్ అంటే భారీ యంత్రసామగ్రి విభాగం



2.4శాతం, అంతర్ వస్తూత్పత్తి తయారీ రంగం 0.9శాతం పెరిగింది. ప్రాథమిక ఉత్పత్తులు 0.6శాతం తగ్గాయి. వినియోగరంగ ఉత్పత్తులు 0 .5శాతం, ఇతర నాన్ డ్యూరబుల్ ఉత్పత్తులు 4.4శాతం క్షీణించాయి. ఉత్పత్తిరంగంలో మెటల్స్, ఆటోమొబైల్స్ కొంత మద్దతిచ్చాయి. ఉత్పత్తిరంగం పరంగా మొత్తం 1.8శాం వృద్ధిని నమోదుచేసింది. ప్రాథమిక మెటల్స్ 6.6శాతం, కోక్, రిఫైండ్ పెట్రోలియం ఉత్పత్తులు 6.2శాతం, మోటారు వాహణాలు,ట్రైలర్లు, సెమీ ట్రైలర్లు 5.8శాతం ఉత్పత్తి నమోదుచేసింది. ఆటోమొబైల్‌పరంగా ఆటో విడిభాగాలు, ప్యాసింజర్‌కార్లు వాణిజ్యవాహనాల్లో వృద్ధినమోదయింది.

వాణిజ్యం




# జిఎస్టీ వసూళ్లు స్వల్పవృద్ధి మాత్రమే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** జీఎస్టీ వసూళ్లు నవంబరులోస్వల్పంగా0.7శాతంమాత్రమే పెరిగాయి. రూ.1,70, 276 కోట్లు వసూలయ్యాయి. గతనెలలో 1.52 లక్షలకోట్లు వసూళ్లు జరిగినట్లు కేంద్రం డేటా విడుదలచేసింది.అదే గత ఏడాది నవంబరులో 1,69,016కోట్లు వసూళ్లు జరిగాయి. ఇక నికరంగా చూస్తే జీఎస్టీ వసూళ్లు నవంబరులో ఈ ఏడాది 1,52,079 కోట్లు రాబట్టినట్లు కేంద్రం వెల్లడించింది. గతఏడాది ఇదేనెలలో రాబట్టిన నికరవసూళ్లతోపోలిస్తే 1.3శాతం పెరిగాయి. స్థూల దేశీయ రాబడులు రూ.1,24,300 కోట్లుగా ఉన్నాయి. దేశీ రాబడుల్లో 2.3శాతంగా క్షీణించింది. 2024 నవంబరులో రూ.1,27,281 కోట్లు వసూళ్లు జరిగాయి. దేశీయరాబడులు రూ.34, 843 కోట్లుసిజిఎస్‌టి, రూ.42,522 కోట్లు ఎస్జీఎస్టీ, రూ.46,934 కోట్లు ఐజిఎస్‌టి రాబడులున్నాయి. వీటికిభిన్నంగా దిగుమతులనుంచి వచ్చిన వసూళ్లు భారీ వ1ద్ధిని నమోదుచేసింది. స్థూల దిగుమతుల రాబడులు ఐజిఎస్టీ రూ.45,976 కోట్లుగా ఉనానయి. 10.2శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది నవంబరులో 41,736 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇక రీఫండ్స్ కూడా గతనెలలో 4.0శాతం తగ్గాయి. రూ.18,196 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 18,954 కోట్లుగా ఉన్న మొత్తం ఈసారి కట్టడి అయింది. నికర రాబడుల సంఖ్యాపరంగా దేశీయ రాబడి రూ.1,15,558 కోట్లుగా ఉన్నాయి. నికర ఎగుమతులు, దిగుమతుల రాబడులు రూ.36,521కోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రాల వారీగాచూస్తే ఎస్జీఎస్టీ ముందస్తు సెటిల్మెంట్లు ఒకటిశాతం తగ్గాయి. అనేక రాష్ట్రాలు ప్రతికూల వృద్ధిని నమోదుచేయడంతో క్షీణించినట్లు తేలింది. మిజోరామ్ అతితక్కువగా మైనస్ 41% ఆ తర్వాతసిక్కిమ్ మైనస్ 35శాతం, జమ్ముకాశ్మీర్; ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మైనస్ 15% చొప్పున ప్రతికూల వృద్ధినినమోదుచేసాయి. ఇక ఈశాన్యంలోని అరుణాచల్‌ప్రదేశ్‌లో 33శాతం, నాగాలాండ్‌లో 24శాతం, ఇతర ప్రాదేశిక ప్రాంతాల్లో 20శాతం చొప్పున వృద్ధిని నమోదుచేసినట్లు కేంద్రం వివరించింది.

భారతీయుల వల్ల అమెరికాకు

## ఎంతో మేలు: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికాకు ఎంతో మేలు జరిగిందని టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసించారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, కొన్ని కంపెనీలు హెచ్1బీ వీసా విధానాన్ని దుర్వినియోగం చేశాయని, అందుకే అమెరికాలో కొన్ని వలస వ్యతిరేక విధానాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై మస్క్ తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్1బీ వీసా వ్యవస్థను తమకు అనుకూలంగా



మార్చుకున్నాయి (గేమ్డ్ ది సిస్టమ్). ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలి. కానీ, అంతమాత్రాన హెచ్1బీ ప్రోగ్రామ్‌ను పూర్తిగా మూసివేయాలనే వాదన సరైంది కాదు. అలా చేస్తే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంటుందని మస్క్ అన్నారు. కొందరు అనుకున్నట్లు వలసదారుల వల్ల స్థానికులు ఉద్యోగాలు కోల్పోతున్నారనేది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. మా కంపెనీలలో క్లిష్టమైన పనులను పూర్తి చేయడానికి తగినంత మంది ప్రతిభావంతులు దొరకడమే కష్టంగా ఉంది. అందుకే, మరింత మంది ప్రతిభావంతులు వస్తే మంచిదేనని తెలిపారు. తమ కంపెనీలలో ప్రపంచంలోని అత్యుత్తమ టాలెంట్ ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బైడెన్ ప్రభుత్వ వలస విధానాలను మస్క్ తప్పుబట్టారు. బైడెన్ హయాంలో సరిహద్దు నియంత్రణలు లేకపోవడంతో అక్రమ వలసలు భారీగా పెరిగాయి. సరిహద్దులు లేకపోతే అదొక దేశమే కాదని ఆయన విమర్శించారు. గతేడాది అమెరికా జారీ చేసిన హెచ్1బీ వీసాలలో 71 శాతం భారతీయులే పొందడం గమనార్హం.



## మార్కెట్లకు ఆర్‌బిఐ ఎంపిసి భయాలు

### రికార్డుస్థాయికి పెరిగి నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి, డిసెంబరు 1:** భారత రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో వారం ప్రారంభంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దీనికి తోడు హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ జరగడంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, ఆ జోరును చివరి వరకు కొనసాగించలేకపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 64.77 పాయింట్ల నష్టంతో 85,641.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.20 పాయింట్లు కోల్పోయి 26,175.75 వద్ద ముగిసింది. రెండో త్రైమాసికం జీడీపీ వృద్ధి మెరుగ్గా నమోదు కావడం, రూపాయి విలువ బలహీనపడటంతో డిసెంబర్‌లో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు తగ్గాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మార్కెట్లు ఒక రేంజ్‌కే పరిమితమయ్యాయని వారు పేర్కొన్నారు. దీనికి తోడు నవంబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. అయితే, ఆటోమొబైల్ రంగం మాత్రం రాణించింది. నవంబర్‌లో బలమైన అమ్మకాలు, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ వంటివి ఈ రంగానికి కలిసొచ్చాయి. నిఫ్టీ ఆటో సూచీ 0.25 శాతం పెరిగింది. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ రంగాలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.39 శాతం లాభపడింది. ప్రధాన షేర్లలో బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నష్టపోయాయి. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, కోటక్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.25 శాతం లాభంతో సెషన్‌ను ముగించింది.

ఇకపై అన్ని ఫోన్లలో 'సంచార్‌సాథీ'

## యాప్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో సంచార్ సాథీ పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారులను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది.




కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్‌పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps